ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,
25-1-2024 గురువారం సంపుటి : 29 సంచిక : 355, పేజీలు : 12 వెల : 6.50

అయోధ్య మందిరంలో మరో రెండు రాముని విగ్రహాలు

పిఎం కిసాన్, ఆయుష్మాన్ భారత్ పథకాల్లో మార్పులు

4లో



## సమితి భద్రతామండలి సంస్కరణలపై భారత్ కృషి భేష్!

ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధిసభ చైర్మన్ డెన్నిస్ ఫ్రాన్సిస్

**ఐక్యరాజ్యసమితి, జనవరి 24:** ఐక్యరాజ్యసమితి, భద్రతా మండలిలో సంస్కరణలు రావాలని భారత్ అవిరళ కృషిచేస్తోందని, సమితి సర్వప్రతినిధుల సభ చైర్మన్ డెన్నిస్ ఫ్రాన్సిస్ చెప్పారు. భద్రతామండలి సంస్కరణల పరంగా ప్రగతి ఇప్పటికీ మందగమనంతోనే ఉందని, అయితే భారత్‌కృషిమాత్రం ప్రశంసనీయమని డెన్నిస్ అన్నారు. సంస్కరణల పరంగా భారత్ ఇప్పటికే జి4 దేశాలతో సంప్రదింపులు జరిపిందని, సంస్కరణలకు గడువు వచ్చే రెండేళ్లలోనే మొత్తం సంప్రదింపులు అన్నీ పూర్తిచేయాలని భావించినట్లు తెలిపారు. ఈనెల 22నుంచి 26వరకూ ఫ్రాన్సిస్ భారత్‌లో పర్యటిస్తున్నారు. భారత ప్రభుత్వం, ఇతర ప్రభుత్వ ప్రతినిధులతో సమగ్ర చర్చలుజరుపుతున్నారు. సుస్థిరత, బహుపాక్షికత, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రా వంటి వాటిపై ఆయన భారత ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించారు. సంస్కరణల ప్రరంగాప్రగతి ఇప్పటికీ మందగమనంతోనే ఉదన్న అంశంతో ఏకీభవిస్తూ మరింతకృషి జరగాలని అంతర్‌ప్రభుత్వాలతో సంప్రదింపులు సభ్యదేశాలమధ్య సమగ్రస్థాయిలో జరగాల్సి ఉందని, సంస్కరణల ప్రక్రియను మరింత వేగవంతంచేసేందుకు రాజకీయ దృఢసంకల్పం కూడా అవసరమని ఆయన అన్నారు.

## డిగ్రీ కాలేజీల్లో 290 పోస్టుల భర్తీ ఆరంభం

### ఫిబ్రవరి 13 దాకా దరఖాస్తులకు అవకాశం

**విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో డిగ్రీ కళాశాలల్లో290 లెక్చరర్ పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానున్నది. అర్హులైన అభ్యర్థులు ఎపిపిఎస్సీ వెబ్‌సైట్ ద్వారా ఫిబ్రవరి 13 అర్ధరాత్రి 11.59 గంటల వరకు హెచ్‌టిటిపిఎస్://పిఎస్‌సి.ఎపి.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.గతేడాది డిసెంబర్ 30న మొత్తం240 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా..తాజాగా మరో50పోస్టులను పెంచుతూ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు.
సబ్జెక్టుల వారీగా పోస్టుల ఖాళీలు బయెటెక్నాలజీ 4,బోటనీ,20,కెమిస్ట్రీ23,కామర్స్ 40,కంప్యూటర్ అప్లికేషన్స్ 49, కంప్యూటర్ సైన్స్ 48, ఎకనామిక్స్ 15, ఇంగ్లీష్ 5,హిస్టరీ15, మేథమేటిక్స్ 25, మైక్రో బయోలజీ 4,పొలిటికల్ సైన్స్ 15,తెలుగు7,జువాలజీ 20 చొప్పున మొత్తం290 పోస్టులను భర్తీ చేయనున్నారు.వేతనం పరంగా ఈ పోస్టులకు ఎంపికైన వారికి నెలకురూ.57,700-రూ.1,82,400 వరకు వేతనం ఉంటుంది.వయో పరిమితిని విషయాన్ని గమనిస్తే 2023 జులై1 నాటికి అభ్యరుల వయస్సు 42 ఏళ్లు మించరాదు. ఎస్సీ,ఎస్టీ,బీసీ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు,ఎక్స్ సర్వీస్‌మెన్,ఎన్‌సీసీ కేటగిరికి చెందినవారికి మూడేళ్లచొప్పున వయో ≫2

## నిరాటంకంగా ఉచిత విద్యుత్తు

### వ్యవసాయ రంగంలో విప్లవాత్మక సంస్కరణలు

### పంట పెట్టుబడి సాయంతో పాటు ప్రకృతి విపత్తులలో పరిహారం: సిఎం జగన్



**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఇందుకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ఆదాయ వనరుల్లో ప్రధానమైనదిగా వున్న వ్యవసాయం మరింత శక్తివంతం కావాలన్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించే విధంగా వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. రాష్ట్రానికి అత్యంత ప్రాథాన్యతతో కూడిన ఆర్థిక వనరుగా వ్యవసాయరంగాన్ని తీర్చిదిద్దాలని భావిస్తోంది. ఇప్పటికే రాష్ట్ర ఆదాయ వనరుల్లో అగ్రగణ్యంగా ఉంది.
ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలు,ఇ- క్రాపింగ్, బహు శార్ధక ప్రయోజన కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.విత్తనం నుంచి నాణ్యమైన పంట ఉత్పత్తి,మార్కెటింగ్ బాధ్యతల్లో ప్రభుత్వం రైతుకు అండగా ఉంటుంది.50శాతం రాయితీపై కిసాన్ డ్రోనులను అందిస్తోంది. కేంద్రీకరించారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంగాన్ని అభివృద్ది కోసం చేపట్టిన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటి కప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలకా సూచనలను చేస్తూ రైతులకు వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ పథకానికి అనుగుణంగా విద్యుత్తుకు ఇబ్బంది లేకుండా 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడదన్నారు.ప్రజలకు మన మీద విశ్వసనీయత ఉంది. అందుకు అనుగుణంగానే మన అడుగులు ముందుకు పడాలన్నారు.
గత ప్రభుత్వం రైతులకు విద్యుత్తు సరఫరా విషయంలో తీరని అన్యాయం చేసిందన్నారు.తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు.ఉచిత విద్యుత్తు,మోటార్లు బిగింపు,రైతులకు అవగాహన తదితరంశాలపై సిఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసారు. గత ప్రభుత్వం రైతులకు రాత్రి సమయాల వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును సరఫరా చేస్తామ్తని ప్రకటించి అందుకు విరుద్ధంగా వ్యవహరించిందన్నారు. రైతు అవసరాలకు ఏనాడు సక్రమంగా విద్యుత్తును సరఫరా చేయలేదన్నారు,రాత్రి సమయాల్లో విద్యుత్తు ఇస్తామనడంతో చేలకు నీరు పెట్టేందుకు వెళ్లి రైతులు నానా ఇబ్బందులు పడేవారన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ పరిస్థితులను పాదయాత్ర సమయంలో తాను స ్వయంగా చూసానన్నారు.ఎన్నికల ప్రణాళికలోను తాము వ్యవసాయానికి పగటి పూట తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యుత్తును అందిస్తామని ప్రకటించామన్నారు. అన్నట్లుగా ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకున్నామన్నారు. రైతులకు గతప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీమొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ.8655కోట్లు ≫2

## లోకేష్ రెడ్‌బుక్ కేసు విచారణ 30కి వాయిదా

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం ప్రభుత్వహయాంలో కుంభకోణాలపై కేసుల దర్యాపును ప్రభావితం చేసేలా కీలక సాక్షులను భయభ్రాంతులకు గురిచేసేలా నారా లోకేష్, అధికారులను బెదరిస్తున్నారన్న సిఐడి పిటిషన్‌పై విచారణను విజయవాడ ఎసిబి కోర్టు ఈ నెల 30కి వాయిదా వేసింది. గతంలో ఆయన ఇచ్చిన 41ఏ నోటీసులకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని సిఐడి అధికారులు న్యాయ స్థానంలో పిటిషన్ దాఖలు చేసారు. ≫2

## నీటిలో తేలిన ఆధార్ కార్డులు!

### గిరిజనుల 236 ఆధార్ కార్డులు రాళ్లగెడ్డలో ప్రత్యక్షం

### ఈ ఘటనపై ఉన్నతధికారుల విచారణకు ఆదేశాలు

### హుకుంపేట పోస్టుమాస్టర్‌కు షోకాజ్ నోటీసులు జారీ

### కార్డులను ఆరబెట్టి గిరిజన లబ్ధిదారులకు అందజేత



రాళ్లగెడ్డలో నీటిలో పడేసి ఉన్న వాటిని తీస్తున్న వాలంటీర్

**పాడేరు/ హుకుంపేట,జనవరి24,ప్రభాతవార్త:** గిరిజనులకు సంబంధించిన ఆధార్ కార్డులు పోస్టల్ ద్వారా లబ్దిదారులకు అందించాల్సి ఉండగా హుకుంపేట తపాలా శాఖ పోస్టుమాస్టర్ విధులపట్ల ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాటిని ఆధార్ కార్డులను పంపిణీ చేయకుండా సమీపంలో ఉన్న రాళ్లగెడ్డలో పారేసిన సంఘటనపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ విచారణకు ఆదేశించారు. అంతేకాకుండా విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించిన హుకుంపేట పోస్టు మాస్టర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ సంబందిత వ్యవహారంపై హుకుంపేట మండల తహాశీల్దార్ రాజ్యలక్ష్మి విచారణ జరిపించామన్నారు. రాళ్లగెడ్డలో గిరిజనులకు సంబందించిన ఆధార్ కార్డులు పారేయడంపై విచారణ జరిపి ఈ నివేదికను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్,హుకుంపేట పోలీస్ స్టేషన్,తపాలాశాఖ ఉన్నతధికారులను ఫిర్యాదు చేసినట్టు మండల తహాశీల్దార్ రాజ్యలక్ష్మి తెలిపారు.వివరాల్లోకి వెళితే హుకుంపేట మండలం దిగుడుపుట్టు,డి.చింతలవీధి,గత్తూం,దాలిగుమ్మడి,జీలుగుపుట్టు,శోభకోట,మర్రిపుట్టు,బారాపల్లి,బారామసి,కుంతుర్ల గ్రామాలకు చెందిన 236 ఆధార్ కార్డులు హుకుంపేట పోస్టల్ బ్రాంచ్ పోస్టాఫీసుకు వచ్చాయి. అయితే వీటిని సంబందిత గిరిజనులకు పోస్టల్ సిబ్బంది ద్వారా ఆయా గ్రామాలకు వెళ్లి డెలివరీ చేయాల్సి ఉంది.
అయితే పోస్టు మాస్టర్ విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తూ గిరిజనులకు ఎంతగానో ఉపయోగపడే ఆధార్ కార్డులను కొన్నిరోజులు పోస్టాఫీసులో లబ్దిదారులకు పంపిణీ చేయకుండా ఎవరికీ తెలియకుండా హుకుంపేట రాళ్లగెడ్డలో వీటిని పారేయడంతో గెడ్డలో ప్రత్యక్షం అయ్యాయి. ఈ కార్డులు గెడ్డలో కొట్టుకుపోతాయనుకున్నారు. అయితే మరుసటి రోజు హుకుంపేటకు చెందిన వాలంటీర్ హరి బహిర్భూమికి వెళ్లగా గెడ్డలో కొన్ని కొట్టుకుపోతూ,నీటిలో పడి ఉన్న ఆధార్ కార్డులను గుర్తించి వాటిని కొంతమంది సహకారంతో నీళ్లలో నుంచి బయటకు తీసారు. దీంతో ఆధార్ కార్డులను పరిశీలించగామండలంలో ఉన్న ≫2



బుధవారం విశాఖలో మాట్లాడుతున్న షర్మిల

## ప్రభుత్వ కంపెనీలనూ అమ్మేస్తున్న జగన్

### టిడిపి, బిజెపితో కుమ్మక్కై రాష్ట్రాన్ని నాశనం చేసిన వైఎస్సార్సీ


### జగన్ పార్టీనుంచి కాంగ్రెస్‌లోకి రానున్న 120 మంది

### విశాఖలో మీడియాతో పిసిసి చీఫ్ షర్మిల

**విశాఖసిటీ, జనవరి 24 ప్రభాతవార్త:** బిజెపితో వైఎస్సార్సీ కంటికి కనిపించని పొత్తు అని, టిడిపి అందరికీ చెప్పుకుంటూ పెట్టుకున్న పొత్తు అని రెండు పార్టీల వారు బిజెపికి తొత్తులుగా మారి వారి భుజాలపై మోస్తూన్నారని ఎపిపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. బుధవారం ఆమె ఒక హోటల్‌లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. ముందుగా కొంత మంది వైఎస్సార్సీ నుండి ముఖ్యనాయకులు ≫2

## 'జనసేన'కు గ్లాసు గుర్తు ఖరారు

**అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీకి గాజు గ్లాసును గుర్తుగా ఖరారు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు విడుదల చేసింది.. ఈ ఉత్తర్వులు ఈమెయిల్ ద్వారా జనసేనపార్టీ కేంద్ర కార్యాలయానికి అందాయి. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేనపార్టీ అభ్యర్థులకు గాజుగ్లాసు గుర్తును కేటాయించాల్సిందిగా ఎపి ఎన్నికలసంఘానికి కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీచేసింది.
గత సార్వత్రిక ఎన్నికలు, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపైనే జనసేన అభ్యర్థులు పోటీ చేసిన సంగతి విదితమే. ఈ ఉత్తర్వు కాపీలను పార్టీ లీగల్ సెల్ చైర్మన్ ఇవన సాంబశివ ప్రతాప్ బుధవారంపార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌కు అందజేశారు.



## పవన్‌తో కొణతాల భేటీ

**అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీలోకి చేరికలు ఊపందుకున్నాయి.. తాజాగా ఎస్వీబిసి మాజీ చైర్మన్ ప్రముఖ నటుడు పృథ్వీరాజ్, ప్రముఖ సినీ నృత్య దర్శకుడు షేక్ జానీ మాస్టర్ పార్టీలో చేరారు. బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు. ≫2

## చంద్రబాబు బెయిలుపై 'సుప్రీం'కు ప్రభుత్వం

**విజయవాడ,జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగు రోడ్డు కేసులో మాజీ ముఖ్యమంత్రి. టిడిపి అదినేత చంద్రబాబు బెయిల్‌పై ఎపి ప్రభుత్వం ఆశ్రయించింది. హైకోర్టు చంద్రబాబుకు బెయిల్ ఇవ్వడాన్ని సవాల్ చేసింది.ఈ కేసులో ఆయన సాక్షులను ప్రభావితులను చేసే అవకాశం ఉన్నందున ముందస్తు బెయిల్ రద్దు చేయాలని కోరింది,ఇన్నర్ రింగు రోడ్డు కేసులో చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్నారు.ఆయన ఇన్నర్ రింగ్ రోడ్డు అంశంలో తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కొందరు సన్నిహితులకు అనుకూలరీతిలో వ్యవహరించారని సిఐడి ఆరోపణ,ఆ క్రమంలోనే ఆయన ఉండవల్లిలో ఉంటున్న నివాసగృహాన్ని లింగమనేని రమేష్ అనే వాణిజ్య,స్థిరాస్థి వ్యాపారి నుంచి పొందారని సిఐడి అభియోగించింది.ఈ కేసులో ఆయనతో పాటు అప్పటి పురపాలకశాఖ మంత్రి పి,నారాయణ, ఆయన బంధువులు నిందితులుగా ఉన్నారు.ఈ వ్యవహారంలో హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేయడాన్ని సవాల్ చేసూనత సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. బెయిల్ రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం కోరింది.చంద్రబాబు ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో ఎపి హైకోర్టు బెయిల్ ఇచ్చింది.దానిపై సిఐడి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

**కోడికత్తి కేసులో శ్రీను బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్**

కోడికత్తి కేసులో నిందితుడు శ్రీను బెయిల్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. హత్యాయత్నం కేసులో నాలుగున్నరేళ్లకు పైగా నిందితుడు జైల్లో మగ్గుతున్నాడని. బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ గతంలో ఎన్ఐఏ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.
బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సీఎం జగన్ కోర్టుకు వచినచ సాక్ష్యం చెప్పకుండా విచారణ ప్రక్రియ ఆలస్యం అయ్యేలా చేస్తున్నారని. దీంతో నిందితుడు జైల్లోనే మగ్గుతున్నాడని పిటిషనర్ తరపు న్యాయవాది దర్మాసనం దృష్టికి తెచ్చారు. హత్యాయత్నం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యకినత ఇంతకాలం జైల్లో ఉండటం సరికాదని కోర్టును వివరించారు. వాదనలు విన్న దర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.

## వేడెక్కుతున్న ఎన్నికల రాజకీయం

### నేడు షర్మిల, 29న చంద్రబాబు, 30న జగన్ ఏలూరు రాక

### వివిధ పార్టీల అగ్రనేతల పర్యటనలతో పెరిగిన ప్రచార హోరు

**ప్రభాతవార్త ప్రతినిధి-ఏలూరు :** రాష్ట్రంలో ఎన్నికల రాజకీయం వేడెక్కింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన పార్టీలైన వైఎస్సార్సీ, టిడిపి, జనసేన పార్టీలు పోటా పోటీగా ఎన్నికల వ్యూహాలు అమలు చేస్తూ తమ సత్తా చాటుకుంటుంటే బిజెపి సైతం తనదైన శైలిలో రాష్ట్రంలో పురంధరేశ్వరి ద్వారా ప్రచార కార్యక్రమాలకు పదును పెట్టింది. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ సైతం తామేమి తక్కువ కాదంటూ రాష్ట్ర రాజకీయాల్లో నూతన మార్పులు తీసుకువచ్చేందుకు వైఎస్.రాజశేఖరరెడ్డి తనయు రాలు వైఎస్.షర్మిలను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా నియమించి రాష్ట్ర రాజకీయాల్లో రసవత్తర పోరుకు తెరలేపింది. ఈ తరుణంలో రాష్ట్ర రాజకీయాల్లో కీలక భూమిక పోషించే ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఎన్నికల వాతావరణం జోరందుకుంది. ఇందులో భాగంగానే రాజకీయ పార్టీల అగ్రనేతలు ముందస్తు ఏలూరు జిల్లా పర్యటనలు తీవ్ర చర్చకు దారితీసి 2024వ సంవ త్సరం ఏప్రిల్ నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల రణరంగం తీవ్ర పోటీని తలపిస్తుందని చెప్పవచ్చు. ప్రధానంగా ఏలూరు జిల్లాలో ప్రధాన పార్టీల అగ్రనే తలు తరచు పర్యటనలు చేస్తూ బహిరంగ సభలు, సదస్సులు నిర్వహిస్తుండటం రాజకీయ నేతల్లో తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. ఇప్పటికే అధికార పార్టీ జిల్లాలో అసెంబ్లీ బరిలోకి దింపే ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించి ఆయా నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పర్యటనలకు శంఖం పూరించి గత నాలుగున్నర సంవత్సరాలుగా వెఎస్సార్సీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి అధికారం చేపట్టే విధంగా కృషి చేస్తుంది.
అదే విధంగా ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు సైతం తమ అభ్యర్థులను అధికారికంగా ఇంకా పూర్తిగా ప్రకటించకపోయినప్పటికీ అసెంబ్లీ నియో జకవర్గ ఇన్‌చార్జిలను నియమించి వారిని సైతం నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ అధికార పార్టీ పాలనపై విమర్శలు గుప్పిస్తూ ప్రజలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తుంది. వీటితో పాటు బిజెపి సైతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తమ పునాదులు వేసేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తుంది. అయితే ఎన్నికల కమీషన్ ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరుగుతాని స్పష్టం చేయడంతో ఏలూరు జిల్లలో పార్టీల అగ్రనేతలు సభలు నిర్వహించడానికి తేదీలు ఖరారు చేశారు. ఇందులో భాగంగానే ఈ నెల 25వ తేదీన ఏలూరు నగరంలో నూతన పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల తొలిసారి పార్టీ ముఖ్య నేతలతో ఎన్నికల సన్నాహక సదస్సు నిర్వహిస్తుండగా, 29వ తేదీన ఏలూరు జిల్లాలోని ఉంగుటూరు నియోజకవర్గ పరిధిలో గల భీమడోలు గ్రామంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభ నిర్వహణకు టిడిపి నేతలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మరో వైపు ఈ నెల 30వ ≫2



ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు బుధవారం న్యూఢిల్లీలో నిర్వహించిన రిపబ్లిక్‌డే వేడుకలకు హాజరైన ప్రధాని మోదీ

## కాంగ్రెస్ పార్టీవి చెత్త రాజకీయాలు: సిఎం జగన్

**తిరుపతిరూరల్, జనవరి 24 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ చెత్త రాజకీయాలు నాంది పలుకుతూ, కుటుంబంలోనే చీలిక తెచ్చి డర్టీ రాజకీయాలు చేయడం పార్టీ సాంప్రదాయమని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం తిరుపతిలో జరిగిన ఓ మీడియా సంస్థ విద్యాసదస్సుకు ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యారంగంలో తమ ప్రభుత్వం తీసుకున్న అనేక మార్పులను వివరిస్తూ, అభివృద్ధి అంశాలను ప్రస్తావించారు. రాజకీయాల అంశానికివస్తే రాష్ట్రంలో చెత్తరాజకీయాలు నడుస్తున్నాయని, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో చీలిక తెచ్చి, తమ బాబాయి వివేకానందరెడ్డిని మంత్రిని చేసి, తమపై పోరాటానికి పావుగా వాడారని గుర్తు చేశారు. గుణపాఠాలు నేర్చుకోని కాంగ్రెస్ మరోసారి తమపై తమ సోదరిని ప్రయోగించిందని, దేవుడే వారికి గుణపాఠం చెబుతారని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. ప్రతి పక్షాలన్నీ ఏకమై తమ ప్రభుత్వంపై కుట్రరాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. పేదరిక నిర్మూలనకు నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందాలన్న దృఢ సంకల్పంతో విద్యారంగంలో సమూలంగా మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. మనబడి నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రాథమిక విద్య నుండి ఇంగ్లీషు మీడియంను విద్యార్థులకు బోధిస్తున్నట్లు తెలిపారు. అమ్మఒడి ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంగ్లీషు మీడియంను ప్రాథమిక విద్య నుండి అమలు చేయాలన్న ఉద్దేశ్యంపై కొందరు పెద్దలు వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. తాము ఎవరిపైనా కక్ష పూరిత రాజకీయాలు చేయడం లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విషయంలో కూడా చట్టం తన పని తాను చేసుకొంటూ వెళుతుందన్నారు.

## నిరాటంకంగా ఉచిత విద్యుత్తు

≫ విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించారన్నారు.నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు,నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు.ఉచిత సరఫరా,మీటర్లు అమరిక తదితరాంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు విషయంలో మరో మూడు,నాలుగు దశాబ్దాల పాటు ఇబ్బందులు లేకుండా మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు. 10వేలమెగావాట్ల విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళిక, ఒప్పందం తదితరఏర్పాట్లు చురుగ్గా ముందుకు సాగాలన్నారు. క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు,గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు,మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు.వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రాన చేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కూడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు.దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు.విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుందన్నారు..ఆ తరువాత రైతులు అదే నగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కములకు చెల్లిస్తారన్నారు.ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు ఏ మాత్రం భారంపడదన్నారు. ఈ విషయమై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.ఆ మేరకు అన్ని గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు.నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటల పాటు సరఫరా చేయడానికే మీటర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్థమయ్యేలా వివరించి చెప్పాలన్నారు.ఈ ప్రక్రియలో భాగంగా గ్రామ,మండల,డివిజన్,జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

## విచారణ 30కి వాయిదా

≫ గతంలో 41ఏ నోటీస్ కింద సిఐడి విచారణకు హాజరైన సందర్భంగా విధించిన ఆంక్షలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించడం,ఈ కేసులో కీలక సాక్షులను ఆ శాఖ అధికారులు,న్యాయస్థానంలో వాంగ్మూలాలు ఇచ్చిన అధికారులు పేర్లను రెడ్‌బుక్‌లో రాసానన్నారు. వారి సంగతి తేలుస్తానని లోకేష్ పలు మీడియా సంస్థలకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో బెదిరించిన విషయాన్ని ఆధారాలతో సహా నివేదించింది.రెడ్ డైరీ పేరుతో కీలక సాక్షులను బెదిరిస్తున్న లోకేశ్ అరెస్ట్ చేసేందుకు అనుమతించాలని పిటిషన్‌లో అభ్యర్థించింది.ఈ కేసులో జారీ చేసిన నోటీసులను తీసుకునేందుకు లోకేష్ విముఖత వ్యక్తం చేసారు.ఈ నోటీసులు అందించేందుకు వెళ్లిన సిఐడి అధికారులకు అందుబాటులోకి రాలేదు.దాంతో నోటీసులను పోస్టు లోకేష్ నివాసానికి పంపారు.ఆ నోటీసులను తీసుకునేందుకు లోకేష్ నిరాకరించారు. నోటీసులను లోకేష్ మొబైల్ నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించినా కూడా ఆయన స్పందించలేదని అధికారులు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. న్యాయస్థానం ద్వారా నోటీసులు జారీ చేయాలని రిజిస్ట్రార్‌ను న్యాయమూర్తి ఆదేశించారు. లోకేష్‌ను,ఆయన తరపున న్యాయవాదులుగాని విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని లోకేష్ తరపు న్యాయవాదులు ఏసీబీ న్యాయస్థానాన్ని కోరారు.ఈ కేసులో తదుపరి విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది.

## నీటిలో తేలిన ఆధార్ కార్డులు!

≫ గిరిజన గ్రామాలకు చెందిన 236 మంది గిరిజనుల పేర్లతో ఆధార్ కార్డులు ఉన్నాయి.ఈ విషయంపై సంబంధిత అధికారులకు సమాచారం అందటంతో ఎంతో విలువైన ఆధార్‌కార్డులను లబ్ధిదారులకు అందించ కుండా గెడ్డలో పోస్టు మాస్టార్ పారేయడంతో ఉన్నతధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఈ ఘటనపై తీవ్ర స్థాయిలో స్పందించి విచారణకు ఆదేశించారు. రాళ్లగెడ్డలో పారేసిన ఆధార్ కార్డులను బయటకు తీసి ఈ కార్డులను ఆరబెట్టి సంబందిత గ్రామాలకు వెళ్లి ఆధార్ కార్డులను అందజేసారు.అయితే ఉద్దేశపూర్వకంగానే పోస్టు మాస్టర్ రాళ్లగెడ్డలో ఆధార్ కార్డులను పారేసారని నిర్ధారణకు వచ్చినట్టు తెలిసింది.ఇదిలా ఉండగా ఆధార్ కార్డులను గెడ్డలో పడేసిన సంఘటనపై తపాలాశాఖ ఉన్నతధికారులు తీవ్రంగా పరిగణిస్తూ ఈఘటనపై బుధవారం హుకుంపేటవచ్చి విచారణ నిర్వహించి వెళ్లినట్టు తెలిసింది.ఆధార్‌కార్డు అన్నింటికీ ఆధారంగా ఉండటమే కాకుండా ప్రభుత్వ పధకాలు పొందటానికి ముఖ్యభూమిక పోషిస్తున్న ఈ కార్డులను పోస్టు మాస్టార్ ఈ విధంగా వ్యవహరించడం పట్ల పలువురు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## కొణతాల భేటీ

≫ ఈసందర్భంగా వీరికి పార్టీ కండువాలు కప్పి పవన్ సాదరంగా ఆహ్వానించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ గెలుపుకోసం కృషిచేయాలని, పార్టీ విధానాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పవన్ సూచించారు.ఎన్నికల ప్రచారంలో చురుగ్గా ముందుకు వెళ్లాలని, పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్పంచుకోవాలనిచెప్పారు. ఈసందర్భంగా పృధ్వీరాజ్ తన కుటుంబసభ్యులను పవన్‌కు పరిచయం చేశారు.ఇదిలా ఉండగా మాజీ సీనియర్ నాయకుడు కొణతాలరామకృష్ణ బుధవారం జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:24/01/24

| DAY - SINGAM SERIES Dr No:223 | DAY - KUIL SERIES Dr No:223 |
|---|---|
| 1st Prize Rs.100000/- 294972 | 1st Prize Rs.100000/- 963856 |
| 2nd Prize Rs.7000/- 32840 | 2nd Prize Rs.7000/- 34904 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10761 25019 51959 51962 55842 | 09135 09626 21864 41239 47288 |
| 60194 80594 86232 94785 98565 | 49531 60888 65350 66586 96031 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0640 1367 2071 2794 4323 4568 5698 | 0866 4848 6354 6522 7208 7298 7870 |
| 6485 6543 9027 | 8807 9336 9868 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0152 1687 1826 3436 4214 4805 4866 | 1281 2158 2507 4276 4954 7052 7388 |
| 6863 6988 9491 | 8326 8380 8874 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0076 1295 2215 3544 5302 7366 9100 | 0028 1057 2683 5097 6201 7963 9520 |
| 0083 1298 2444 3710 5353 7597 9132 | 0070 1086 2714 5121 6323 8061 9552 |
| 0087 1325 2453 3791 5713 7815 9143 | 0197 1308 2859 5151 6422 8113 9558 |
| 0147 1378 2478 3830 5928 7905 9208 | 0336 1419 2995 5166 6458 8289 9599 |
| 0229 1411 2520 3967 5975 8107 9309 | 0353 1602 3283 5333 6549 8444 9686 |
| 0271 1431 2559 3984 6009 8142 9360 | 0416 1609 3348 5387 6626 8542 9728 |
| 0755 1452 2599 4489 6055 8225 9457 | 0474 1674 3512 5540 6884 8543 9799 |
| 0809 1513 2771 4624 6217 8226 9684 | 0492 1678 3701 5552 7233 8650 9916 |
| 0826 1602 2778 4679 6339 8242 9895 | 0524 1762 3707 5582 7270 8886 9931 |
| 0854 1794 2801 4800 6492 8356 9994 | 0610 1896 4219 5618 7490 9118 9959 |
| 0872 1951 2941 4826 6512 8437 | 0688 1913 4265 5801 7735 9142 |
| 1001 2047 3093 4858 6585 8546 | 0689 2155 4482 6039 7776 9184 |
| 1148 2159 3165 5193 6606 8618 | 0748 2391 4489 6056 7787 9421 |
| 1281 2198 3434 5206 7185 8622 | 0997 2474 4854 6104 7837 9462 |
| 1282 2203 3529 5298 7336 8900 | 1016 2622 4885 6186 7878 9504 |

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:24/01/24

| DAY - ROSA SERIES Dr No:223 | DAY - DEAR SERIES Dr No:223 |
|---|---|
| 1st Prize Rs.100000/- 651177 | 1st Prize Rs.100000/- 469647 |
| 2nd Prize Rs.7000/- 03683 | 2nd Prize Rs.7000/- 92803 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02200 03739 12703 13630 47068 | 07434 38155 38635 41038 48973 |
| 63301 68038 71503 78002 99056 | 54405 61444 62027 71186 86449 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0875 0961 2426 6658 7229 8387 8706 | 0404 2938 4232 4915 5109 5340 6560 |
| 8890 8989 9283 | 6796 8018 8267 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0470 1889 2284 4241 4396 5062 5277 | 1191 1425 3128 3832 4122 4812 7555 |
| 6549 8530 9441 | 8777 8897 9993 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0055 1624 2927 4618 6071 7729 9102 | 0093 1236 2179 3992 5311 6735 8788 |
| 0109 1798 3068 4633 6102 7812 9107 | 0137 1373 2207 4149 5432 6994 8901 |
| 0151 2049 3142 4852 6338 7887 9201 | 0160 1407 2268 4359 5522 7011 8923 |
| 0203 2085 3280 4888 6396 7920 9263 | 0228 1424 2275 4446 5575 7191 8972 |
| 0242 2189 3488 5064 6417 7975 9417 | 0301 1498 2306 4589 5576 7212 9223 |
| 0707 2253 3505 5352 6636 8032 9503 | 0446 1501 2411 4698 5809 7231 9411 |
| 0785 2329 3607 5404 6882 8122 9575 | 0476 1583 2498 4772 6121 7273 9452 |
| 0793 2359 3658 5434 6908 8155 9634 | 0534 1642 2654 4918 6181 7291 9553 |
| 0974 2489 3820 5563 7152 8328 9661 | 0571 1662 2714 4921 6255 7449 9643 |
| 1099 2505 3933 5710 7187 8573 9741 | 0924 1786 2838 4940 6357 7473 9717 |
| 1212 2520 4079 5759 7349 8686 | 0967 1789 3008 4953 6402 7501 |
| 1446 2581 4213 5919 7366 8728 | 0978 1891 3264 5071 6467 7624 |
| 1456 2583 4319 5936 7374 8772 | 1084 1901 3337 5078 6552 7659 |
| 1467 2588 4326 5950 7576 8925 | 1141 2050 3541 5111 6555 8096 |
| 1504 2842 4400 5988 7634 8938 | 1196 2125 3853 5215 6710 8481 |

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:24/01/24

| DAY - THANGAM SERIES Dr No:223 | DAY - VAIRAM SERIES Dr No:82 |
|---|---|
| 1st Prize Rs.100000/- 867321 | 1st Prize Rs.50000/- 126117 |
| 2nd Prize Rs.7000/- 15781 | 2nd Prize Rs.7000/- 41708 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 21079 38604 38847 49935 62925 | 06945 20366 24791 28512 57640 |
| 65481 67669 89686 97216 99128 | 60479 65805 73073 95986 96574 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0351 2454 3264 3273 4475 4906 5175 | 0189 0800 2207 2706 4026 4358 4548 |
| 5981 8976 9571 | 6464 7379 7990 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0418 2522 2781 4435 4979 5706 6740 | 0148 0238 3621 6528 6745 7007 7772 |
| 8091 8329 8421 | 9230 9263 9995 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0099 1216 2585 4399 5867 7769 8981 | 0247 1960 3876 5371 6731 7726 8937 |
| 0252 1291 2597 4423 6004 7839 9162 | 0351 2075 4038 5645 6770 7774 9021 |
| 0392 1485 2658 4445 6009 7872 9196 | 0522 2089 4092 5702 6779 7776 9305 |
| 0409 1512 2780 4491 6034 7917 9282 | 1049 2134 4115 5751 6901 7817 9477 |
| 0554 1622 2803 4588 6116 8071 9439 | 1072 2258 4286 5773 6953 7855 9562 |
| 0594 1639 3086 4668 6156 8212 9529 | 1125 2505 4360 5793 7102 7892 9636 |
| 0620 1743 3239 4720 6175 8237 9615 | 1178 2512 4574 5876 7114 7971 9705 |
| 0667 1787 3544 4868 6378 8419 9677 | 1188 2779 4614 5960 7171 8037 9722 |
| 0849 1811 3641 5031 6401 8634 9825 | 1226 2830 4672 5988 7326 8207 9897 |
| 0910 2028 3891 5401 6479 8639 9970 | 1300 2911 4704 5998 7380 8251 9951 |
| 0947 2058 3895 5502 6488 8678 | 1308 2994 4934 6046 7436 8257 |
| 0975 2060 4169 5511 6572 8769 | 1539 3025 4989 6258 7643 8580 |
| 0993 2147 4320 5530 7130 8854 | 1819 3152 5112 6263 7651 8648 |
| 1072 2548 4347 5712 7426 8965 | 1900 3418 5182 6379 7675 8673 |
| 1089 2571 4384 5764 7718 8972 | 1947 3860 5315 6639 7676 8840 |

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:24/01/24

| DAY - NALLANERAM SERIES Dr No:223 | DAY - MANI SERIES Dr No:82 |
|---|---|
| 1st Prize Rs.50000/- 335282 | 1st Prize Rs.50000/- 583731 |
| 2nd Prize Rs.7000/- 50602 | 2nd Prize Rs.7000/- 28817 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22792 28315 30490 38817 57658 | 12661 24958 28045 46282 47863 |
| 59121 62706 65445 76484 78485 | 51101 54656 74472 83653 87469 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0353 1644 2913 4355 5756 6437 7908 | 0848 1897 2098 6043 6386 6714 8507 |
| 8322 8365 8691 | 9213 9454 9570 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0152 0839 1025 1431 5517 5816 5965 | 1452 1966 4375 4880 5052 7080 8049 |
| 6132 6512 9938 | 8154 8574 9485 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0205 2075 2981 4440 6478 7997 9324 | 0054 1467 2753 4602 6190 8283 9135 |
| 0240 2104 3041 4484 6558 8249 9342 | 0253 1608 2955 4741 6192 8295 9214 |
| 0479 2114 3136 4491 6588 8379 9628 | 0342 1723 3138 4754 6274 8316 9288 |
| 0634 2197 3140 4512 6831 8447 9643 | 0386 1758 3188 4783 6339 8363 9437 |
| 0796 2240 3230 4522 6868 8511 9648 | 0536 1797 3226 4962 6364 8430 9531 |
| 0993 2252 3311 4696 7011 8519 9694 | 0643 1863 3304 5104 6559 8477 9543 |
| 1028 2320 3340 4745 7231 8582 9719 | 0713 1956 3310 5387 6658 8519 9784 |
| 1112 2327 3636 5138 7484 8656 9751 | 0787 2291 3363 5578 6685 8592 9830 |
| 1147 2485 3667 5376 7687 8940 9867 | 0890 2304 3785 5742 6710 8612 9853 |
| 1273 2642 3722 5443 7701 8973 9887 | 1025 2327 3830 5849 6907 8632 9904 |
| 1407 2682 3847 5660 7729 9066 | 1064 2475 4367 5903 6951 8707 |
| 1805 2685 3910 6096 7787 9119 | 1065 2497 4462 5907 7793 8793 |
| 1860 2709 3928 6216 7927 9129 | 1167 2617 4515 5937 7831 8815 |
| 2044 2716 4317 6268 7948 9132 | 1168 2632 4521 5999 7924 8846 |
| 2058 2944 4333 6303 7954 9176 | 1433 2639 4585 6163 8279 8926 |

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:24/01/24

| DAY - KUMARAN SERIES Dr No:223 | DAY - VISHNU SERIES Dr No:223 |
|---|---|
| 1st Prize Rs.50000/- 155180 | 1st Prize Rs.50000/- 237343 |
| 2nd Prize Rs.7000/- 25571 | 2nd Prize Rs.7000/- 65622 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18689 24192 26750 43327 53333 | 03376 05232 13920 18318 19202 |
| 91143 93936 94183 95980 97645 | 25700 39226 63923 72267 96066 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2254 2410 3226 4727 4817 4857 4887 | 0251 1631 2249 2672 3326 3494 5814 |
| 7304 8479 9445 | 6166 6332 8113 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0726 0753 2038 4859 4955 6010 6379 | 1909 2947 4005 4623 5624 6446 6893 |
| 7319 9008 9851 | 8291 8380 9384 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0235 1829 3131 4429 6107 8009 9357 | 0189 1544 2801 4443 5608 6872 8532 |
| 0306 1880 3416 4553 6167 8036 9440 | 0301 1606 2880 4521 5639 7052 8746 |
| 0594 2013 3520 4580 6329 8199 9482 | 0489 1820 3169 4572 5647 7216 8994 |
| 0700 2087 3552 4835 6619 8246 9541 | 0555 1879 3252 4629 5657 7356 9356 |
| 0968 2148 3691 4928 6785 8362 9621 | 0606 2181 3391 4720 5754 7529 9664 |
| 0974 2198 3827 5044 6802 8388 9694 | 0717 2213 3499 4789 6038 7714 9737 |
| 1110 2226 3976 5427 6823 8441 9753 | 0774 2234 3595 4932 6161 7981 9818 |
| 1114 2435 3992 5523 7088 8454 9774 | 0828 2279 3770 5070 6262 8037 9898 |
| 1188 2488 4055 5565 7179 8518 9879 | 0883 2282 3868 5142 6427 8094 9911 |
| 1208 2494 4100 5636 7226 8739 9915 | 0906 2341 4149 5143 6461 8143 9942 |
| 1229 2670 4136 5686 7545 8891 | 0913 2421 4169 5182 6601 8206 |
| 1265 2703 4343 5703 7677 9062 | 0996 2536 4306 5304 6612 8310 |
| 1404 2861 4349 5785 7721 9081 | 1119 2548 4340 5394 6629 8356 |
| 1601 2923 4391 5799 7950 9084 | 1147 2729 4361 5459 6700 8393 |
| 1640 3049 4406 6086 8008 9286 | 1423 2773 4437 5583 6750 8492 |

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:24/01/24

| SWARNALAXMI SERIES Dr No:223 | DAY - LION SERIES Dr No:82 |
|---|---|
| 1st Prize Rs.50000/- 638896 | 1st Prize Rs.50000/- 237191 |
| 2nd Prize Rs.7000/- 84433 | 2nd Prize Rs.7000/- 26604 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16236 27865 38217 49645 51413 | 15484 26926 37988 48714 59630 |
| 62122 73206 73983 84980 95885 | 61777 72968 83767 83984 94300 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1307 1801 2345 2585 2834 4291 5346 | 0267 2545 3661 4352 4722 6418 6474 |
| 7070 7838 8393 | 6821 7103 7362 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0788 1023 1121 5598 7832 8644 8792 | 0924 0933 1686 4226 4558 4914 5565 |
| 9274 9398 9962 | 8577 8977 9986 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0128 1933 3446 4795 6149 7659 9100 | 0095 1130 2302 3565 5248 7037 9095 |
| 0315 2041 3566 4828 6191 7942 9190 | 0097 1163 2487 3673 5355 7105 9105 |
| 0341 2082 3587 4874 6241 7975 9236 | 0119 1324 2558 3843 5448 7118 9266 |
| 0418 2197 3889 4997 6379 8255 9239 | 0121 1450 2601 3846 5668 7148 9320 |
| 0540 2281 3914 5015 6412 8261 9334 | 0154 1461 2698 3867 5724 7600 9432 |
| 0738 2300 3919 5107 6632 8287 9350 | 0195 1583 2753 3876 5752 7822 9473 |
| 0836 2675 3963 5210 6984 8401 9501 | 0279 1617 2854 3983 6020 8013 9750 |
| 0844 2687 4109 5248 7013 8719 9712 | 0404 1630 2888 4176 6116 8057 9823 |
| 1200 2849 4173 5488 7022 8752 9741 | 0467 1635 2966 4260 6299 8118 9936 |
| 1299 2883 4314 5592 7171 8773 9933 | 0653 1682 3016 4274 6333 8212 9984 |
| 1414 2964 4414 5610 7272 8839 | 0705 1928 3042 4407 6348 8739 |
| 1671 3039 4437 5834 7281 8856 | 0736 1995 3105 4723 6721 8803 |
| 1795 3070 4479 5895 7298 9012 | 0798 2022 3226 4852 6726 8896 |
| 1815 3148 4515 5931 7311 9014 | 1023 2205 3484 4933 6904 8916 |
| 1846 3423 4682 6045 7608 9077 | 1062 2287 3495 4938 7003 8933 |




న్యూఢిల్లీలో రిపబ్లిక్‌డే వేడుకలకు సిద్ధమైన డిఆర్‌డిఒ శకటం

## అణగారిన వర్గాల అస్తిత్వాన్ని నిలిపేందుకే వారికి సంక్షేమంలో భాగస్వామ్యం: సజ్జల

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** అణగారిన వర్గాల అస్తిత్వాన్ని నిలిపేందుకు, సంక్షేమంలో వారిని భాగస్వామ్యులను చేసేందుకు సిఎం జగన్ ఎందరు ఎన్ని అడ్డంకు సృష్టించినా అడుగులు ముందుకు వేస్తుంటారని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్ల సంక్షేమ సంఘం 2024- డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి తన చిత్తశుద్ధి నిరూపించుకున్నారన్నారు.
పథకాలు, సంస్కరణల్లో సీఎం జగన్ బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేసారు.అణగారిన వర్గాలను తీర్చిదిద్దిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. టిడిపి హయంలో పథకాలు కొందరికే దక్కేవన్నారు.సిఎం జగన్ అర్హులైన వారిని వెతికి మరీ ఇచ్చారన్నారు.ఈ నాలుగున్నర ఏళ్ళలో జరిగినంత సంక్షేమం స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జరుగలేదన్నారు.ఎన్నికలు జరుగబోతున్నాయి.మీ భవిష్యత్తు మారాలంటే, మీరంతా ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలి,ఏ చిన్న తేడా జరిగినా పేదలకు జరుగుతున్న మంచి దూరరమైపోతుంది.ప్రభుత్వం ఏమీ చేయడం లేదని విపక్షాలు విష ప్రచారం చేస్తున్నాయి.వారి అనుకూల ప్రసారమాధ్యమాలు రెచ్చిపోయి వ్యవహరిస్తున్నాయి. అభివృద్ధికి పబ్లిసిటి అవసరంలేదని సిఎం జగన్ భావించారు. ఎంఎల్‌సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ దళిత,బహుజన బంధువు సిఎం జగన్ ఉన్నారు.

## జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా గ్రామ, వార్డు సచివాలయాలు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా గ్రామ, వార్డు సచివాలయాలను మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. పంచాయతీ కార్యదర్శులు, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలను జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌లుగా గుర్తింపును ఇచ్చింది.

## వైఎస్ వివేకా హత్యకేసు నిందితుడు దస్తగిరికి బెయిల్ మంజూరు

**పులివెందుల, జనవరి 24, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడిగా ఉన్న షేక్ దస్తగిరికి కిడ్నాప్‌కేసుకు సంబంధించి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ విషయాన్ని దస్తగిరి తరపు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ వెల్లడించారు. ఎర్రగుంట్లలో ఓ ప్రేమ వ్యవహారంలో అమ్మాయిని కిడ్నాప్ చేశారన్న కేసులో దస్తగిరిని పోలీసులు అదుపులోకి తీసుకుని న్యాయస్థానంలో హాజరు పరిచారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు గత 86 రోజులుగా కడప జైలులో రిమాండ్‌లో ఉన్నారు. వేముల పోలీసుస్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదైంది. ఈ కేసును అటాచ్ చేశారు. ఈ రెండు కేసులపైన సబ్‌జైలులో రిమాండ్‌లో ఉన్న దస్తగిరికి బెయిల్ మంజూరైంది.

## పోస్టుల భర్తీ ఆరంభం

≫ సడలింపు కల్పించారు.అభ్యర్థులు దరఖాస్తు రుసుం రూ.250తో పాటు ప్రాసెసింగ్ ఫీజు రూ.120 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఎక్స్‌సర్వీస్‌మెన్, తెల్లరేషన్ కార్డు కలిగిన మహిళలతో పాటు మరికొందరికి ప్రాసెసింగ్ ఫీజు నుంచి మినహాయింపు.పరీక్ష విధానం,మార్కులు కేటాయింపు విధానాన్ని గమనిస్తే, డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష ఆబ్జెక్టివ్ రూపంలో ఉంటుంది.మొత్తం 450 మార్కులకు పరీక్ష ఉంటుంది. పేపర్-1జనరల్ స్టడీస్,మెంటల్ ఎబిలిటీతో ఉంటుంది.150 ప్రశ్నలకు 150మార్కులు. ఈపరీక్షకు150 నిమిషాలు కేటాయించారు. అలాగే, అభ్యర్థులు ఎంచుకున్న సబ్జెక్టుపైనే పేపర్-2 పరీక్ష ఉంటుంది.150 ప్రశ్నలకు 300 మార్కులు ఉంటాయి.150 నిమిషాల్లో పరీక్ష పూర్తి చేయాల్సి ఉంటుంది.ఒక్కో తప్పు సమాధానానికి 1/3 నెగెటివ్ మార్కు ఉంటుంది.ఈపరీక్షకు దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులకు ఉండాల్సిన విద్యార్హతలు,సబ్జెక్టుల వారీగా పరీక్ష సిలబస్, కేటగిరీలు, జోన్‌లవారీగా పోస్టులు.. తదితర పూర్తి వివరాలను పిడిఎఫ్‌లో చూడొచ్చని ఎపిపిఎస్సీ అధికారులు తెలిపారు.

## ప్రభుత్వ కంపెనీలనూ అమ్మేస్తున్న జగన్

≫ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరే వారికి కండువా కప్పి స్వాగతం పలికారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు గొంపా గోవింద్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకుడు కొయ్యా ప్రసాద్‌రెడ్డి తో పాటు సుమారు 120 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కుమ్మక్కు రాజకీయాలు జరుగుతున్నాయని వాటికి టిడిపి , వైఎస్సార్సీ బిజెపి కుమ్మక్కు రాజకీయాలే నిదర్శనం అని ఏపీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్రం విడిపోయిన తరువాత పది సంవత్సరాలు ప్రత్యేకహోదా కల్పిస్తామని చెప్పితే కాదు 15 సంవత్సరాలు ప్రత్యేక హోదా కావాలని మాయ మాటలు చెప్పిన బిజేపీ అధికారంలోకి వచ్చిందని అప్పుడు అధికారంలో ఉన్న టీడీపీ ప్రత్యేక హోదా కోసం మాట్లాడకుండా ఉండి పేకేజీ అని ప్రజల వద్దకు తీసుకుని చంద్రబాబు వచ్చారని తెలిపారు. అదే సమయంలో అధికారం కోసం వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబు ప్రత్యేక హోదా తీసుకొని రాలేరని తాను అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్రం మెడలు వంచి ప్రత్యేకహోదా తీసుకొని వస్తానని చెప్పి తనకు 25 మంది ఎంపీలు కావలని అడిగారని గుర్తు చేసారు. దీంతో ఆంధ్ర ప్రజలు జగన్‌కు ఎన్నుకోవడం తో అధికారంలోకి వచ్చినతరువాత ఒక్క సారైనా ప్రత్యేక హోదా కోసం గాని పేకేజీ కోసం గాని అడిగిన దాఖలాలు లేవని ఆమె విరుచుకుపడ్డారు. అధికారంలోకి రాకముందు జగన్‌మోహన్‌రెడ్డి ప్రతేక హోదా అని రైల్వే జోన్ అని ఎన్నో చెప్పి వాటికి కోసం పోరాటాలు చేసారని ఇప్పుడు ఆ పోరాటాలు ఎక్కడ ఉన్నాయని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ హైయాంలో గంగవరం పోర్టు నిర్మాణం చేపట్టి కొంత వాటా ప్రభుత్వానికి ఉంచి గంగవరం పోర్టుకు అనుమతులు ఇచ్చిన మహానుభావుడు రాజశేఖర్‌రెడ్డి అని ఆమె చెప్పారు. అటువంటి ఆయన కడుపున పుట్టిన కుమారుడు జగన్‌మోహన్‌రెడ్డి ఆ గంగవరం పోర్టు ను సర్వనాశనం చేసి ఆరు వందల కోట్లు రూపాయలకు అమ్మకాలు చేసారని ఆదాని చేతుల్లో పెట్టారని దీంతో ప్రజలకు గంగవరం పోర్టు పూర్తిగా దూరం చేసారని ఆమె ఆవేదన వ్యక్తంచేసారు. ఇందిరాగాంధీ శంఖుస్థాపన చేసిన స్టీల్‌ప్లాంట్‌ను అడ్డుగోలుగా అమ్మేస్తానని ప్రకటిస్తే వాటి కోసం మాట్లాడేది లేదని , పోలవరం రాష్ట్రానికి ఒక వరం అని అటువంటి పోలవరం సర్వనాశనం చేసారని , పేకేజీలు తీసుకొనిరాలేరని , ప్రత్యేకహోదా తేలేరని రైతులను ఆదుకోలేరని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. వైఎస్సార్సీ, టిడిపి పోవాలని తిరిగి కాంగ్రెస్ అధికాంలోకి వస్తుందని ఆమె ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. అప్పట్లో స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి అన్ని కార్యక్రమాలు చేపట్టారంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఆమె తెలియజేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత మన రాష్ట్రాన్ని తుంగలోకి తొక్కిందని అటువంటి పార్టీని బంగాళఖాతంలో కలిపేందుకు ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త నడుంబిగించి ఒక సైనికుడై పోరాటం చేయ్యాలని ఆమె పిలుపు నిచ్చారు. ప్రతీ కార్యకర్త కూడా రెండు నెలలపాటు కష్టపడాల్సిన సమయం ఆశన్నమైందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం, ఏపీ మాజీ మంత్రి రఘువీరా రెడ్డి , ఆంధ్రప్రదేశ్ పిసిసి మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు. ఎపిసిసి ఉపాధ్యక్షులు వేగి వెంకటేష్, సోడదాసు సుధాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేడెక్కుతున్న ఎన్నికల రాజకీయం

≫తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి, వైఎస్సార్సీ పార్టీ అధినేత వైఎస్.జగన్మోహనరెడ్డి ఏలూరు జిల్లాలో సభ నిర్వహించడానికి తేదీ ఖరారు చేసి సభను విజయవంతం చేయడానికి ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఈ విధంగా ఏలూరు జిల్లాలో పార్టీ అగ్రనేతల వరుస పర్యటనలు చేయనుండటం ఎన్నికల సభలకు శంఖారావం పూరించినట్లు అయ్యింది. ఈ సభలు తర్వాత ప్రజల నాడి తెలుసుకునేందుకు కొంత వరకు అవకాశం ఏర్పడుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కాగా నెల రోజులు ముందు మాత్రమే ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వనున్న నేపథ్యంలో ఫిబ్రవరి నెలాఖులోగా పార్టీల ముఖ్య నేతలు ప్రాథమిక స్థాయిలో ముఖ్య నాయకులను ఉత్సాహపరిచి ఆయా పార్టీలను క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు 25,29,30 తేదీల్లో జరిగే పార్టీల అగ్రనేతల పర్యటనలు పార్టీ కేడర్‌కు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పవచ్చు. ఇదిలా వుంటే ఐదు రోజుల తేడాలో మూడు ప్రధాన పార్టీల ప్రజాకర్షణ కలిగిన అధినేతలు పర్యటించనుండటంతో ఆయా పార్టీల జిల్లా నేతలు ఏర్పాట్లలో తీవ్రంగా నిమగ్నం అవ్వగా మరోవైపు ఆయా సభల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వుండేందుకు పోలీసు శాఖ గట్టి భద్రతా చర్యలు చేపడుతుంది. ఇంత తక్కువ సమయంలోనే మూడు ప్రధాన పార్టీలు ఏలూరు జిల్లాలో సభలు నిర్వహిస్తుండటం బట్టి రాబోయే సార్వత్రిక ఎన్నికలను ఆయా ప్రధాన పార్టీలు ఏ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయనేది అర్థం చేసుకోవచ్చు. అంతేకాకుండా అగ్రనేతల వరుస పర్యటనలతో ఏలూరు జిల్లాకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటి నుండి రాబోయే రెండు నెలల కాలం ఎన్నికలకు ముఖ్యపాత్ర పోషించనున్న నేపథ్యంలో ఇప్పటికే అధికార పార్టీ తమ వ్యూహాలకు పదును పెడుతుండగా ప్రతిపక్ష పార్టీ ప్రతి వ్యూహాలు రచిస్తుంది. ఏది ఏమైనప్పటికీ ఏలూరు జిల్లాలో అప్పుడే ఎన్నికల వాతావరణం జోరందుకుందని చెప్పవచ్చు.

### వారం - వర్జ్యం

తేది : 25-01-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
పౌర్ణమి రా.11.24, పునర్వసు ఉ.8.16
వ.సా.5.00-6.44, దు.ఉ.10.35-11.20
2) మ.3.05-3.50, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.7.45-8.30,
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

### వార్తాఫలం

**మేషం :** వృత్తి, ఉద్యోగాల పరంగా అదనపు బాధ్యతలను స్వీకరిస్తారు. దురభ్యాసాలకు దూరంగా ఉంటారు.

**వృషభం :** అధిక ధనవ్యయాన్ని కలిగి ఉంటారు. మీ భావజాలంలో మార్పులు చోటు చేసుకుంటాయి.

**మిథునం :** చిరు పరిచయాలు మరింతగా బలపడతాయి. చిరునవ్వును చెరగనివ్వరు.

**కర్కాటకం :** కొత్త వర్గం ఆత్మీయ వర్గంగా పరిణమిస్తుంది. ఆర్థికంగా మెరుగైన ఫలితాలను సాధిస్తారు.

**సింహం :** అభిరుచి కలిగిన పనులను పూర్తి చేయగలుగుతారు. ఋణాలు లభిస్తాయి. ధనలాభం.

**కన్య :** శక్తి సామర్థ్యాలు, పట్టుదల, ఓర్పునేర్పు కలిగి ఉంటారు. పొగడ్తలకు ఏమాత్రం లొంగరు.

**తుల :** ఇతరుల నుండి సలహాలను ఎక్కువగా తీసుకుంటారు. సొంత నిర్ణయాలనే అమలు చేస్తారు.

**వృశ్చికం :** స్థిరాస్తి విషయమై అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. దైవదర్శనం.

**ధనుస్సు :** దైనందిన కార్యక్రమాలతో హడావుడిగా కాలాన్ని గడుపుతారు.

**మకరం :** జీవితం ఒకే చట్రంలో సాగుతున్నట్టుగా భావిస్తారు. కొత్తదనం కోరుకుంటారు.

**కుంభం :** అనుకున్న విధంగా కాకపోయినా పనులను కొంతవరకు పూర్తి చేయగలుగుతారు.

**మీనం :** బంధుమిత్రులను కలుసుకుంటారు. సేవాశ్రమాలను సందర్శిస్తారు. వస్తు కొనుగోలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

# భరద్వాజ తీర్థంలో తైఅమావాస్య తెప్పోత్సవం నిర్వహించండి: హిందూ ధార్మిక మండలి



ధర్మకర్తల మండలి చైర్మన్‌కు ధార్మిక మండలి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జనవరి 24 ప్రభాతవార్త** పురాణప్రసిద్ది చెందిన శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో సంప్రదాయాలకు,స్థానిక ఆచారాలకు ప్రాధాన్యత ఇవ్వాలని బుధవారం హిందూ ధార్మిక మండలి సభ్యులు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఆలయ కార్యనిర్వహణాధికారి కె.యస్.రామారావు కు రాతమూలకంగా విన్నవించారు. ఇక్కడ ప్రస్తుతం తై అమావాస్య సందర్భంగా స్వామి అమ్మవార్లకు షోడషాభిషేకాలు నిర్వహిస్తున్నారని వివరించారు.

**తెప్పోత్సవం నిర్వహించండి:**

కాళహస్తీశ్వరాలయానికి సంబందించిన స్థల పురాణంలో ఆలయానికి సంబంధించిన కైలాస గిరుల్లో వెలసిన దేవుళ్ల వారికి నిర్వహించే పూజలు, అభిషేకాలకు సంబంధించి స్పష్టంగా పేర్కొన బడి ఉందని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుకు వివరించారు. కొన్ని ప్రధాన ప్రాంతాల్లో వెలసిన దేవాలయాలకు సంబంధించి వివరిస్తూ అక్కడ ఏడాదిలో ఒక్క రోజే స్వామి అమ్మవార్లను తరలించి అక్కడ పూజలు అభిషేకాలు నిర్వహిస్తారని ధార్మిక మండలి పేర్కొంది.ఈ ఏడాది ఫిబ్రవరి 9న తై అమావాస్య సందర్భంగా భరద్వాజ తీర్థంలో పూజలు నిర్వహిం చుటకుఆ లయం సన్నాహాలు చేస్తుందని వివరించారు. భరద్వాజ మహర్షి ఇక్కడ తపస్సు చేసుకొనుటకు తీర్థాన్ని ఏర్పాటు చేసు కున్నారని ఇక్కడ శివలి ంగాన్ని ఏర్పాటు చేసుకొని తపస్సు చేసుకుంటూ స్నాన మాచరించటానికి కొలను ఏర్పాటు చేసుకున్నారని దాంతో ఇక్కడ వెలసిన స్వామిని భరద్వాజేశ్వరుడని, తీర్థాన్ని భరద్వాజ తీర్థంగా స్థల పురాణంలో పేర్కొన్నట్లు మండలి సభ్యులు గరికపాటి రమేష్‌బాబు వివరించారు.1893లోనే ఇక్కడ తెప్పోత్సవం నిర్వహించేవారని వివరించారు.నేడు భక్తుల సంఖ్య పెరిగిందని పురాతన ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అంతేకాక దేవస్థానం లోబావి పరిసరాలను అభివృద్ధి చేయటం అభినందనీయమని అలాగే తెప్పొత్సవంను నిర్వహిస్తే సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు అవుతుందని వివరించారు.

**ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యత: చైర్మన్** శ్రీకాళహస్తీశ్వరాలయ గత రెండేళ్ళుగా తాను చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆచార వ్యవహారాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ధార్మిక మండలికి వివరించారు.భరద్వాజ తీర్థంలో 1893వరకు తెప్పొత్సవం నిర్వహించినట్లు చెబుతున్నారని ఏ కారణాల చేత ఆపివేసారో తెలియదన్నారు. కానీ తై అమావాస్య రోజు ఇక్కడ స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను తరలించి ఇక్కడ పూజలు అభిషేకాలు నిర్వహించి ప్రజలకు దర్శనం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఇక్కడ తెప్పొత్సవం నిర్వహించుటకు తానుకూడా ఆలయ ఇఒ రామారావు, అర్చకులు,స్థానాచార్యులకు సూచిం చామన్నారు. అయితే ఆగిన ఉత్సవంను నిర్వహించుటకు సంబంధించిన సాధ్యాసాధ్యాలను పరిశీలించుకోవాల్సి ఉందన్నారు.ప్రయత్నం అయితే చేస్తున్నామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ధార్మిక మండలి సభ్యులకు వివరించారు.వినతి పత్రం అందించిన వారిలో ధార్మిక మండలి సభ్యులు గరికపాటి రమేష్,మద్దు వాసుయాదవ్, పుణ్యం ఢిల్లి కుమార్,కన్నా వెంకటేశ్వర్లు,జీవి అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధిలో రాష్ట్రం గణనీయ ప్రగతి

## - నాలుగేళ్లలో 2300 కిమీ నిర్మాణం

**విజయవాడ జనవరి 24 ప్రభాతవార్త :** రాష్ట్రంలో పటిష్టమై రవాణా.రహదారి వ్యవస్ధ విస్తరించింది. రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధికి వరుసగా గతేడాది కూడా కేంద్రం నుంచి రికార్డు స్థాయిలో నిధులను సాధించింది. 2022-23 వార్షిక ప్రణాళికలో రాష్ట్రానికి రూ.12,130 కోట్లు రాబట్టింది. కేంద్ర ప్రభుత్వం ఏటా ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో వార్షిక ప్రణాళిక కింద ఆమోదించిన నిధులతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రహదారుల ప్రాజెక్టులను పరిశీలిస్తుంది.రాష్ట్ర ప్రభుత్వ పనితీరు పట్ల సంతృపినత చెందితేనే ఆ మేరకు ఆర్థిక సంవత్సరం ఆఖరులో నిధులు మంజూరు చేస్తుంది. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వ పనితీరుతో పూర్తి సంతృపినత చెందినందున రికార్డు స్థాయిలో వార్షిక ప్రణాళిక నిధులను కేంద్రం మంజూరు చేసింది. ఉత్తరప్రదేశ్ తర్వాత అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ కే నిధులు మంజూరు చేయడం విశేషం.రోడ్డు రవాణా వ్యవస్థ రోజు రోజుకి విస్తరిస్తోం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ జాతీయ రహదారుల అభివృద్ధికి కావసనిన అన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీనికి దేశంలోని రాష్ట్రాలు కూడా సహకరిస్తున్నాయి.

ఇప్పటికే ప్రపంచంలోనే అతిపెద్ద రోడ్ నెట్‌వర్క్ కలిగిన దేశాల జాబితాలో భారత్. చైనాను అధిగమించిందని వరల్డ్ ర్యాంకింగ్ నివేదిక ద్వారా తెలుస్తోంది. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడినడ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా జాతీయ రహదారుల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 2019 నుంచి 2023 వరకు రాష్ట్రంలో 2300 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగింది.



# మోడీతో కలిసి నడవడానికి పోటీనా?

## రాష్ట్రానికి అన్యాయం చేసినా బాబు, జగన్, పవన్ మాట్లాడరా?

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు


**విజయవాడ జనవరి 24 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కి ప్రధాని నరేంద్ర మోడీ అన్యాయం చేసినా. చంద్రబాబు, సీఎం వైఎస్ జగన్, పవన్ కల్యాణ్ మాట్లాడరా? అని సీపీఎం రాష్ట్ర కార్య దర్శి వి శ్రీనివాసరావు నిలదీశారు విజయ వాడలో మీడియాతో మాట్లాడిన ఆయన దేశంలో మత ఘర్షణలు, రెచ్చ గొట్టేలా బీజేపీ కుట్ర చేస్తుందని విమర్శించారు. దేశ ఐక్యత గురించి కాకుండా మతం గురించి ఆలోచన చేసేలా మోడీ విధానాలు ఉన్నాయని దుయ్యబట్టారు. ప్రధాని హోదాలో మోడీ ఒక మతానికి ఎలా కొమ్ముకాస్తారు? అని నిలదీశారు. ఇక ఏపీకి మోడీ అన్యాయం చేసినా బాబు, జగన్ పవన్‌లు మాట్లాడరా? మోడీతో కలిసి నడవడానికి వీరు పోటీ పడుతున్నారా ? అని మండిపడ్డారు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పిన చంద్ర బాబును అవమానించారని వ్యాఖ్యానించారు. శ్రీనివాసరావు. పోలీసులు కూడా చట్ట ప్రకారం పని చేయాలని సూచించిన ఆయన ప్రజలే నా స్టార్లు అంటున్న సీఎం వైఎస్ జగన్ కు ఆ ప్రజలే బుద్ధి చెబుతారు అని హెచ్చరించారు. ఈ రెండు నెలలు ఎన్నికల సంఘం ఏపీని తమ ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆసరా పేరుతో మళ్లీ మహిళలని మాయ చేస్తున్నారు అని విమర్శించారు. అంగన్వాడీ మహిళలపై ఇచ్చిన జీవో నంబర్ 2 ని రద్దు చేయాలి డిమాండ్ చేశారు. ఇక టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామా ఆమోదంపై స్పందించిన ఆయన. మూడేళ్లు స్పీకర్ తమ్మినేని సీతారాం నిద్ర పోయారా? ప్రజాస్వామ్య విలువ ఉందా? గంటా శ్రీనివాసరావు మూడేళ్ల క్రితం రాజీనామా చేస్తే ఇప్పుడు ఆమోదించారు. విలువలు లేని, రూల్స్ పాటించని స్పీకర్‌ను ముందుగా తొలగించాలి డిమాండ్ చేశారు సీపీఎం ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు.

# తిరుమల సమాచారం

## కాంగ్రెస్‌కు మంచిరోజులు రావాలి

### - శ్రీవారి సేవలో మాజీమంత్రి పల్లంరాజు

**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని ప్రజలకు అన్ని విధాలా సంక్షేమపథకాలు అందించి, వారిని ఆదుకునేది కాంగ్రెస్ పార్టీఅని, మళ్ళీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులురావాలని దేవదేవుడు ఏడుకొండలస్వామిని వేడుకున్నట్లు మాజీకేంద్ర మంత్రి పల్లంరాజు తెలిపారు. తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ నాయకత్వం బలపడుతుందని ఆకాంక్షించారు. బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్ దర్శనంలో వెంకన్నను దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు.



రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేసవి సెలవుల దర్శనాలకు ఆన్‌లైన్ టిక్కెట్లకు అనూహ్య స్పందన

### - ఎస్ఇడి, అంగప్రదక్షిణ, బుక్ చేసుకున్న భక్తులు

**తిరుమల, జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** అఃలాండకోటిబ్రహ్మాండనాయకుడు...ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశవిదేశాల్లోని భక్తులు సమయం దొరికినపుడు వ్యయప్రయాసలకోర్చి తిరుమలకు రావడానికి ఉవ్విళ్ళూరుతుంటారు. ఇందుకు తమతమ ప్రయత్నాలు చేసుకుని ఆ దేవుని దివ్యమంగళరూపాన్ని దర్శించుకునేందుకు లక్షలాదిగా తరలివస్తున్నారు. అలాంటిది వేసవిసెలవుల్లో భక్తుల రద్దీ ఏమేరకు ఉంటుందో ఊహించుకోవచ్చు. రానున్న ఏప్రిల్‌నెలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం వేంకటేశ్వరస్వామి దర్శనాలను బుధవారం ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. ఇందులో ప్రతిరోజూ 25వేల వరకు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు, ఉచితంగా రోజువారీగా జారీచేసే 750 అంగప్రదక్షణ టోకెన్లతోబాటు వెయ్యిమందికిపైగా దివ్యాంగులు,వయోవృద్ధుల దర్శనాల టోకెన్లను టిటిడి ఐటి విభాగం విడుదల చేసింది. ఉదయం 11గంటలకు విడుదలైన ఈ టిక్కెట్లన్నీ కొన్నినిమిషాల్లో లక్షలాదిమంది భక్తులు బుక్‌చేసుకోవడం విశేషం. వేసవిసెలవులు రానున్న మార్చి 30నుండి మొదలవుతాయి. దీంతో ఏప్రిల్‌నెల పూర్తిగా భక్తుల రద్దీతో ఏడుకొండలు కిటకిటలాడుతాయి. ఆనెలలో వారాంతంలో సిఫార్సులేఖలు కూడా స్వీకరించరు. సామాన్యభక్తులు దేవుని దర్శనానికి వచ్చి కష్టాలు పడకుండా ముందుగానే తమతమ దర్శనాలను వీలున్నరోజు బుక్‌చేసుకునేలా టిక్కెట్లు జారీఅయ్యాయి. ఇందులో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లకు అనూహ్యస్పందన లభించింది. 7.50లక్షల టిక్కెట్లు 2.45గంటల వ్యవధిలో భక్తులు అందుకున్నారు. అంగప్రదక్షణ టోకెన్లను రోజుకు 750 టోకెన్ల లెక్కన (శుక్రవారం మినహాయించి)20వేల టోకెన్లు , వృద్ధులు,దివ్యాంగులుకు అదే రీతిలో దర్శనాల టోకెన్లు ముందుగానే 5నిమిషాల వ్యవధిలో బుక్‌చేసుకున్నారు. దీన్ని బట్టి రానున్న వేసవిసెలవుల ఏప్రిల్ నెలలో రద్దీ ఏమేరకు తిరుమలలో ఉండనుందో అంచనావేయవచ్చు. సాధారణరోజుల్లోనే లక్షమందివరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. సరాసరి 80వేలమందివరకు ఏడుకొండలస్వామిని దర్శించుకుంటున్నారు. వేసవిసెలవుల ముందుగానే విడుదలైన ఆన్‌లైన్‌లో టిక్కెట్లకు మాత్రం అనూహ్యస్పందన కనిపించింది.

## అందరికీ శుభాలు కలగాలి

### - తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలంగాణాప్రజలతో ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు తెలంగాణా తాండూరు ఎమ్మెల్యే బి.మనో హర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# టిడిపి-జనసేన పొత్తుపై జగన్ కుయుక్తులు

## - జగన్‌రెడ్డి తుప్పు వదిలించే జాబితా త్వరలోనే ప్రకటిస్తాం: అచ్చెన్నాయుడు

**అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** సోషల్ మీడియా వేదికగా కథనాల ప్రచారంలో జగన్‌రెడ్డి గోబెల్స్‌ను మించిపోయారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. టిడిపి-జనసేన సీట్ల కేటాయింపులో నీచ రాజకీయానికి జగన్ తెరలేపారన్నారు. దురుద్దేశ్యంతో తప్పుడు నివేదికలు విడుదల చేస్తూ ప్రజల్లో గందరగోళం రేకెత్తించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు.. ఇలాంటి నీచ రాజకీయాలను ప్రజలు సహించరని జగన్‌రెడ్డి గుర్తించాలని అన్నారు. టిడిపి-జనసే సీట్ల కేటాయింపు పేరుతో వైకాపా నేతలు నకిలీ లేఖ విడుదల చేశారని, ఇందులోఎలాంటి వాస్తవం లేదన్నారు. ఈ విషయాన్ని ప్రజలు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ శ్రేణులు నమ్మొద్దని పేర్కొన్నారు.. తప్పుడు ప్రచారాలతో బతికే జగన్‌రెడ్డి తుప్పు వదిలించే జాబితా త్వరలో అధికారంగా విడుదల చేస్తామని, అంతవరకు ప్రజలు పార్టీ శ్రేణులు జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

# మంత్రి పెద్దిరెడ్డికి నిరసన సెగ.. కాన్వాయ్‌ని అడ్డుకున్న సొంత పార్టీ శ్రేణులు!

## - అధికార వైఎస్సార్సీలో మంచినీటి బిల్లుల కష్టాలు

**కుప్పం, జనవరి 24 ప్రభాతవార్త** అధికార వైఎస్సార్సీ పెద్ద నేతలకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిల్లుల చెల్లింపు వ్యవహారాలు తీవ్ర ఇబ్బందికరంగా మారుతున్నాయి. దీంతో తలలుపట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఏ ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతలో, కార్యకర్తలో నిరసనలు, ధర్నాలు చేస్తే పర్వాలేదని భావించే అధికార పార్టీ నేతలకు సొంత పార్టీకి చెందిన శ్రేణులే రోడ్లపై వచ్చి



వి.కోటలో మంత్రి పెద్దిరెడ్డి కారును అడ్డుకున్న వైఎస్సార్సీ శ్రేణులు

బిల్లుల కోసం నిరసనలు తెలపడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తాజాగా బుధవారం కుప్పం పర్యటనకు వచ్చిన రాష్ట్ర అటవీ,గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి నిరసన సెగ తగిలింది. వి.కోట పట్టణంలో మంత్రి కాన్వాయ్ రాగానే రోడ్డు పక్కన ఉన్న వైఎస్సార్సీ శ్రేణులు పలువురు పోలీసులను తోసుకుని రోడ్డుపై వచ్చి మంత్రి కారుకు అడ్డంగా నిలిచారు. దాదాపు నాలుగేళ్లు గడుస్తున్నా ఇంతవరకు తమకు మంచినీటి బిల్లులు చెల్లించకపోవడంతో తమ పరిస్థితిని మంత్రికి వివరించారు. దీంతో మంత్రి పెద్దిరెడ్డి పూర్తి వివరాలు ఇస్తే బిల్లులు అందేలా చూస్తామని చెప్పి వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా వైఎస్సార్సీ అధికారంలో వచ్చిన సమయం నుంచి ఆ పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలు పలువురు గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయడం మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో బిల్లులు అందుతాయనే ఆశతో వీరు గ్రామాల్లో నీటిని సరఫరా చేశారు. అయితే ఏళ్లు గడుస్తున్నా బిల్లులు రాకపోవడంతో వారిలో ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. ఒక్క కుప్పం నియోజకవర్గంలోనే సుమారు 17కోట్లు, పలమనేరులో దాదాపు 20కోట్ల దాకా మంచినీటి బిల్లులు సరఫరా దారులకు అందాల్సి ఉందని అధికార పార్టీ నేతలే పేర్కొంటున్నారు. కుప్పం నియోజకవర్గంలో అయితే ఇప్పటికే నీరు సరఫరా చేసిన వైఎస్సార్సీ శ్రేణులు ధర్నాలు, నిరసనలు తెలిపారు. పదిరోజుల క్రితం సైతం శాంతిపురం మండలంలో వీరు వైఎస్సార్సీ సమావేశంకు హాజరు కాకుండా బయట నిరసన తెలిపారు. నెలలు, ఏళ్లు గడుస్తున్నా తమకు బిల్లులు అందకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు తెచ్చి, ఇళ్లల్లో ఉన్న బంగారం తాకట్టు పెట్టి సైతం నీటిని సరఫరా చేస్తే తమకు బిల్లులు రాకపోవడం పట్ల వారు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మంచినీటి బిల్లుల చెల్లింపు వ్యవహారం అధికార పార్టీ పెద్ద నేతలకు తలనొప్పిగా మారిపోయింది. నీటి సరఫరా చేసిన సొంత పార్టీ నేతలకు ఎంత నచ్చజెబుతున్నా వారు అంగీకరించకపోవడంతో ఎక్కడ ఎన్నికల వేళ తంటాలు పడాల్సి వస్తుందోననే ఆందోళనకు సైతం లోనవుతున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం మంచినీటి సరఫరా దారులకు బిల్లులు చెల్లిస్తుందా లేదా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల షెడ్యూల్ లోపే బిల్లులు పడితే పరిస్థితులు చక్కబడుతాయని ఆ పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు.

## పోటాపోటీగా ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు

**జగ్గయ్యపేట, జనవరి 24, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సంకల్పంతో కొనసాగుతున్న ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో పోటాపోటీగా జరుగుతుండటం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. బుధవారం జగ్గయ్యపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూలు క్రీడా మైదానంలో నియోజకవర్గస్థాయి ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు. ప్రసంగిస్తూ ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో మట్టిలో మాణిక్యాలను వెలికితీసి వారి క్రీడా నైపుణ్యాలను గుర్తించి బంగారు భవిష్యత్తును కల్పించేందుకు ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు స్ఫూర్తిదాయకంగా జరుగుతున్నాయన్నారు.

## టిడిపి జాతీయ కార్యాలయంలో పరిటాల రవి వర్ధంతి

**అమరావతి, జనవరి 24, ప్రభాత వార్త ప్రతినిధి:** తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి పరిటాల రవి 19వ వర్ధంతిని బుధవారం పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. పార్టీ జాతీయ కార్యాలయంలో పరిటాల రవి విగ్రహానికి పలువురునేతలు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. .శాసన సభ్యునిగా, మంత్రిగా రాష్ట్ర వ్యాప్తంగా ఆయన చేసినసేవలు చిరస్మరణీయమని గుర్తు చేసుకున్నారు. పార్టీ సీనియర్ నేతలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, శాసనమండలి సభ్యుడు వెంపాడ చిరంజీవి, మాజీ ఎమ్మెల్యేలు కూన రవికుమార్, జీవి ఆంజనేయులు, మాజీ మేయర్లు పంతం రజనీ శేషకుమారి, కోనేరు శ్రీధర్, పార్టీ నాయకులు కొత్త నాగేం ద్రబాబు, ఏవీ రమణ, వరుచారికృష్ణ, శంకర్ నాయుడు, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేం ద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

RFP Tender Notice No.:91/2023-24/CE (GVMC)/SE(Mech)/ EE (Mech)/DB/Dt: 23.01.2024

Number of Works : 1, Legacy Qty - 2.51 Lakh M.T

Tender published Dt. : 24-01-2024, Closing Date: 07.02.2024 @ 4.00 P.M.,

Note: Further details at http://www.tender.apeprocurement.gov.in, O/o the S.E (Mech), Cell No.8187899151 For Commissioner

OFFICE OF THE RECOVERY OFFICER-II

DEBTS RECOVERY TRIBUNAL

(Ministry of Finance, Government of India)

Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.

FORM – 17

(See Rule No. 53 of the Second Schedule to the Income Tax Act, 1961)

NOTICE FOR SETTLING A SALE PROCLAMATION

R.P. No.156 of 2014 in OA No.08 of 2013

Union Bank of India (e-Andhra Bank), Dwarakanagar Branch, Visakhapatnam

Versus

M/s. Varalakshmi Coir Products & Others

To

(CD-1) M/s. Varalakshmi Coir Products, rep by its Prop. Ijju Lakshmi, W/o Raja Gopala Rao, Govindapuram Village, Laveru Mandal, Srikakulam District.

(CD-2) Sarvasiddi Kanaka Mahalakshmi, W/o Pydi Raju, 31-54-82, Kanithi, Gajuwaka, Visakhapatnam.

(CD-3) L. Krishna, S/o Govinda Rao, Govinda puram Village, Laveru Mandal, Srikakulam District.

(CD-4) L. Jaganna dora, S/o Addayya, Govinda puram Village, Laveru Mandal, Srikakulam District.

(CD-5) K. Simhachalam, Govinda puram Village, Laveru Mandal, Srikakulam District

Whereas in execution of Recovery Certificate dated 23.09.2014 in O.A. No.08/2013 for Rs.23,85,900/- (minus Rs.15,10,000/- received on 25.03.2015) with future interest @ 12.75% p.a. with quarterly rests from 02.01.2013 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTIES

SCHEDULE-A: Item No.1: (Property in the name of I.Varalakshmi, i.e., first defendant Document No.701/10 dated 25-03-2010): Land in an extent of Ac. 0.14 cents covered by S.No.240/1 of Laveru village, Ranasthalam Sub Registrar office, Srikakulam District and bounded as follows: East : Gorja, South: Cheruvu gattu, West: Land belongs to Lankapalli Uma Maheswari, North: Land belongs to E.Appanna.

Item No. 3: (Property in the name of L. Krishna i.e., third defendant): Land in an extent of Ac. 1.09 cents covered by S.No.146/3P of Laveru village, Ranasthalam Sub Registrar office, Srikakulam District and bounded as follows: East : Land of L.Govinda Rao, South: Land of L.Jaganna dora, West Land belongs to Lankapalli Uma Maheswari, North: Land belongs to L.Govinda Rao.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 29th August, 2023)

(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam

## జగన్ వైనాట్ 175 వెనుక దొంగ ఓట్ల కుట్ర : పురందేశ్వరి




**విజయవాడ జనవరి 24 ప్రభాతవార్త :** సీఎం జగన్ వైనాట్ 175 వెనుక దొంగ ఓట్ల ద్వారా లబ్ధి పొందాలనే కుట్ర దాగి ఉందని బాజపా (బిజెపి) రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆరోపించారు. ఈ అంశంలో ఎన్నికల కమీషన్ మరోసారి పరిశీలన చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను సొంత పథకాలుగా జగన్ చెప్పుకుంటూ మోసం చేస్తున్నారు.ఈ వాస్తవాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. విజయవాడలో గావ్ చలో అభియాన్‌ను ఆమె ప్రారంభించారు. ఓటర్ల జాబితాలో వైకాపా ఎన్నో అక్రమాలకు పాల్పడుతోందన్నారు. ఒక్క తిరుపతి ఉప ఎన్నికలోనే 35 వేల దొంగ ఓట్లు వేయించారని మండిపడ్డారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిన్నింటినీ ప్రజలకు వివరించి జగన్ కుట్రలను అడ్డుకుంటామని చెప్పారు. జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.కోట్లు మంజూరు చేసిందన్నారు. కేంద్రం సహకారం లేకుండా రాష్ట్రం చేసిందొక్కటీ లేదని విమర్శించారు . ఎన్నికల్లో పొత్తుల విషయం తమ అగ్రనాయకత్వం ఆలోచిస్తోందని పురందేశ్వరి తెలిపారు. ఏపీలో తమ పార్టీ బలీయంగా ఉందన్నారు.రాష్ట్రంలో అధికార పార్టీ బరి తెగించి వ్యవహరిస్తోందన్నారు. ఎక్కడిక్కడ అరాచకాలు చేస్తోందన్నారు.ఇందుకు తగిన మూల్యం ఆ ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. దేశంలో నరేంద్రమోడీ హ్యాట్రిక్ ప్రధానిగా రికార్డు సృష్టిస్తారన్నారు.

## కామనగరువులో రైల్వేలైన్ ఏర్పాటుపై నిరసన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 24, ప్రభాతవార్త:** కోటిపల్లి.. నర్సాపురం రైల్వేలైన్ ఏర్పాటులో భాగంగా అమలాపురం మండలం కామనగరువు గ్రామంలో స్థల సేకరణను స్థానికులు నిరసించి రైల్వేలైన్ సర్వే పనులను అడ్డుకున్నారు. కామనగరువు దసరా బుల్లోడు మేజర్ డ్రైన్‌ను ఆనుకుని రైల్వేలైన్‌కు స్థలాన్ని సేకరించడం వల్ల వ్యవసాయ రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు మేజర్ గ్యాస్ పైపులైన్ల మధ్యలో రైల్వేలైన్‌కు స్థలాన్ని సేకరించే తీరును నిరసించారు. తహసీల్దార్ పరమట శ్రీపల్లవి ఆ ప్రాంతానికి చేరుకుని రైతులతో స్థానిక నాయకులతో చర్చించారు.

కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజులపూడి భీముడు, నక్కా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధపడొద్దు టిడిపి అండగా ఉంది!

## - కుటుంబ సభ్యులను కోల్పోయిన వారిని పరామర్శించిన నారా భువనేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 24, ప్రభాతవార్త:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనస్తాపంతో మృతిచెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించారు. కుటుంబ సభ్యులను కోల్పోయి దుంఖంలో మునిగిపోయిన కుటుంబాలను ఓదార్చారు. పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులేనని, వారికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నిజం గెలవాలి మూడు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు జగ్గంపేట, పెద్దాపురం, తుని రూరల్, కాకినాడ సిటీ నియోజక వర్గాల్లో పర్యటించారు. మొదటగా జగ్గంపేట నియోజకవర్గం, జగ్గంపేట మండలం గుర్రప్పాలెం గ్రామంలో పార్టీ కార్యకర్త పడాల వీరబాబు (45) కుటుంబాన్ని పరామర్శించారు. వీరబాబు చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గత ఏడాది సెప్టెంబర్ 19న గుండెపోటుతో మరణించారు. వీరబాబు భార్య మహాలక్ష్మి, కుమార్తెలు ఆశాజ్యోతి, హర్షిణి, తల్లి సూర్యాకాంతంలను భువనేశ్వరి ఓదార్చారు. కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థిక సాయం అందించి బాసటగా



నిలిచారు. పెద్దాపురం నియోజకవర్గం పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలో పార్టీ కార్యకర్త బుద్దాల సుబ్బారావు ( 70) కుటుంబ సభ్యులను భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక సుబ్బారావు గత ఏడాది సెప్టెంబర్ 10వ తేదీన గుండెపోటుతో మరణించారు. వారి భార్య చెల్లాయమ్మ, కుమారులు సూరిబాబు, రాజబాబులను భువనేశ్వరి పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెల్సుకున్నారు. సుబ్బారావు కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం తుని రూరల్ నియోజకవర్గం తేటగుంట గ్రామంలో పార్టీ కార్యకర్త ఈసరపు నూకరాజు (63) కుటుంబాన్ని భువనేశ్వరి కలిశారు. నూకరాజు కుమారులు రాజు, సత్తిబాబు, కుమార్తెలు నాగమణి, చిన్న నాగమణి, వరలక్ష్మిలను ఓదార్చారు.

## అలరించిన స్వరమాలికలు



జగదాంబ, జనవరి 24, ప్రభాతవార్త

స్వరమాలిక సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకుడు, గాయకుడు ఆంజనేయరెడ్డి నిర్వహణలో బుధవారం సాయంత్రం అల్లూరి విజ్ఞానకేంద్రంలో జరిగిన సినీ సంగీత విభావరి అందరిని ఆకట్టుకుంది. ఈ సినీ సంగీత విభావరిలో నగరానికిచెందిన పలువురు గాయనీ, గాయకులు హుషారైన సినీ గీతాలు ఆలపించి అలరించరు. ఈ కార్యక్రమాన్ని సోషల్ మీడియా స్టేట్‌చైర్మన్‌సన్‌మూర్తి జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. విశాఖలోకళాసంస్థలు చేస్తున్న కృషిఅజరామరమని సన్‌మూర్తి కొనియాడారు. అనేక మంది వృత్తిపరంగా ప్రభుత్వ శాఖలలో అధికారులుగా పనిచేస్తున్నప్పటికిప్రవృత్తి పరంగా గాయకులుగా రాణిస్తూ తమదైన ప్రతిభ కనపరుస్తున్నారన్నారు. 'మంచిని సమాధి చేసారా'శీర్షికన నిర్వహించిన సినీ సంగీత విభావరిలో గాయకుడు ఆంజనేయరెడ్డి ఆలపించిన 'చట్టానికి న్యాయానికి జరిగిన ఈ సమరంలో...అంటూ ఆంజనేయరెడ్డి సాత్విక పాడిన యుగళగీతం, రాక్షసుడు చిత్రం నుంచి కసిగా కసి కసిగా కవ్వించిన అంటూ శైలజ శ్రీనివాస్ పాడిన యుగళగీతం, నగరానికి చెందిన గాయనీమనులు లావణ్య, రేణుక, సుజాత ఆంజనేయరెడ్డితో కలిసి ఆలపించిన సినీ గీతాలు ఆద్యంతం సంగీత ప్రియులను అలరించాయి.

## విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి కాంక్లేవ్‌తో తప్పుడు ప్రచారం చేస్తున్న జగన్‌రెడ్డి

### బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ విద్యార్థులతో జగన్‌రెడ్డి ఆటలు

### విద్యావ్యవస్థను వైసీపీకి దోపిడీ వ్యవస్థగా మార్చేశారు : ఎం.వి.ప్రణవ్‌గోపాల్

విశాఖసిటీ, జనవరి 24 ప్రభాతవార్త



నాలుగున్నరేళ్లుగా దగాపడ్డ విద్యార్థులను తప్పుదోవ పట్టించుకునేందుకు తిరుపతిలో ఇండియా టుడే ఎడ్యుకేషన్ కాంక్లేవ్ పేరిట కొత్త నాటకానికి ఉపాధ్యాయ అర్హత పరీక్ష , ఇంటర్మీడియట్, ఉన్నత విద్యా మండళ్లకు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యా రంగంలో పథకాల రూపంలో దోచుకుంటున్నారని ఆయన తెలిపారు. విద్యార్థులకు సీట్లు, ట్యూబులో పాల్పడుతున్నారని తెలిపారు. పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ విద్యార్థు భవిష్యత్ ను బుగ్గిపాలు చేసిన అసలైన పెత్తందారుడు జగన్‌రెడ్డి అని ఎవరి హయాంలో విద్యా రంగం బాగుపడిందో బహిరం చేయ్యాలని డిమాండ్ చేసారు. సుమారు 30 ప్రశ్నిలు సందించారు. గతంలో టీడీపీ విద్యా వ్యవస్థ బలోపేతానికి అమలు చేసిన దాదాపు 12 పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేశారని తెలిపారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలను పేర్లు మర్చి తానేది గొప్పగా చేస్తున్నట్లు గోరంత ఇచ్చి కొండంత ప్రచారం చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. జగన్‌రెడ్డి ఏ స్కీమ్ పెట్టినా అది కేవలం స్కాం కోసమే అన్నది జగన్‌మెరిగిన సత్యం అని అన్నారు. అసలు విద్యాశాఖ మంత్రికి మద్యం మీద ఉన్న పట్టు విద్యారంగంపై లేదని అందుకే రాష్ట్రం ప్రథమ స్థాయిలో ఉండాల్సిన విద్యా వ్యవస్థను ప్రథమ స్థానానికి పడిపోయిందని ఆయన ఎద్దేవా చేసారు.

## పట్టణ ప్రగతి యూనిట్ కంప్యూటర్ ఎంబ్రాయిడరీ కేంద్రం షాప్ ఓపినింగ్

### -ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు



విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 51వ వార్డు రాజీవ్ నగర్లో జీవీఎంసీ మెపామ్ ద్వారా తాటిపూడి రత్నం వచ్చిన పట్టణ ప్రగతి యూనిట్ కంప్యూటర్ ఎం బ్రాయిడరీ కేంద్ర షాప్ ఓపినింగ్ కార్యక్రమంలో 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకట రమణ తో కలిసి పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్రనెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఈకార్యక్రమంలో ఏపిడి పద్మావతి, కృష్ణారావు మాస్టర పైడి శ్యామ్, గణేష్ పాల్గొన్నారు.

## బిఎస్‌డిపి దక్షిణ నియోజకవర్గ అభ్యర్థిగా బోకము నాగేశ్వరరావు

జగదాంబ, జనవరి 24, ప్రభాతవార్త



భారత్ సమాజ్ డెవలప్ పార్టీసౌత్ సెంబ్లీ నియెజకవర్గ అభ్యర్థిగా బోకము, నాగేశ్వరరావుని భార్ సమాజ్‌డెవలప్ పార్టీ పోలిట్‌బ్యూర సమావేశంలో నిర్ణయించామని పార్టీ వ్యవసాపకుడు చింతాడ సూర్యం ప్రకటించారు. బుధ వారం పార్టీకార్యాలంలో జరిగిన కార్యక్ర మంలో ఆయన బోకుమునాగేశ్వరరావుకు కండువా వేసి పార్టీలోనికిఆహ్వానించారు. ఈ సందర్భంగా చింతాడ సూర్యం మాట్లాడుతూ మంచిఅఉభవజుఞలు, నియర్‌కార్యకర్తలు, నియర్‌నాయకుల నాగేశ్వరరాు అనేటటువంటి వ్యక్తిఅని, అనేక ఉద్యమాల బాటలో, జకీయ పారీటలో గతంలో ఎమ్మెలే అభ్యర్తిగా కూడాపోటీచేసారని, అటువంటివ్యక్తి భారత్ సమాజ్ డెవలప్ పార్టీ సౌత్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెస్టు మ్యాచ్‌కు ఆహ్వానం ..

### సుముఖత వ్యక్తం చేసిన బీసీసీఐ కార్యదర్శి జైషా

### -ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి వెల్లడి

విశాఖసిటీ, జనవరి 24 ప్రభాతవార్త



వైజాగ్ లో ఫిబ్రవరి 2వ తేదీ నుంచి భారత్ – ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగనున్న టెస్టు మ్యాచ్‌కు బీసీసీ ఐ కార్యదర్శి జై షా హాజరయ్యేందుకు సుముఖత వ్యతం చేసినట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌లో మంగళవారం రాత్రి నిర్వహించిన బీసీసీఐ వార్షిక అవార్డ్స్ నమన్ వేడుకకు అధ్యక్షుడు రోజర్‌బీన్ని , కార్యదర్శి జైషా లతో పాటు పలువురికి తిరుమల తిరుపతి దేవస్థానం నంచి శ్రీ వేంకటేశ్వర స్వామి విగ్రహాలు, ఇతర సావనీర్‌లు, ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆంధ్రలో నిర్వహిస్తున్న క్రికెట్ కార్యకలాపాలు అభివృద్ధి చర్చించినట్లు తెలిపారు. టెస్టు మ్యాచ్‌కు ఆహ్వానించగా బీసీసీఐ కార్యదర్శి జైషా సుముఖత వ్యక్తం చేసినట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్‌గోపినాథ్‌రెడ్డి వెల్లడించారు. అవార్డుల ప్రధానోత్సవం సందర్భంగా భారత జట్టులో బాగమైన ఎ.ఎస్ భరత్‌ని కూడా కలిసినట్లు తెలిపారు.

## ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం

అల్లిపురం, జనవరి 24, ప్రభాతవార్త

ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ తన కొత్త శాఖను ఆంధ్రప్రదేశ్లో ని రాజమండ్రి లో బుధవారం ప్రారంభించినట్లు ప్రకటించింది. డిజిటల్ బ్యాంకింగ్ ప్రాధాన్యతననిస్తూ ఆదాయ మార్గాలను వైవిధ్యపరిచేటప్పుడు విభిన్నమైన , స్థిరమైన కస్టమర్ బేస్ను నిర్మించడం బ్యాంక్ లక్ష్యం అని ఆ బ్యాంకు ప్రతినిధి చెప్పారు. ఉజ్జీవన్ ఎస్ ఎఫ్ బీ దాని విస్తృతమైన బ్రాంచ్ డిజిటల్ నెట వర్క్, ద్వారా యాక్సెస్ చేయగల ఆకర్షణీయమైన వడ్డీ రేట్లతో టర్మ్ డిపాజిట్లను అందజేస్తుందన్నారు. రెగ్యులర్ ఎన్ ఆర్ ఇ ఎన్ ఆర్ ఓ కస్టమర్లకు 8.25 శాతం సీనియర్ సిజిజన్లకు 8.75 శాతం 12 నెలల 80వారాల (560)రోజులు కాలవ్యవధికి వర్తించే అత్యంత సరసమైన ఫిక్స్డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను బ్యాంక్ అందిస్తుందన్నారు. నాన్ కాల్ చేయదగిన ప్లాటినా ఎఫ్ డి ఆదే కాలవ్యవధికి 8.45 శాతం వద్ద అందుబాటులో ఉందని ఉజ్జీవన్ ఎస్ ఎఫ్ బి మాక్సిమా ప్రివిలేజ్ సేవింగ్స్ ఖాతాతో సమా అనేక రకాల పొదుపు ఖాతాలను అందిస్తుందని తెలిపారు.

## రిపబ్లికే డే జరుపుకుంటున్న క్రోమా

విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త

భారతదేశ గనతంత్ర దినోత్సవం పురస్కరించుకుని టా టా గ్రూప్ నుంచి భారతదేశపు మొట్టమొదటి విశ్వసనీయమైన ఓమి న్ ఛానల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్ అయిన క్రోమా దాని అత్యంత సరసమైన ఆకర్షణీయమైన రిపబ్లిక్ డే సేల్ ను సగర్వంగా ప్రకటించింది. జనవరి 20నుంచి జనవరి 28, 2024 వరకు జరిగే ఈ వారం రోజుల అమ్మకాలు క్రోమా యొక్క విస్తృత స్థాయి ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లను సరసమైన ధరలో అందించాలనే దాని నిబద్ధతను వెల్లడి చేస్తుంది. టీవీలు రిఫ్రిజిరేటర్లు, ఏసీలు, వాషింగ్ మెషీన్, మొబైల్ ఫోన్‌లు ల్యాప్ టాప్‌లు గీజర్, మైక్రో ఓవెన్ ఎయిర్‌ఫ్రైయర్, మిక్సర్ గ్రౌండర్లు క్రోమా బ్రాండెడ్ ఉత్పత్తులు యాపిల్ వంటి ఇతర ప్రముఖ బ్రాండ్‌ల నుంచి ఫిలిప్స్ ఎల్ జి శాంసంగ, రెడీమి, డైకిన్, ఫాబెర్, ఐఎఫ్ బి మొదలైన వాటిపై మరిన్ని అద్భుతమైన డీల్‌లు, ఆఫర్‌లను క్రోమా అందిస్తుంది. రూ. 999తో ప్రారంభమయ్యే ఈఎంఐతో కొనుగోళ్లను మరింత సరసమైనదిగా చేయండి ఏదైనా పాత ఎలక్ట్రానిక్స్‌ని మార్చుకోండి రూ 5వేల వరకు ప్రయోజనాలను పొందండి ఎంచుకున్న బ్యాంక్ ఆఫర్ లపై అదనంగా 10శాతం తగ్గింపుగా పొందండి, క్రోమా యొక్క టాప్ బ్రాండ్ ఎలక్ట్రానిక్స్ ఎంపిక ప్రతి ఒక్కరికీ ఖచ్చితంగా ఉంటుంది.

## క్రీడల్లో యువత అంతర్జాతీయంగా రాణించాలి

### -ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు





విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త

క్రీడల్లో యువత అంతర్జాతీయంగా రాణించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా స్పోర్ట్స్ టోర్నమెంట్ ను ప్రారంబించారని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. ఈమేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధి కైలాసపురం డిఎల్‌బి గ్రౌండ్స్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా స్పోర్ట్స్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ను బుధవారం కె కె రాజు ప్రారంభించారు. అనంతరం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ గ్రామస్థాయి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అంతర్జాతీయంగా క్రీడాకారులకు అంతర్జాతీయంగా క్రీడల్లో పాల్గొనే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చర్యలు చేపట్టారని అలాగే క్రీడల్లో ప్రతిభ కనబరిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అఖిల , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరావు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిఈ భరణి, కార్పొరేటర్లు కె అనిల్ కుమార్, రాజు పి ఉషశ్రీ, రెయ్యి వెంకటరమణ, సేనపతి అప్పారావు, నీలి రవి, బులుసు జగదీష్, పేడాడ రమణికుమారి, ఆళ్ల శివగణేష్, శైలేష్, వసంతల అప్పారావు, పైడి శ్రీను, సంతోష్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## కెజిహెచ్‌లో మెగా స్పోర్ట్స్ కార్నివాల్ పోస్టర్ ఆవిష్కరణ

జగదాంబ, జనవరి 24,ప్రభాతవార్త




కెజిహెచ్‌లో మెగా స్పోర్ట్స్ కార్నివాల్ నిర్వహణకోసం సూపరిం టెండెంట్ డాక్టర్ పి.అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డా.బుచ్చిరాజు సంయుక్త నిర్ణయం మేరకు సెంటినరీ సెలబ్రెషన్స్ ఎఎంసి/కెజిహెచ్ వందసంవత్సరాల ఉత్సవాలను పురస్కరించుకుని ఉదోయగులందరికోసం ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రివైఎస్ జగన్మోహనరెడ్డి ఆలోచన నుండి ఉద్భవించిన 'ఆడుదాం ఆంజుధ' క్రీడోత్సవాలను స్పూరితగా ఉత్తేజితమైన ఉద్యోగులు మోస్పోర్ట్స్ నిర్వహించాలని కోరడంతో కెజిహెచ్‌కి పరిమితమైన (రిపబ్లిక్‌డేని ఉద్దేశించి ఆటల పోటీలను ఆంధ్ర మెడికల్ కాలేజీ, నునబంధ ఆసుపత్రులో ని ఉద్యోగులందరు డాక్టర్ల నుండి క్రిందిస్థాయి ఉద్యోగుల కసం ఆటల పోటీల్లో భాగస్వాములు అయేయవిధంగా మెగాస్పోర్ట్స్ కార్నివాల్‌కోసం ప్రణాళికలనుసిద్దంచేసికలెక్టర్‌కు తెలియచేసారు. ఈ సందర్భంగా ఆటల పోటీలుకు సంబంధించి పోస్టర్‌నుజాయింట్ కలెక్టర్ విశ్వనాథ్ సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జాయింట్‌కలెక్టర్ విశ్వనాథన్, డిసిఎస్‌ఆర్‌ఎమ్‌ఒ డా.లక్ష్మితులసి తదితరులు పాల్గొన్నారు.

## సింగపూర్ రోడ్డు కూడలి మధ్య కొత్తగా వేసిన 3వ లైను ఆర్ఎస్ తనిఖీ

విశాఖసిటీ, జనవరి 24 ప్రభాతవార్త

బ్రిజేష్‌కుమార్ మిశ్రా రైల్వే సేఫ్టీ కమిషనర్, సౌత్ ఈస్టర్న్ సర్కిల్, సింగపూర్‌రోడ్డు కూడలి మధ్య కొత్తగా నిర్మించిన 3వ లేను క్షుణంగా పరిశీలించారు రాయగడ స్టేషన్లు 9.225 కిలోమీటర్ల పొడవున టిట్లాగడ్ విజయనగరం 3వ లైను ప్రాజెక్టు ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని వాల్తేరు డివిజన్‌లో సౌరభ్ ప్రసాద్ డీఆర్ఎం. ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్‌విఎన్‌ఎల్ సరోజ్‌కుమార్ మహాపాత్రో , డిప్యూటీ సిఆర్‌ఎస్ సుబుద్ధి తదితరులతో కలసి పరిశీలించారు.

## ఐకెఎస్ హెల్త్ సంస్థతో గీతం ఎంఓయు



విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త

ఆరోగ్య సేవా రంగంలో పేరు పొందిన అమెరికాకు చెందిన ఐకెఎస్ హెల్త్ కేర్ సంస్థ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో బుధవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దపట్టం సమక్షంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ , ఐకెఎస్ హెల్త్ కేర్ సంస్థ ఉపాధ్యక్షురాలు డాక్టర్ హర్‌ప్రీత్‌కౌర్ అవగాహన ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. రెండు సంస్థలు మధ్య కుదుర్చుకున్న ఒప్పందంలో మార్గదర్శకం వహించడంతో పాటు అమెరికన్‌వైద్య నిపుణులు సూచినలు, సలహాలు అందిస్తూ వృత్తి నైపుణ్యాలను పెంచడంలో క్రియాశీల పాత్ర పోషిస్తారు. అలాగే సంయుక్త పరిశోధన ప్రాజెక్టులను నిర్వహించడం విశ్వవిద్యాలయంలో పరిశోధకులకు మార్గదర్శకం వహించడం గీతం అధ్యాపకులకు వర్క్‌షాప్‌లు, సదస్సు నిర్వహణలో సహకరించడం నైపుణ్యశిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దపట్టం మాట్లాఉతూ బోధనతో పాటు పరిశోధనలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో రూ. 100కోట్లతో పరిశోధన కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామని తద్వారా శాస్త్ర విజ్ఞానంలో దేశం గర్వించ తగ్గ అత్యున్నత పరిశోధనలను నిర్వహించాలనేది తమ లక్ష్యం అని వెల్లడించారు ఈకార్యక్రమంలో గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ వంశీకిరణ్ సోమయాజుల గీతం దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర సీతారామారాజు డాక్టర్ ఉమాదేవి, ఫిజియోథెరిపి డైరెక్టర్ జి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ

### -85శాతం రహదారి ప్రమాదాలను నివారించగలం -పిఆర్ఎస్ ఐ కార్యక్రమంలో డిటిసి డాక్టర్ రాజారత్నం

విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త



జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా భారత ప్రజా సంబంధాల సంఘం సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక అవగాహన కార యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ డాక్టర్ జి సి రాజారత్నం ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు రహదారి ప్రమాదాలపై అవగాహన కలిగించడం ద్వారా 80శాతం రహదారి ప్రమాదాలను తగ్గించవచ్చునన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఏటా 13.5మిలియన్ల మంది రహదారి ప్రమాదాలలో మరణిస్తుండగా మరో 50 మిలియన్ల మంది క్షతగాత్రులనవుతున్నారని పేర్కొన్నారు. భారతదేశంలో ఏటా 1.68లోల మంది మరణిస్తున్నారని తెలిపారు. 76శాతం ప్రమాదాలకు నిర్లక్ష్యం కారణమని 2శాతం ప్రమాదాలలో మరణిస్తుండగా మరో 50మిలియన్ల మంది క్షతగ్రాతులవుతున్నారని పేర్కొన్నారు. భారతదేశంలో ఏటా 1.68లక్షల మంది మరణిస్తున్నారని తెలిపారు. 76శాతం ప్రమాదాలకు నిర్లక్ష్యం కారణమని 2 శాతం ప్రమాదాలు సెల్ ఫోన్ డ్రైవింగ్ వల్ల జరుగుతున్నాయన్నారు. దేశ జిడిపి లో రహదారి ప్రమాదాల కారణంగా 1.5లోల కోట్ల మేర ఆర్థిక నష్టం కలుగుతోందన్నారు. 2030నాటికి రహదారి ప్రమాదాలను 50 శాతం మేర తగ్గించాలన్న ఐక్యరాజ్యసమితి లక్ష్యాలకు అనుగుణంగా సమాజంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. 2024 సంవత్సరం చివరి నాటికి విశాఖలో వాహనాల పనితీరు తనిఖీ చేయడానికి 16.5కోట్ల రూపాయలతో ఆటోమేషన్ టెస్టింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ శాఖ చైర్మన్ ఎమ్ కె వి ఎల్ నరసింహం దక్షిణ భారత విభాగం ఉపాధ్యక్షుడు యు ఎస్ శర్మ మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడవడం సెల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ చేయడం ప్రస్తుత కాలంలో తీవ్రమైన ప్రమాదాలకు దారితీస్తున్నట్లు పలు అధ్యయనాలలో వెల్లడైందన్నారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా కార్యదర్శి ఎ గోవిందరావు, సంస్థ కార్యకాలపాలను వివరించారు. రహదారి భద్రతపై పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా రూపొందించిన ప్రచార పోస్టర్ లను ఆవిస్కరించారు. రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా పాఠశాలల విద్యార్థులకునిర్వహించిన పోటీలలో విజేతలకు సర్టిఫికేట్లును అంజేశారు. కార్యక్రమానికి పిఆర్ఎస్ఐ కార్యవర్గ సభ్యురాలు మణిమాల సంధానకర్తగా వ్యవహరించారు.



## అయోధ్య రామ మందిరంలో మరో రెండు రాముడి విగ్రహాలు

**అయోధ్య, జనవరి 24:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామ మందిరంలో ప్రతిష్టించిన బాలరాముడి విగ్రహంతో పాటు మరో రెండు విగ్రహాలు కూడా కొలువుదీరనున్నాయి. కర్ణాటకకు చెందిన శిల్పి అరుణ్ యోగిరాజ్ చెక్కిన నల్ల గ్రానైట్ రామ్ లల్లా విగ్రహాన్ని గర్భగుడిలో ప్రతిష్టించారు. అలాగే ఇప్పటి వరకు టెంట్‌లో పూజలందుకున్న అసలైన రాముడి చిన్న విగ్రహాన్ని కూడా గర్భగుడిలో ఉంచారు. కాగా, రామ మందిరంలోని గర్భగుడిలో ప్రతిష్టాపన కోసం మరో రెండు రామ్‌లల్లా విగ్రహాలు కూడా పోటీపడ్డాయి. మరో నల్లరాతి బాలరాముడి విగ్రహాన్ని శిల్పిగణేష్ భట్ చెక్కారు. కర్ణాటకలోని మైసూర్‌లో హెగడదవనా కోటే ప్రాంతంలోని వ్యవసాయ భూమిలో దొరికిన నల్లరాతితో ఈ విగ్రహాన్ని రూపొందించారు. కృష్ణశిల అని పిలిచే నల్లని రాతితో చెక్కిన ఈ రామ్‌లల్లా విగ్రహం కూడా ఎంతో ఆకట్టుకుంటున్నది. మరోవైపు రాజస్థాన్‌కు చెందిన సత్యనారాయణ పాండే తెల్లటి పాలరాతితో మరో రాముడి విగ్రహాన్ని చెక్కారు. పాలరాతి నగలు, దుస్తులుధరించిన రామ్ లల్లా కూడా విల్లు, బాణాన్ని కలిగి ఉన్నాడు. అలాగే విష్ణువు అవతారాలను సూచించే చిన్న శిల్పాలతో ఈ విగ్రహం కూడి ఉంది. గర్భగుడిలో కొలువుతీరని ఈ రెండు రాముడి విగ్రహాలను రామ మందిరంలోని మొదటి, రెండో అంతస్తులో ప్రతిష్టాపన చేస్తామని ఆలయ అధికారులు వెల్లడించారు.

**అయోధ్యలో మరో 13 నూతన ఆలయాలు**

అయోధ్యను ప్రపంచ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందుతున్నాయి. దీనిలో భాగంగా 13 నూతన ఆలయాలను నిర్మించనున్నారు. వీటిలోని ఆరు ఆలయాలు ప్రధాన మందిర సముదాయం లోపల, ఏడు ఆలయాలు వెలుపల నిర్మితం కానున్నాయి. రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కోశాధికారి స్వామి గురుదేశ్ గిరిజీ ఈ ప్రణాళిక గురించి తెలియజేశారు. ప్రధాన ఆలయాన్ని పూర్తి చేసే పనులతో సహా అన్ని ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. ప్రధాన ఆలయంలో మొదటి అంతస్తు వరకు మాత్రమే నిర్మాణం పూర్తయిందని, రెండో అంతస్తు పనులు జరుగుతున్నాయని, అనంతరం శిఖరం, మధ్య గోపురం పనులు జరగాల్సి ఉందని గిరిజీ వివరించారు. రాముని కుటుంబానికి చెందిన అయిదు ప్రధాన ఆలయాల పనులు కొనసాగుతున్నాయని, రాముడు స్వయంగా విష్ణువు అవతారం అయినందున గణపతి, శివుడు, సూర్యదేవుడు, జగదంబ ఆలయాలు కూడా నిర్మితం కానున్నాయని తెలిపారు. ప్రధాన ఆలయానికి నలుమూలల్లో ఈ ఆలయాలు ఉండనున్నాయి. హనుమంతునికి ప్రత్యేక ఆలయం కూడా నిర్మితం కానుంది. ఇప్పటికే ఈ ఆలయాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. సీతా రసోయి సమీపంలో అన్నపూర్ణ దేవి ఆలయం నిర్మితం కానుంది. ఆలయ సముదాయం వెలుపల వాల్మీకి, వశిష్ట, విశ్వామిత్ర, శబరి తదితర ఆలయాలు నిర్మించనున్నారు.

## పిఎం కిసాన్, ఆయుష్మాన్ భారత్ పథకాల్లో కీలక మార్పులు!

### 2024-2025 మధ్యంతర బడ్జెట్‌లో వరాల జల్లు




**న్యూఢిల్లీ, జనవరి 24:** దేశంలో సార్వత్రిక ఎన్నికలు ఏప్రిల్‌లో జరిగే అవకాశం ఉంది. దీంతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1, 2024న ఆరవ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే ఇది ఎన్నికల సంవత్సరం కాబట్టి మధ్యంతర బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం కొత్త మంత్రివర్గ ఏర్పాటు అయిన తరువాత పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెడతారు. అయితే ఎన్నికల సమయం కావడంతో .. మధ్యంతర బడ్జెట్‌లో కీలక ప్రకటనలు,నిర్ణయాలు ఉండే అవకాశం ఉందని సమాచారం అందుతోంది. వాస్తవానికి .. మధ్యంతర ప్రకటనలో కీలక ప్రకటనలు ఏవీ ఉండ బోవని గతంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అయినప్పటికీ ..ఎన్నికల సీజన్ కావడంతో తప్పకుండా కీలక ప్రకటనలు వచ్చే ఛాన్సు ఉందని అంచనా వేస్తున్నారు. అనధికార సమాచారం ప్రకారం పలు పథకాల్లో మార్పులు చేసే అవకాశం ఉందన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం.. ప్రధాని జన్ ఆరోగ్యయోజన కింద ప్రజలకు అందిస్తున్న హెల్త్ కవరేజీ ప్రస్తుతం 5 లక్షల నుంచి 10లక్షలు చేసే ప్రతిపాదనపై కేంద్రం కసరత్తు చేస్తుందని వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించి ఫిబ్రవరి 1న ప్రకటన వెలువడే అవకాశం ఉంది. కేన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు చికిత్సకు పెంచిన మొత్తం సపోర్టుగా ఉంటుందని కేంద్రం భావిస్తోంది. రూ.12,076 కోట్లు అదనంగా కేటాయించే అవకాశం ఉందంటున్నారు. ఉపాధి హామీ పథకం.. దీనికోసం కేంద్ర కేటాయింపులు 47 శాతం పెంచి ప్రస్తుతం ఉన్న రూ.60,000కోట్ల నుంచి రూ.8,000కోట్లకు పెంచే అవకాశం ఉందని, దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం కింద అధిక పని కల్పించే లక్ష్యంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరో పథకం ప్రధానమంత్రి కిసాన్ యోజనా.. ఈ యోజన కింద ఒక్కోరైతుకు సంవత్సరానికి 6,000 చొప్పున ఇస్తుండగా.. ఇప్పుడు దానిని రూ.8,000కి పెంచాలని భావిస్తోంది కేంద్ర ప్రభుత్వం. అయితే దీని గురించి తుది నిర్ణయం తీసుకోలేదని సమాచారం. 16విడుద నిధులను ఫిబ్రవకి గానీ, మార్చిలో గాని విడుదల చేసే అవకాశం ఉంది. రాబోయే బడ్జెట్‌లో ఫాస్టర్ అడాప్షన్ అండ్ మాన్యఫాక్చరంగ్ ఆఫ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ పథకం మూడవ దశ ప్రారంభించే అవకాశం ఉందని సమాచారం. దీనికి దాదాపు 12,500కోట్లు కేటాయించే అవకాశం ఉంది.

## ముగిసిన ఆడుదాం- ఆంధ్రా నియోజకవర్గ స్థాయి పోటీలు

నక్కపల్లి, జనవరి24, ప్రభాతవార్త



ప్రతిష్టాత్మంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామ, మండలస్థాయిలో వివిధ క్రీడలలో పాల్గొని నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికయిన క్రీడాకారులకు ఉత్సాహంగా నిర్వహిస్తున్న ఆడుదాం- ఆంధ్రా నియోజకవర్గ స్థాయి బాలుర విభాగం పోటీలు బుధవారం ఘనంగా ముగిసాయి. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వివిధ జట్లను నియోజకవర్గ స్థాయి సమన్వయకర్త రాజాం శాసనసభ్యులు కంబాలజోగులు, రాష్ట్ర వైసిపి నాయకులు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణులు చేతుల మీదుగా ఎస్ రాయవరం మండలం తిమ్మాపురం వద్ద జరిగిన నియోజకవర్గ స్థాయి పోటీలను ప్రారంభించారు అనంతరం గెలుపొందిన విజేతలను అభినందించారు. వాలీబాల్ విన్నర్స్ విభాగంలో కోటవురట్ల,ఖోఖో ఎస్.రాయవరం, కబడ్డీ నక్కపల్లి, క్రికెట్ పాయకరావుపేట,, బ్యాడ్మింటన్ పాయకరావుపేట జట్లు ప్రథమస్థానాలను కైవసం చేసుకున్నారు. ద్వితీయ స్థానాలను వాలీబాల్ విభాగంలో పాయకరావుపేట, ఖోఖో పాయకరావుపేట, కబడ్డీ కోటవురట్ల, క్రికెట్ నక్కపల్లి, బ్యాడ్మింటన్ కోట ఉరట్ల విభాగాలు కైవసంచేసుకున్నాయి. ఈ సందర్భంగా విజేతలను అభినందిస్తూ నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు, స్థానిక నాయకులు వీసం రామకృష్ణ లు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందని అన్నారు. విజేతలు జిల్లా, రాష్ట్రస్థాయిలో కూడా రాణించి నియోజకవర్గానికి మంచిపేరు తీసుకుని రావాలని ఆకాంక్ష ను వ్యక్తం చేశారు. జీవనశైలిని ప్రోత్సహించడం, ప్రతిభను గుర్తించడం,జాతీయ అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా తీర్చిదిద్దడమే జగనన్న ఆశయమని వారు పేర్కొన్నారు. యువతీయువకులలో క్రీడాస్ఫూర్తిన పెంపొందించడమే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం మండల జిల్లా రాష్ట్ర స్థాయిలలో నిర్వహించడం ఒక శుభ పరిణామంగా వారు అభివర్ణించారు. గురువారం నుండి బాలికల విభాగం ఫైనల్స్ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మహేష్, విక్కాలరామారావు, ఎంఈఓ నరేష్, మూర్తి స్థానికహైస్కూల్ పి.డి.షేక్ బీబీ, నియోజకవర్గ స్థాయిలో వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన ప్రజా వైద్యులు : జాగు గణేష్



నక్కపల్లి, జనవరి 24, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం నక్కపల్లి పట్టణంలో జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న చేనేత కాలనీలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడుతున్న విశ్వేశ్వర ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా వీవర్స్ కాలనీకి చెందిన ప్రజా వైద్యులు జాగు గణేష్ దంపతులు రూ.1,35,000 ఆలయ కమిటీ వారికి బుధవారం ఆలయ గర్భగుడి, భక్త మార్కండేయ రాతి విగ్రహం, సరస్వతీ దేవి విగ్రహాలకు గాను అందజేశారు. ఆ కుటుంబాన్ని ఆలయ చైర్మన్ ఐబ్రి, మామిడి వరహాలబాబు, మహేష్, త్రిమూర్తులు, వెంకటరమణ, రాజాబాబు తదితరులు అభినందించారు.

## షర్మిల సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు..



నక్కపల్లి, జనవరి 24, ప్రభాతవార్త

అనకాపల్లిలో జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి విచ్చేసిన పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మకు మద్దతుగా పాయక రావు పేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివెళ్లారు. పిసిసి ప్రధాన కార్య దర్శి జగతా శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు మేడేటి శంకర్ నాయకత్వంలో నియోజకవర్గ నాయకులు మారుతి చక్రవర్తి నాయకత్వంలో తరలి వెళ్లారు కాంగ్రెస్ పార్టీ వర్ధిల్లాలంటూ షర్మిలమ్మ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. మండల పార్టీ అధ్యక్షులు ప్రగడ చక్రి, జిల్లా పార్టీ కార్యదర్శి చింతకాయల సింహాద్రితోపాటు నీలి అశోక్, గణేష్, దేశెట్టి తదితరులు ఉన్నారు.స

## షర్మిలమ్మ సభకు తరలి వెళ్లిన కార్యకర్తలు



నక్కపల్లి, జనవరి 24, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కేంద్రంలో జరిగే పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ సభకు నక్కపల్లి ఎస్.రాయవరం, కోటవురట్ల, మండలాల నుంచి కార్యకర్తలు తరలివెళ్లారు. మండలంలోని దేవవరం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన బుర్తి యేసు నాయకత్వంలో ప్రసాదు సత్య నారాయణ, గోవిందు, బంగారి తదితరులు కార్యకర్తలతో కలిసి వెళ్లారు. షర్మిలమ్మ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు.

## పోలింగ్ బూత్‌లు పరిశీలన : మండల విద్యాశాఖాధికారి కె.నరేష్

నక్కపల్లి, జనవరి 24, ప్రభాతవార్త



జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు బుధవారం మండలంలో పలు పాఠశాలలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ పరిశీలించారు. తాజాగా బుధవారం మండలంలో పెదబోడు గల్లం హైస్కూలును పరిశీలించి హెచ్.ఎం.సత్య నారాయణ కు సూచనలను అందజేశారు. విద్యుత్, సదుపాయం, పోలింగ్ బూత్ వద్ద ర్యాంప్ సౌకర్యం, చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలింగ్ బూత్‌ల వద్ద అన్ని సదుపాయాలు ఏర్పాటుచేశారో లేదో ప్రధానోపాధ్యాయులు పరిశీలించి ఏవైనా లోపాలుంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయన వెంట సి.ఆర్.పి. డి.అప్పారావు ఉన్నారు.

## జనసేన పార్టీ రాజయ్యపేట గ్రామ శాఖ అధ్యక్షులుగా పిక్కి కోదండరావు (బుజ్జి) నియామకం...

నక్కపల్లి, జనవరి 25, ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట గ్రామ శాఖ అధ్య క్షుడిగా పిక్కి కోదండరావు (బుజ్జి)ను నియమి స్తున్నట్లు ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు బుధవారం ప్రకటించారు. ఈ నియామకపు పత్రాన్ని మండల పార్టీ అధ్య క్షులు వేలా సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామంలో సమావేశం ఏర్పాటుచేసి కోదండరావు (బుజ్జి)కి అందజేశారు. కోదండరావు ఎన్నిక పట్ల జనసేన నాయ కులు సైనికులు అభినందించారు. పార్టీ కొరకు సమర్థవంతంగా పనిచేసే పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లానని బుజ్జి చెప్పారు. అనంతరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ ఉపాధ్యక్షులుగా వాసుపల్లి నూకరాజు, కార్యదర్శిగా గోసాల అంజి, సహాయ కార్యదర్శిగా పిక్కి దేవరాజు, కోశాధికారిగా బొండలపు అప్పలరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కొద్ది రోజుల్లో పేటలో పర్యటిస్తా: షర్మిలమ్మ

నక్కపల్లి, జనవరి 24 ప్రభాతవార్త



రాష్ట్రంలో ఉన్న వెనుకబడిన నియోజకవర్గాల్లో పాయకరావుపేటతో పాటు అన్ని నియోజకవర్గాల్లో కొద్ది రోజుల్లో పర్యటిస్తానని పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ చెప్పారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన పీసీసీ అధ్యక్షురాలు షర్మిలమ్మను జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మేడేటి శంకర్ నాయకత్వంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి జగతా శ్రీను, మండల నాయకులు ఉమ్మిడి గోవిందు, బైరెడ్డి మాణిక్యాలరావులతోపాటు పలువురు పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి విషయంలో వెనుకబడిన ప్రజల పరిస్థితులను అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతున్న తీరుపట్ల వినతిపత్రం అందజేసి తెలియజేశారు. పరిస్థితిని తెలుసుకుంటానని త్వరలో ఆమె కొద్ది రోజుల్లో వెనుకబడిన మత్స్యకారులు యాదవులు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారిని బీసీ వర్గాలకు చెందిన వారిని కలుస్తానని అన్నారని శంకర్ చెప్పారు.

## కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి మురళీధరన్‌కి ఘన స్వాగతం

గాజువాక,జనవరి 24,ప్రభాతవార్త



కేంద్ర విదేశాంగ శాఖ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, రాష్ట్ర ఇంచార్జ్ మురళీధరన్‌కి విశాఖ విమానాశ్రయంలో బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసన సభ్యులు విష్ణుకుమార్ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథరాజు, జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి, గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ దాడి పురుషోత్తమ నాయుడు, (రమేష్), జిల్లా కార్యదర్శి మంజుల, సీనియర్ నాయకులు శ్యామ్, కో-కన్వీనర్ సోంబాబు, గుబారు శంకరరావు, నాగేశ్వరరావు తదితరులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ, అనకాపల్లి జిల్లాలలో ప్రధాని మోడీ వికసిత భారత్ సంకల్పయాత్ర, అనకాపల్లి కార్యకర్తలు బూత్ అధ్యక్షుల సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి మురళీధరన్ పాల్గొని సాయంత్రం తిరిగి ఢిల్లీ వెళ్లారని తెలిపారు.

## ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి కలిసిన వీసం...

నక్కపల్లి, జనవరి 24, ప్రభాతవార్త



శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణిని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ విశాఖపట్నంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నక్కపల్లి మండలానికి సంబంధించిన పలు విషయాలు ఆమె దృష్టికి తీసుకువెళ్లారు.

## మోతుగూడెంలో 80 కేజీల గంజాయి పట్టివేత



మోతుగూడెం, జనవరి 24, ప్రభాతవార్త

చింతూరు సర్కిల్ మోతుగూడెం పోలీసుస్టేషన్ ఎదురుగా వున్న చెక్ పోస్ట్ వద్ద బుధవారం రానున్న ఎన్నికల నేపథ్యంలో వాహనాలను తనిఖీ నిర్వహిస్తుండగా అక్రమంగా 80 కేజీల గంజాయిని తరలిస్తున్న వారిని ఎస్సై గోపాలరావు తన సిబ్బందితో పట్టుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారంగా స్విఫ్ట్ కారు, షిఫ్ట్ కార్లలో ఒడిస్సా రాష్ట్రం గుర్రాలగూడ నుండి తెలంగాణా రాష్ట్రంలో హైదరాబాద్‌కు తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. మెదక్ పట్టణానికి చెందిన సయ్యద్ మహమ్మద్ గంజాయిని తరలిస్తుండగా పట్టుబడ్డారన్నారు. మరో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయవలసి వుందన్నారు. దీని విలువ సుమారు 4 లక్షల వరకు ఉంటుందన్నారు కార్లును సీజ్ చేశామని నిందితుడును రంపచోడవరం కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు.

## మూలపేటలో ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేస్తున్న బొద్దేడ చెల్లయ్యనాయుడు

మునగపాక, జనవరి 24, ప్రభాతవార్త



మండలంలో మూలపేట గ్రామంలోముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ కార్డులను బుధవారం యలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొద్దేడ చెల్లయ్య నాయుడు చేతుల మీదుగా గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రమణి, గృహసారథులు బొద్దేడ లెనిన్, మొల్లేటి నూకరాజు, శరగడం బుజ్జి, కనిశెట్టి ఉమా, గ్రామ వాలంటీర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## డ్రైవర్లందరూ ఆరోగ్యంగా ఉండాలి



మాధవధార, జనవరి 24, ప్రభాతవార్త

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా నేవల్ డాక్‌యార్డ్ వద్ద గల విశాఖపట్నం లారీ ఆపరేటర్ల వెల్ఫేర్ అసోసియేషన్‌లో లారీ డ్రైవర్లకు అవగాహన సదస్సు, మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.టి.సి. రాజరత్నం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డిటి.సి. రాజారత్నం మాట్లాడుతూ రహదారి ప్రమాదాలలో ద్విచక్రవాహనాలు మొదట స్థానంలోను, లారీలు రెండవ స్థానంలోను, ఆటోలు మూడవ స్థానంలోను ఉన్నాయని ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. లారీ డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుట వలన, అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని నివారించేందుకు డ్రైవర్లకు క్రమశిక్షణ, ఆరోగ్యాని పెంపొందించేందుకు వాహన యజమానులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎప్పటికపుడు డ్రైవర్లకు కంటి పరీక్షలు, బి.పి, మధుమేహం, మొదలగు పరీక్షలు జరిపేటట్లు యజమానులు చర్యలు తీసుకోవాఅని వాహనాలు పూర్తి స్థాయిలో కండీషన్‌లో ఉంచడమేకాకుండా రిఫ్లిక్టివ్ టేప్స్, సిగ్నల్ లైట్లు సరిగ్గా ఉండేలా చూసుకోవాలని గుడ్ సమారిటన్ గైడ్‌లైన్స్ పాటించమని తెలిపారు. పరిమితికి మించి ఎక్కువ సమయం డ్రైవింగు చేయడం వలన డ్రైవర్లకు సరియైన సమయంలో నిద్ర, ఆహారము లభించడం లేదు. దీనివలన తీవ్ర అలసటకు లోనై ప్రమాదాలకు గురి అవుతున్నారు. నేషనల్ పర్మిట్ లారీలలో ఖచ్చితంగా రెండవ డ్రైవర్‌ను నియమించాలని లారీ యజమానులను కోరారు. ఆర్.టి.ఓ ఆర్.సి.ఎద్. శ్రీనివాస్, ఏసిపి రాజీవ్‌కుమార్, సిఐ షణ్ముఖరావు, ఎస్ఐ అప్పారావు, మోటారు వాహనాల తనిఖీదారులు ఎం.బుచ్చిరాజు, గణేష్ రెడ్డి, విశాఖపట్నం లారీ ఆపరేటర్ల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బాపిరాజు, కార్యదర్శి అర్జునరావు, కోశాధికారి పి.లక్ష్మి నారాయణ, వ్యవస్థాపక సభ్యులు నాగేశ్వరరావు, లారీ డ్రైవర్లు, యజమానులు మొదలగు వారు పాల్గొన్నారు.

## అనితమ్మ పల్లె పలకరింపుకు విశేష స్పందన...

### అడుగున మహిళలు నీరాజనాలు -చిన్నదొడ్డుగల్లులో అనితకు ఘన స్వాగతం...





నక్కపల్లి, జనవరి 24, ప్రభాతవార్త

మీ ఆడపడుచుగా మీ గ్రామానికి వస్తున్నాను.. మీ అందరి ఆశీస్సులు కావాలంటూ.. పల్లె పలకరింపు కార్యక్రమంలో భాగంగా టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత కు మండలంలోని చిన్నదొడ్డిగళ్ళు గ్రామంలో మహిళలు నీరాజనాలు పలుకుతూ మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో పార్టీ మండల నాయకులు, మాజీ సర్పంచ్ వెలగా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు ఎదురు వెళ్లి రా తల్లి అంటూ పలకరిస్తూ వృద్ధులు మహిళలు యువకులు స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లిన అనితమ్మకు అనేకమైన సమస్యలను దృష్టికి తీసుకురావడంతో పాటు నీకు మా ఆశీస్సులు ఉంటాయంటూ త్వరలో మళ్లీ మా ముందుకు మా నాయకురాలుగా వస్తా అంటూ ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో అనితమ్మ మాట్లాడుతూ చిన్న దొడ్డిగల్లు గ్రామం ఎప్పుడు టిడిపికి అండగా ఉండేదని అదే పరిస్థితి 2024 ఎన్నికల్లో తీసుకురావాలని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ను మనందరం చూడాలి అంటూ చెప్పారు. ప్రతి ఒక్కరూ చంద్రబాబుకు ఆశీస్సులు ఇవ్వాలని ఇప్పటికే చంద్రబాబు నాయుడు కోసం రాష్ట్రమంతా ఎదురుచూస్తుందని ఎప్పుడెప్పుడూ అంటూ ప్రతి ఒక్కరూ చూస్తున్నారని అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో పేద ప్రజలకు అన్యాయం చేసిందని ప్రజా పథకాల పేరుతో ప్రజలను పూర్తిగా దోపిడీ చేశారని ఈ రాష్ట్రాన్ని అప్పులు మాయం చేశారని విమర్శించారు. రానున్న కాలంలో ఈ రాష్ట్రం బాగుపడాలంటే టిడిపి జనసేన కలయికతో ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటి నుంచి చైతన్యవంతులై చంద్రన్న ముఖ్యమంత్రి చేసేందుకు నడుము కట్టాలని గ్రామస్తులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల పార్టీ నాయకులు వి.వినోద్‌రాజు, కొప్పిశెట్టి బుజ్జి, కొండ్రకాసులు మెరుగు నాగేశ్వరరావు, గింజల శ్రీనివాసరావు, ఆకేటి శాంతి, కొరిమి సూర్య గణేష్ అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, కోసూరి శీను, మీసాల బాబులు, అల్లాడ తాతారావు, సన్యాసిరావు అడ్డూరి లోవరాజు, తుమ్మల వెంకటరమణ, పంపన బోయిన శ్రీను తదితరులు ఉన్నారు.

## జగనన్న ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత

### వాడ్రాపల్లి గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు



మునగపాక, జనవరి 24, ప్రభాతవార్త

జగనన్న ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు అన్నారు. మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో బుధవారం విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఆయన అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో కూడా ముందుండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్ఎస్ఎఫ్ కార్యకర్త రాజేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### ఆపదలో ఉన్న కార్యకర్తలను ఆదుకోవడమే తెదేపా లక్ష్యం : ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు

గూడెంకొత్తవీధి, జనవరి 24, ప్రభాతవార్త



ఆపదలో ఉన్న కార్యకర్తలను ఆదుకోవడమే తమ పార్టీ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు అన్నారు. బుధవారం ఆయన జీకేవీధి మండలంలో పర్యటించి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దింసలపాడు గ్రామానికి చెందిన కొర్ర రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మంచి కార్యకర్తను కోల్పోయామని చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇల్లు కూలిపోయే స్థితిలో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్ కుటుంబానికి 50 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో పార్టీ నాయకులకు ఎమ్మెల్యేలకే భరోసా లేని పరిస్థితి ఏర్పడిందని ఇక కార్యకర్తలకు పట్టించుకునే పరిస్థితి కూడా ఆ పార్టీలో లేదని ఎద్దేవా చేశారు. వైకాపా ప్రభుత్వాన్ని గద్దించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకు ఎటువంటి కష్టమొచ్చిన విధాల ఆదుకుంటుందని ఎవరు అధైర్య పడొద్దని భరోసానిచ్చారు. అందరూ కలిసిమెలిసి పనిచేయాలని పార్టీని మరింత పటిష్టం చేసే దిశగా కృషి చేయాలని కోరారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వినూత్న నాయుడు, పాడేరు మాజీ సర్పంచ్ పిన్నయ్య దొర, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కొర్ర బలరాం, ముక్కలి మహేష్, టిఎన్ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ముక్కలి కళ్యాణి, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు గుంట బుజ్జిబాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు బీసీ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, జనవరి 24, ప్రభాతవార్త

25న గురువారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 3గం.ల వరకు, 11కెవి పెందుర్తి 1, 11కెవి దుర్గానగర్ ఫీడర్, నిర్వహణ, చెట్ల నరికివేత పనినిచేపట్టాలని ప్రతిపాదించబడిందని కావున ఈ కింది ప్రాంతాలైన బీసీ కాలనీ, నల్ల క్వార్, సూర్యానగర్, సాయిదివ్య లేఔట్, కమక్షమ్మ టెంపుల్, ఉప్పర కాలనీ, మెండి బంద ఆంజనేయ స్వామి టెంపుల్ ఏరియా, ఎమ్మార్వో ఆఫీస్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, రెల్లికాలనీ, గాంధీనగర్ నేతాజీనగర్, నారాయణమ్మ కాంప్లెక్స్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ జోన్-3, విశాఖపట్నం తెలిపారు. ఆయన మాట్లాడుతూ 5న గురువారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గంటల వరకు కొమ్మాది సబ్‌స్టేషన్‌నందు గల 11కేవి సేవానగర్ ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం కొమ్మాది జంక్షన్, శ్రీనివాసనగర్, సాయిరాం కాలనీ, జిసిసి లేఔట్, టీచర్స్ లేఔట్, హౌసింగ్ బోర్డు కాలనీ, అమరావతి కాలనీ, సేవానగర్, సాయిరాం కాలనీ మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా వుండదని అలాగే 25న గురువారం ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు, 11 కెవి లక్ష్మినగర్ ఫీడర్, నిర్వహణ, చెట్ల నరికివేత పనిని చేపట్టాలని ప్రతిపాదించబడిందని కావున ఎస్సీ, బీసీ కాలనీ, రిజిస్టార్ ఆఫీస్, లక్ష్మినగర్, కిషోర్ లేఔట్ పీఎఫ్ కాలనీ, చాణిక్య నగర్, చినముషిడివాడ, అగ్రికల్చర్ కాలేజ్, ఏరియా, మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు.



పల్లె పలకరింపు కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిన్న దొడ్డిగళ్ళు గ్రామానికి వచ్చిన టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనితకు ఘనంగా మండల పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి వెంకటేష్, గ్రామ నాయకులు వెలగా శ్రీనివాస్ రావుల నాయకత్వంలో స్వాగతం పలికిన వందలాది మంది మహిళలు ఉన్న దృశ్యం (నక్కపల్లి -ప్రభాతవార్త)

## జీకేవీధిలో ఘనంగా బాలికల దినోత్సవ వేడుకలు

### ఆడబిడ్డలు అన్ని రంగాలలో రాణించాలి : శిశు సంక్షేమశాఖధికారి లక్ష్మీదేవి



గూడెంకొత్తవీధి, జనవరి 24, ప్రభాతవార్త

ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణించాలని అందరికీ ఆదర్శంగా నిలవాలని మండల శిశు సంక్షేమ శాఖధికారి లక్ష్మీదేవి అన్నారు. బుధవారం గిరిజన ఆశ్రమ పాఠశాలలో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలికల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ బాలికల దినోత్సవం వేడుక ప్రాధాన్యత గూర్చి వివరించారు. ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణిస్తూ తమకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించుకోవాలన్నారు. 2015వ సంవత్సరం జనవరి 22వ తేదీన భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన బేటి బచావో బేటి పడావో పథకం గురించి మహిళ సాధికారత ఆడబిడ్డలకు విద్య విధానాలను తెలియజేశారు. బాల్యవివాహాలు అరికట్టే దిశగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆడపిల్లలపై జరుగుతున్న అరాచకాలకు అడ్డుకొని ఇందిరాగాంధీ, కిరణ్ బేడీ, ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమ్మ దేవి వంటి మహా మాతృమూర్తిలను ఆదర్శంగా తీసుకుని ఉన్నతమైన భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలని బాల్యాన్ని భరోసాగా మార్చుకొని దృఢ సంకల్పంతో ధైర్యసహసాలతో ముందుకు సాగాలని దిశా నిర్దేశం చేశారు. పిఓపిఆర్డి పాపారావు, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్యులు, శిశు సంక్షేమ శాఖ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## పేరుకే ఆసరా టిడిపి హయాంలో వడ్డీలేని రుణాలు అందరికి ఇచ్చాం...

### మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు,జనవరి24, ప్రభాతవార్త

డ్వాక్రా మహిళలకు వైసిపి ప్రభుత్వం పూర్తిగా అన్యాయం చేసిందని డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు ఇవ్వడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ విమర్శించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు తన క్యాంప్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు వైసిపి ప్రభుత్వం పూర్తిగా అన్యాయం చేసిందని డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలం అయిందని టిఎస్‌పి రుణాలు ఇవ్వడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అవ్విందని 2019 సంవత్సరములో వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఏ సంఘాలు ఉన్నాయో ఆ డ్వాక్రా గ్రూపులకు మాత్రమే వైఎస్సార్ ఆసరా ఇస్తున్నారన్నారు. అని వైసిపి ప్రభుత్వంలో నాలుగున్నర సంవత్సరములో ఏర్పడిన డ్వాక్రా సంఘాలకు ఎవరికీ ఆసరా ఇవ్వటం లేదని ఈ డ్వాక్రా మహిళా సంఘాలు వైసిపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని టిడిపి హయాంలో పసుపు కుంకుమ పేరుతో రుణాలు అందరికి ఇచ్చామని లోన్‌కోసం జనరల్ స్త్రీ నిధి సమృద్ధి పొదుపు ఒక సంఘం 7200 పడితే ఆ సంఘంలో ఒకరికి మాత్రమే ఇస్తున్నారని అది కూడా 1 రూపాయి వడ్డీకే మాత్రమే నాని జగన్ ప్రభుత్వంపై మహిళలు అగ్రహంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీకి తిలకం దిద్దడానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడానికి డ్వాక్రా మహిళల అశీసులు చంద్రబాబు పైనే ఉందని రాబోయే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వంమే అని టిడిపి అరకు పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అరకు అసెంబ్లీ ఆర్గనైజషన్ సెక్రటరీ కర్ల అచ్చిబాబు, క్లస్టర్ ఇంచార్జి త్రినాథ్, పెదబయలు మహిళ అధ్యక్షురాలు కిముడు మహేశ్వరీ, అరకు అసెంబ్లీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మురళి, ఐటీడీపి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఉబ్బేటి శివ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా అవార్డు

పాడేరు,జనవరి24, ప్రభాతవార్త





జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా ఎన్నికల కమిషన్ రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక చేసింది. బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ కేటగిరి కింద ఉత్తమ ప్రాక్టీసెస్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా అత్యధిక మంది పివిటిజి వ్యక్తులను (18,012) ఓటర్లుగా నమోదు చేయించినందుకు గాను ఎన్నికల కమిషన్ ఈ అవార్డును ప్రకటించింది. అదేవిధంగా జి.మాడుగుల మండలం 25వ నంబర్ పోలింగ్ కేంద్రం బి.ఎల్.ఓ ఉత్తమ బి.ఎల్.ఓ సాయి వెంకట ప్రసాద్ ఎంపికయ్యారు. ఈ నెల 25వ తేదీ గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని విజయవాడ ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డులను అందజేయటం జరుగుతుంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు, బి.ఎల్.ఓ సాయి వెంకట ప్రసాద్‌కు సమాచారం అందించారు.

## బకాయి పడ్డ ఆర్థిక బాకాయిలు వెంటనే విడుదల చేయాలి : యు.టి.ఎఫ్.డిమాండ్

నక్కపల్లి, జనవరి 24, ప్రభాతవార్త



ఉద్యోగులు ఉపాధ్యాయులకు బాకీ ఉన్న బకాయిలను చెల్లించాలని యుటిఎఫ్ విశాఖపట్నం జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో జనవరి 24వ తేదీ సాయంత్రం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టి.ఆర్.అంబేద్కర్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన పిఆర్సి ఇస్తానని, క్రమం తప్పకుండా డిఎలు ఇస్తానని, సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్‌ను అమలు చేస్తానని, అనేక హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలు నెరవేరకపోగా ఈ కాలంలో ఉద్యోగులు దాచుకున్న వేల కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం బాకీ పడింది. ఉద్యోగులకు ఇవ్వాల్సిన సొమ్ములలో పిఆర్సి అరియర్లు 6246 కోట్లుగాను డిఏ బాకీలు 1136 కోట్లు గాను 4884 కోట్లు పిఎఫ్ లోన్లు, ఫైనల్ సెటిల్మెంట్ల బాకీలు 1000 కోట్లు గాను ఫైనల్ సెటిల్మెంట్ల బాకీలు 330 కోట్లుగాను ఇతర బాకీలు 4500 కోట్లు గాను వెరసి మొత్తం 18 వేల 96 కోట్లు ఈ ప్రభుత్వం ఈ రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయులకు బాకీ పడిందన్నారు. గతంలో అనేక పోరాటాలు చేయగా ఆగస్టు 24న జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి వర్గ ఉప సంఘం 2023 సెప్టెంబర్ లోపు పూర్తి బకాయిలు చెలిస్తానని హామీ ఇచ్చారు. కానీ ఆ హామీని నెరవేర్చలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆర్థిక బకాయిలు విడుదల చేయని పక్షంలో జనవరి 31 నుండి ఫిబ్రవరి 3 జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాడానా అప్పారావు, జిల్లా కోశాధికారి కె.రాంబాబు, జిల్లా కార్యదర్శులు రిజ్వాన్, రియాజ్, చిన గదిలి యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.ప్రసాద్, పద్మావతి, జీవీఎంసీ సీనియర్ నాయకులు జనార్ధన్ రావు, గెంజి మహేష్, నీలాద్రి, విజయకుమారి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి...

నక్కపల్లి, జనవరి 24, ప్రభాతవార్త



రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు పద్మనాభం మండలంలో గల రెడ్డిపల్లి గ్రామం, భీమిలి మండలంలో గల పెదనాగమయ్యపాలెంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్స్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లను సందర్శించి, జగనన్న ఆరోగ్య సురక్ష ఫోల్డర్, కేస్ షీట్‌లను పరిశీలించి అక్కడ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ వైద్య శిబిరాల్లో స్పెషలిస్ట్ డాక్టర్ సేవలు, డెంటల్‌తో సహా ప్రజలందరూ వినియోగించు కోవాలని తెలిపారు. స్పెషలిస్ట్ డాక్టర్స్ గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్తోపెడిక్, డెంటల్‌కు సంబంధించి చూస్తారని తెలిపారు. ఈ శిబిరాల్లో ముఖ్యంగా ఉచిత నేత్రవైద్యం, కంటి శుక్లాలను గుర్తించి ఉచితంగా ఆపరేషన్ చేసి కళ్ళద్దాలు ఇస్తారు. కనుక ఈ ప్రాంత ప్రజలందరూ కూడా ఈ జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, రక్త పరీక్షలు, వివిధ రకాలైన పరీక్షలు కూడా చేస్తారని, అనేకరకాల మందులు కూడా ఉచితంగా అంద చేస్తారని తెలిపారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు జూన్ వరకు కొనసాగుతాయని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్శనలో డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, స్థానిక వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## ఆర్థిక బకాయిలన్నీ చెల్లించాలి : యుటిఎఫ్

పాడేరు,జనవరి24,ప్రభాతవార్త



ఆర్థిక బకాయిలన్నీ చెల్లించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా-పాడేరు అంబేద్కర్ సెంటర్ నుండి ఆర్ .టి.సి.కాంప్లెక్స్ వరకు యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసనలు ర్యాలీ నిర్వహించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల జీతభత్యాలు ప్రతి నెల 1న చెల్లించాలని, పిఎఫ్, ఎపిజిఎల్ఐలోన్లు, పార్ట్ ఫైనల్, సరెండర్ లీవులు విడుదల చేయాలని, డిఎ బకాయిలన్నీ చెల్లించాలని దఫాల వారిగా రాష్ట్ర వ్యాప్తంగా తాలూకా కేంద్రాల్లోనూ నిరసనలు చేయడం జరిగింది. కానీ ప్రభుత్వంలో చలనం లేదు అందుకే బుధవారం జిల్లా స్థాయిలో నిరసన చేపట్టడం జరిగింది. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం తో స్నేహ పూర్వక సంబంధాలు కలిగి ఉందని చెబుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఈ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. సెప్టెంబర్ నెలలో ప్రభుత్వం ఉద్యోగ సంఘాల నేతలతో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ 5 నెలలు గడిచినా సమస్యలు పరిష్కారం చేయకుండా మీనా మేషాలు లెక్కిస్తుందని ఇదే వైఖరిని అవలంభిస్తే తగిన గుణపాఠం చెప్పడం తప్పదని జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు అన్నారు. ఈకార్యక్రమానికి జిల్లా సహాధ్యక్షులు సిహెచ్ నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి ఎం.ధర్మారావు పి.దేముడు ఆడిట్ కమిటీ సభ్యులు కె.రఘునాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కళారావు, గంగాధర్, క్రిబాబు, ఎస్.కన్నయ్య, రాజారావు, బాలకృష్ణ, ఆనంద్, సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలికల హక్కులను ప్రతీ విద్యార్థిని తెలుసుకోవాలి : సిడిపిఓ ఎల్.దేవమణి

రాజవొమ్మంగి, జనవరి 24, ప్రభాతవార్త



బాలికల హక్కులను ప్రతీ విద్యార్థిని తెలుసుకోవాలని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి సిడిపిఓ ఎల్.దేవమణి అన్నారు. బుధవారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమపాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు బి.నాగసుశీల అధ్యక్షతన ఐసిడియస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. బేటీ బచావో. బేటీ పడావో అనే నినాదాలుతో ర్యాలీని చేసారు. ఈసందర్భంగా సిడిపిఓ దేవమణి మాట్లాడుతూ పురుషులుతో సమానంగా మహిళలకు హక్కులను కల్పించడం జరిగిందన్నారు. ఆడపిల్లలు ఎదుర్కొనే అసమానతలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు నేరమన్నారు. ఉద్యోగ, ఉపాధి అన్ని రంగాల్లో పురుషులుతో మహిళలకు సమానహక్కులను కల్పించడం జరిగిందని, పట్టుదలతో ప్రతీ విద్యార్థిని చదివి ఉన్నతస్థాయి ఎదగాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బి.నాగసుశీల, వార్డెన్ కె.పద్మావతి, ఐసిడియస్ సూపర్‌వైజర్ అరుణలత, ఉపాధ్యాయులు ఆలీషా, చిన్నికుమారి, శ్రీదేవి, చంద్రావతి, శిరోమణి, 138 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## నేడు జడ్డంగిలో వైఎస్ఆర్ ఆసరా సంబరాలు : ఎమ్మెల్సీ ఎమ్మెల్యే రాక

రాజవొమ్మంగి, జనవరి 24, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం మధ్యాహ్నం వైయస్ఆర్ ఆసరా నాలుగో విడత జరిగే సంబరాల కార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యేనాగులపల్లి ధనలక్ష్మి వస్తున్నారని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. పార్టీప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు అందరూ పాల్గొనాలని రామకృష్ణ కోరుచున్నారు.

## ఉపాధిహామీ వేతనదారుల సంఖ్యను పెంచాలి : ఎంపిడిఓ విజయరంగారావు

రాజవొమ్మంగి, జనవరి 24, ప్రభాతవార్త



ఉపాధిహామీ వేతనదారుల సంఖ్యను పెంచాలని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి యంపిడిఓ విజయరంగారావు ఉపాధిహామీ క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. బుధవారం రాజవొమ్మంగి మండల ఉపాధిహామీ కార్యాలయ మీటింగుహాలులో ఉపాధిహామీ సిబ్బందితో వారాంతపు సమావేశంజరిగింది. ఈసందర్భంగా యంపిడిఓ మాట్లాడుతూ ప్రతీ ఉపాధిహామీ వేతనదారుడు 100 రోజులు పనిని పూర్తి చేసుకోవాలన్నారు. ఆధార్‌కార్డు సీడింగ్ పూర్తి చేయాలన్నారు. ఉపాధిహామీ వేతనాలు సమస్య వలన వేతనదారుల సంఖ్య తగ్గిందని క్షేత్రస్థాయి సిబ్బంది యంపిడిఓ దృష్టికితెచ్చారు. ఇటీవల ఉపాధిహామీ బడ్జెట్ విడుదల అయ్యిందని యంపిడిఓ అన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ విజయరంగారావు, ఏపిఓ సురేష్‌కుమార్, జెఇ శ్రీనివాసరావు, టిఏలు సుబ్బారెడ్డి, లక్ష్మమ్మ, దుర్గాశ్రీను, పెంటన్నదొర, శ్రీనివాస్‌రెడ్డి, లోవకుమారి, రాజబాబు, పీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కులగణన సర్వే వేగంగా పూర్తి అవ్వాలి : ఎంపిడిఓ విజయరంగారావు

రాజవొమ్మంగి, జనవరి 24, ప్రభాతవార్త



కులగణన సర్వేని వలంటీర్లు వేగంగా పూర్తి చేయాలని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి యంపిడిఓ విజయరంగారావు అన్నారు. బుధవారం రాజవొమ్మంగి సచివాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి ఆకుల మల్లేశ్వరరావు అధ్యక్షతన వలంటీర్లుతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా యంపిడిఓ మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ కార్డులు సర్వే పూర్తి చేయాలని సూచించారు. వలంటీర్లు తమ పరిధిలో గల సమస్యలను ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తేవాలన్నారు. అర్హులై ఉండి పథకాలు అందనివారు ఉండకూడదన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ విజయరంగారావు, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు, గ్రేడ్. 5 కార్యదర్శి లోవప్రసాద్, బుజ్జి, వలంటీర్లు పాల్గొన్నారు.

## మండలంలో 165 ఓట్లు తగ్గాయి : తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి

రాజవొమ్మంగి, జనవరి 24, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో కేవలం 165 ఓట్లు తగ్గాయని తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి అన్నారు. గత ఏడాది అక్టోబరు 27 తేదీకి 52 పోలింగ్ కేంద్రాలు పరిధిలో 31, 803 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వారిలో మరణాలు, డబుల్ ఎంట్రీలు, పలు అంశాలపై రాజకీయ పార్టీల నేతలకు సమస్యలను తెలిపామని తహశీల్దారు అన్నారు. వారు సూచించిన అభ్యంతరాల గల పేర్లను కూడా పరిశీలించి తొలగించామన్నారు.జనవరి 22 తేదీనాడు విడుదల అయిన 2024సం. కొత్త ఓటర్ల జాబితా ప్రకారం మండలంలో 31, 638 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ప్రతీ ఓటరు ఓటర్ల జాబితాల్లో చూసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు అల్లు సత్యనారాయణ, త్రినాథ్, వీఆర్వోలు పాల్గొన్నారు..

## ఇంటి ముంగిటలో ప్రపంచశ్రేణి నేత్ర పరీక్షలు

ఆరిలోవ, జనవరి 24, ప్రభాతవార్త



ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల, ప్రపంచ ఆరోగ్య సంస్థ అనుబంధంగా అంధత్వ నివారణకు కట్టుబడి సమగ్రమైన నేత్ర వైద్య సేవలను అందిస్తున్న ఉత్తమ వైద్య సంస్థ, గత సంవత్సరం ఆగస్టు నెలలో వైద్యశాలలో నివారణకు అవకాశమున్న అంధత్వం పోగొట్టేందుకు, యూనివర్సల్ నేత్ర సంరక్షణ పరిక్షల విస్తరింప చేసేందుకు హోమ్ కేర్ నేత్ర పరీక్షల సేవలను ఆవిష్కరించింది. స్నేహ సంధ్యా ఏజ్ కేర్ ఫౌండేషన్ వారి మద్దతుతో, ప్రముఖ సినీనటి శ్రీ లీల సమక్షంలో దీనిని ఆవిష్కరించారు. ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల వద్దకు స్వయంగా రాలేని శారీరక ఇబ్బందులున్న వృద్ధులు, వృద్ధులు వంటివారికి ప్రత్యేకంగా అవసరమైన వారి కోసం నేత్ర వైద్య సేవలు అందించేందుకు దృష్టి సారించే నిమిత్తం ఈ హోమ్ కేర్ సర్వీసును స్థాపించడమైనది తెలిపారు. ఈ వైద్య సంరక్షణ సేవలను అందించేందుకు సీటి2 ఉద్దారాలతో ఎలక్ట్రిక్ స్కూటర్లను ఉపయోగిస్తున్నారని తెలిపారు. నేత్ర వైద్యులు సూచిస్తే రోగులను శస్త్రచికిత్స కొరకు ఎల్వీపీఈఐ క్యాంపస్ తీసుకువస్తున్నారు.

## సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలి

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి : పాడేరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి.నవీన్‌కుమార్**

పాడేరు, జనవరి24, ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్నిరాజకీయ పార్టీలు,అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పాడేరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి.నవీన్‌కుమార్ విజ్ఞప్తి చేసారు. ఎస్‌హెచ్ఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నవీన్‌కుమార్ బుధవారం పాడేరు ఎస్‌హెచ్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.జరగనున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపట్టనున్నారు.పాడేరు మండలంలో ఉన్న 26 గ్రామ పంచాయితీల్లో 67 పోలీంగ్ కేంద్రాలను ఏర్పాటే చేసామని ఈ కేంద్రాల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్నిచర్యలు తీసుకున్నట్లు ఎస్‌హెచ్ఓ నవీన్‌కుమార్ తెలిపారు.అలాగే హుకుంపేట మండలంలో 33 పంచాయితీలు ఉన్నాయని ఆ పంచాయితీ పరిధిలో పోలీస్ కేంద్రాలను పరిశీలించి తీసుకోవలసిన జాగ్రత్తలు, సదుపాయాలపై చర్యలు తీసుకుంటామన్నారు.అలాగే ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎన్నికల పోలింగ్‌లో ఎటువంటి అల్లర్లు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ఉన్న గ్రామాలపై ప్రత్యేక పోలీస్ నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా జరిపించడానికి అన్ని రాజకీయ పార్టీలు నాయకులు,పాత్రికేయులు,అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఎస్‌హెచ్ఓ నవీన్‌కుమార్‌కోరారు.ఈకార్యక్రమంలో మాడిత్వ పూర్తియైన సందర్భంగా ఎన్నికల ప్రక్రియలో భాగంగా పాడేరు స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బదిలీపై వచ్చినట్లు నవీన్‌కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో పాడేరు సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

## అతి తక్కువ ఫీజుతో కంప్యూటర్ శిక్షణ

విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త



కంప్యూటర్ శిక్షణపై ఆసక్తి ఉన్న ప్రతీ విద్యార్థికి అతి తక్కువ ఫీజుతో కంప్యూటర్ శిక్షణ అందజేసే లక్ష్యంతో పిక్సెల్ టెక్నాలజీస్ (ద్వారకానగర్) ఆధ్వర్యంలో ఉచిత శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలని ఆర్మీ మాజీ అధికారి ఏ కే సుబ్బారావు కోరారు. ఈమేరకు డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్లెస్ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ స్కిల్ ఎంహాన్స్‌మెంట్ ప్రోగ్రాం కార్యక్రమం ప్రారంభించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఆర్మీలో 32ఏళ్ల పని చేసానని గుర్తు చేశారు. ప్రస్తుతం డిజిటల్ టెక్నాలజీ బాగా అభివృద్ధిచెందిందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సామర్థ్యం వున్న వారే ఉపాధి పొందుతున్నారని, యువత నైపుణ్యం పెంచుకోవాలని అందుకు ఈ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిక్సెల్ వైండ్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ మాట్లాడుతూ ఉచిత కోర్సులకు సబ్బారావు స్పాన్సర్‌గా వ్యవహరించారని కృతజ్ఞతలు తెలిపారు. తమ సంస్థను ద్వారకానగర్ కళానికేతన్ ఎదురుగా జీకే టవర్స్‌లో 2017లో ప్రారంభించామని వెల్లడించారు. అలాగే ఎన్ఎడి కొత్తరోడ్డు చర్చి వద్ద బ్రాంచ్ వుందన్నారు పలు కళాశాలల యాజమాన్యం యాజయాన్యం విద్యార్థులతో చర్చించామని గుర్తు చేశారు. అధిక శాతం విద్యార్థులకు డిగ్రీలు ఉన్నా సరే సాంకేతిక అర్హతలు లేని కారణంగా ఉపాధి పొందలేక పోతున్నారన్నారు. తమ సంస్థ కొన్ని కంపెనీలతో వున్న ఎంవోయు ద్వారా విద్యార్థులకు ఉపాధి కల్పిస్తామని చెప్పారు. డిజిటల్ మార్కెటింగ్ స్టాక్ డెవలప్‌మెంట్ వంటి కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం జరిగుతుందిఅన్నారు. పదవ తరగతి పాసైన వారికి మూడు నెలల వ్యవధిలో ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. సమావేశంలో సంస్థ ఎండి రిషిక, సిబ్బంది క్రిస్టోఫర్, రమేష్, పవన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భ్రూణహత్యల నివారణపై ఏపిఎస్సీపిసిఆర్ స్పష్టమైన ఆదేశాలు



జగదాంబ, జనవరి 24, ప్రభాతవార్త

రాష్ట్రంలో భ్రూణహత్యల నివారణపై ఆంధ్రప్రదేశ్ రా ష్ట్ర బాలల హక్కు పరరక్షణ కమిషన్ (ఎపిఎస్సీపిసిఆర్) ఎపపటిప్పుడు స్పష్టమైన ఆదేశాలు, సూచనలు జారీచేస్తు చట్టప్రకార చర్యలకుసిఫార్సులు చేస్తుందని ఎపిఎస్సీపిసిఆర్ సభ్యులు డా.గొండుసీతారాం పేర్కొన్నారు. జాతీయ బాలిక దినోత్సవానిన పురస్కరించుకుని బుధవారం స్థానిక కెజిబివిస్కూల్ ప్రాంగణంలో ఆంజుధప్రదశ్ రాజుష్ట బాలల హక్కుల పరిరోణ కమిషన్, స్త్రీ, ఇశుసంక్షేమ శాఖ, జిలాల బాలల సంరక్షణ విభాగం, సర్వశిక్షాఅభియన్ సంస్థలు ఏరాపటుచేసిన అవగాహనా కార్యక్రంలోసీతారాం ముఖ్యఅతిధిగా పాల్గన్నారు. ఆయనతోపాటు అతిధులుగాహాజరైన ఎరి చేతుల మీదుబాలికల బంగాఉభవితకుఅందరం చేతులు కలుపుదాం అనే నినాదం పేరిట రూపొందించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రంలో సవజంలో బాఇకల సంరక్షణ,వార హకుకలు, ఆరోగ్య, విద్య, సంక్షేమంపై రాష్ట్ర బాలల హక్కు పరిక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అపావరావునేతృత్వంలోయావత్‌కమిషన్ సభ్యుఉ డే కళ్లతో నిర్విరామంగా పర్యాష్కణలు జరుపుతునానమనాన్నరు. వివక్ష లేకండాసమాజంలో అన్ని గాల్లో ఆడపిల్లలు వికసించాలనే లక్ష్యంతోతాము డేగ కళ్ళతో అడుగల వేస్తున్నట్టు చెప్పారు. తహశీల్ధార్ సత్యనారయణ మాట్లాడుతూ ఆడపిల్లలుఎక్కడ ఆదరించి, గౌరవించబడతారో ఆ ప్రాంతంసశ్యశ్యామలంగా మారుతుందన్నారు. సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ పి.రమణ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పి.సూర్యనారాయణ,మండల విద్యాశాఖధికర్లుఎస్.లక్ష్మరవు.సూర్యనారయణమూర్తి, గర్ల్‌చైల్డ్ డెవలప్మెంట్‌ఆఫీసర్ పద్మావతి, కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.మృదుల, మెడికల్‌ఆఫీసర్ సిహెచ్.ఆఫా తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పాలని తెలుగుశక్తి డిమాండ్

**జగన్ బారి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి -రాష్ట్రంలో 30వేల మంది మహిళలు అదృశ్యమైన ముఖ్యమంత్రి జగన్‌కి చలనం లేదు -మద్య నిషేదం అమలు చేసి ఎన్నికలకు వెళ్తానని చెప్పి మాట తప్పిన జగన్ -పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**

విశాఖసిటీ, జనవరి 24 ప్రభాతవార్త



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనయ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై ఒక వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బారీ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకే తాను షర్మిలతో చర్చించినట్లు తెలిపారు. వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఒక మానసిక రోగి అని ఆయన కోసం ప్రజలందరికంటే ఎక్కువగా సోదరిగా ఆమెకే ఎక్కువగా తెలుఅని ప్రస్తావించి అరాచక పాలన కొనసాగుతోందన్నారు. రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరిగిందని అభివృద్ధి చూపిస్తానని వైసీపీ ముఖ్యనాయకుడు వైవి సుబ్బారెడ్డి షర్మిలకు ఛాలెంజ్ చేశారన్నారు. ఈ నేపధ్య ఏమిటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తోందన్నారు. ఈ నెల 27 వ తేదీన ముఖ్యమంత్రి బహిరంగ సభకు ముందుగానే అభివృద్ధి పై ముఖాముఖి చర్చకు తాను సిద్ధమని చెప్పారు. వైవి సుబ్బారెడ్డి ఎన్నికలకు వెళ్లానని చెప్పి మాట తప్పిన జగన్‌ను ప్రజలు సమ్మే పరిస్థితి లేదన్నారు. మరో వైపు ఆస్తులకు కస్టోడియన్‌గా ఉండాల్సిన రాష్ట్రప్రభుత్వం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయంలో విశాఖలోని కలెక్టరేట్ ,రైతు బజార్లతో పాటు అనేక ప్రభుత్వ భవనాలు తాకట్టులో ఉండడం ఎంతవరకు సమంజనం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పప్పూర్ నికుంజ్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## తాండ్రపాపారాయుడు విగ్రహానికి నివాళి



విశాఖసిటీ, జనవరి 24 ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖవెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులోగల వెలమజాతి వీరుడు తాండ్రపాపారాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆధుకోవడంలో ముందుడే వాళ్ళే వెలమ కులస్తులని అన్నారు. ఆరి వీర భయంకరుడు శత్రువుల గుండెలో సింహస్వప్నం బుస్సీని బెబ్బెలెత్తించిన వెలమజాతి వీరుడు తాండ్రపాపాయాయుడు అని వారు చెప్పారు. అటువంటి వ్యక్తిని ప్రతీ వెలమ మరచిపోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధ్యక్షులు చలుమూరి, నాయుడుబాబు, ప్రధాన కార్యదర్శి దొగ్గ దుర్గాప్రసాద్ , ఉపాధ్యక్షులు రంధి.నాయుడు పాల్గొన్నారు.

## జగనన్న హామీఇస్తే.. అమలుచేసి తీరుతారు..!

**నాలుగోదఫా రూ.3.22కోట్ల రుణాలుమాఫీ : పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి**

కొయ్యూరు, జనవరి24, ప్రభాతవార్త



సిఎంజగన్ హామీఇస్తే అమలుచేసి తీరుతారని, ఇందులోభాగంగా డ్వాక్రామహిళలకు ఇచ్చిన రుణామాఫీ హామీలో భాగంగా మండలంలోని డ్వాక్రామహిళలకు నాలుగుదఫాలుగా రూ.కోట్ల60 లక్షల రుణాలను, ఒక్క నాలుగోదఫాలో రూ.3కోట్ల 22 లక్షల 97వేల530లు మాఫీచేయడం జరిగిందని పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని అల్లూరికళామందిరంలో ఆసరా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి డ్వాక్రా మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ సంధర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ–2019 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చినమాటకు కట్టుబడి అప్పటివరకు ఉన్న అప్పులను మాఫీచేస్తానని చెప్పినహామీని జగన్ నిలబెట్టుకున్నారన్నారు. మాట తప్పిన నాయకుడు ఒకవైపు, మాటతప్పని నాయకుడు ఒకవైపు మనకళ్లముందు కనిపిస్తున్నారని, సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నుకోవాలనే విషయం మన చేతుల్లో ఉందన్నారు. 2014ఎన్నికల్లో డ్వాక్రా రుణాలు మాఫీచేస్తామని నమ్మించి ఓట్లను పొందిన తరువాత మాఫీచేయకుండా మోసంచేసిన నాయకుడు ఒకవైపు ఉన్నారని, 2019సార్వత్రిక ఎన్నికల్లో ఉన్న అప్పులను అన్నింటినీ మాఫీచేసిన టువంటి నాయకుడు జగన్ మరోవైపు ఉన్నారన్నారు. ఇచ్చినమాట నిలబెట్టుకునే నాయకుడుతో కలిసి పనిచేస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. డ్వాక్రారుణాలు మాఫీ చేయడంగాని, అమ్మఒడి, ఫీజురీయంబర్స్‌మెంట్ వంటి తల్లులఖాతాలో నిధులు జమచేయడంగాని, ఏ ఇళ్లపట్టాలుకూడా మహిళలపేరిట రిజిస్ట్రేషన్ చేయడం వంటివి మహిళాపక్షపాతిగా సిఎం జగన్ నిలిచారు అనడానికి సాక్ష్యాలు అని అన్నారు. అరకులో జరిగిన రా..కదలిరా సభలో చంద్రబాబు ప్రసంగంలో పూర్తిగా అబద్దాలే చెప్పారని, గిరిజనులను మోసంచేసే ప్రయత్నం చేసారని ఆమె తెలిపారు. మీ కుటుంబంలో మంచి జరిగింది అనుకుంటేనే తనకు ఓటెయ్యండని ధైర్యంగా అడిగేటటువంటి వ్యక్తి జగన్ అని అన్నారు. అందుకే ప్రతీఒక్క అక్కాచెల్లెళ్లు జగన్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సంధర్భంగా ఆసరా చెక్కులు పంపిణీచేసిన అనంతరం జగన్‌చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త ఎం.విశ్వేశ్వరరాజు, ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, ఎఎంసిచైర్మన్ రాజులమ్మ, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ అంబటినూకాలమ్మ, రామకృష్ణ, మండల సచివాలయ కన్వీనర్ బండిసుధాకర్, బిసిడైరెక్టర్ గాడినాగమణి, మండలఅధ్యక్షులు జల్లి బాబులు, ట్రైకార్‌డైరెక్టర్ సుమర్ల సరస్వతి, ఎగ్జిక్యూటివ్‌మెంబర్లు నీలాపుసూరిబాబు, రీమెలగంగాధర్, పిఏసిఎస్‌చైర్మన్ సుమర్ల సూరిబాబు, మాజీపిఎసిఎస్‌చైర్మన్ అప్పనగజ్జయదొర, ఎఎంసిడైరెక్టర్ అచ్యుత్, రాజేంద్రపాలెంసర్పంచ్ పీటాసింహాచలం, డౌనూరుఎంపిటిసి బిడిజనఅప్పారావు, కొయ్యూరు ఎంపిటిసి మల్లిఖర్జున్, పొడుగురత్నం, సర్పంచ్‌లఫోరం అధ్యక్షులు ముసిలినాయుడు, సర్పంచులు పొట్టికశ్రీను, సుర్లచంద్రరావు, సోమన్నదొర, నేమానినూకాలమ్మ, దడాలరమేష్, జిల్లాసోషల్‌మీడియా కన్వీనర్ గాడిఅచ్చిరాజు, చినతల్లి, బాలకృష్ణ, సత్యనారాయణ, పాటిశేఖర్, సద్దాసావిత్రి, తిరుపతి, నర్సిక్రిష్ణ, కృపానంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కూనవరం మండలంలో 20,179 మంది ఓటర్లు

కూనవరం, జనవరి 24, ప్రభాతవార్త



కూనవరం మండలంలో 20,179 మంది ఓటర్లు నమోదు కావడం జరిగిందని స్థానిక మండల తహసీల్దార్ అనసూయ తెలిపారు. వీరిలో 9360 మంది పురుషులు కాగా 10,816 మంది స్త్రీలు, ముగ్గురు టాన్స్‌జెండర్లు ఉన్నారు. ఇదిలా ఉండగా బుధవారం నుండి మండలంలోని 11 సచివాలయాల పరిధిలో ఈవిఎంల ద్వారా ఓటర్లకు అవగాహన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కూడా వెల్లడించారు. ఈవిఎంల ద్వారా ఓటర్లు ఏవిధంగా ఓటు హక్కు వినియోగించుకోవాలనే వారికి పూర్తి అవగాహనను కల్పించడం జరుగుతుందని తెలిపారు. మొదటి రోజున స్థానికంగా నున్న వివిధ కూడళ్ళలో ఓటర్లుకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఆర్ఐ జెల్లి సత్యనారాయణ, విఆర్వో వెంకన్న పాల్గొన్నారు.

## వాహన డ్రైవర్లు అందరు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలి

**పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించరాదు -ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సులో ఎంవిఐ ఆనందరావు**



చింతూరు డిశంబర్ 24 ప్రభాతవార్త

వాహనాలను నడిపే ప్రతి డ్రైవర్‌తో పాటు వ్యక్తులు కూడా తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని యంవిఐ ఆనందరావు సూచించారు. బుధవారం చింతూరు యంవిఐ కార్యాలయం వద్ద రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆటోవాలలు,మ్యాజిక్ డ్రైవర్లకు అవగాహన సదస్సుఏర్పాటు చేశారు. ఈ సందర్భగా చింతూరు యస్.ఐ.శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటో, మ్యాజిక్ డ్రైవర్లు అందరు ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని,ముఖ్యంగా మహిళల పట్ల అమర్యాదగా వ్యవహరించరాదని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మితిమీరిన వేగం ప్రమాదాలను తెచ్చిపెడుతుందని సూచించారు. ఎయంవిఐ శ్వేతసాయి మాట్లాడుతూ ప్రతి వాహనానికి ఇన్సురెన్స్ కలిగి ఉండాలని,నకిలీ ఇన్సురెన్స్ ఏజెండ్లను నమ్మి మోసపోవద్దని, ఏదైన ప్రమాదం జరిగితే తీవ్రంగా నష్టపోవల్సి వస్తుందని, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని,ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు పోలీసులకు సమాచారం అందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించాలని,ప్రతి వాహనానికి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొంది ఉండాలని, వాహనాలకు ఇంజన్లు మార్చరాదని,ప్రతి వాహనానికి సంబంధించి ఇన్సూరెన్స్,ఆర్.సి.,ఫిట్ నెస్ డాక్యుమెంట్లు కలిగి ఉండాలని,మైనర్లుకు వాహనాలు ఇవ్వరాదని,గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు ఉండేవని, నిత్యం ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యి రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నారని, డ్రైవర్లకు ఈనెలలో ప్రొజెక్టర్‌ల ద్వారా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన

చింతూరు డిశంబర్ 24 ప్రభాతవార్త



ప్రభుత్వం ఉపాధ్యాయులకు,ఉద్యోగులకు బాకాయిపడిన ఎపిజియల్ఐ, పిఆర్సి,డిఎ, సరెండర్ లీవ్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ ఆధ్వర్యంలో చింతూరు తాశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు నిరసన కార్యక్రమము నిర్వహిస్తున్నామని,ప్రభుత్వం సిపియస్ రద్దు చేస్తామని ఇచ్చిన హామిని అమలు చేయాలని,జనవరి 28న రాజమండ్రిలో జరిగే పాత పెన్షన్ సాధన సభను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి పండా క్రిష్ణయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో నాలుగు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 'ఉపాధి'ప్రజావేదిక సాక్షిగా..'మీడియా'కు అవమానం!

**పై అధికారులా? అంటూ విలేకరులపై దుమా పిడి శివయ్య ఫైర్**

కొయ్యూరు, జనవరి24, ప్రభాతవార్త



జాతీయగ్రామీణ ఉపాధిపనులకు సంభంధించి బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన ప్రజావేదికసాక్షిగా విలేకరులకు అవమానం ఎదురైంది. 2022 డిసెంబర్ నుండి 2024 డిసెంబర్‌నెలవరకు మండలంలోని 33పంచాయితీల్లో నిర్వహించిన ఉపాధిపనులకు సంభంధించి గతకొన్నిరోజులుగా మండలంలోని వివిధ పంచాయితీల్లో డిఆర్‌పిలద్వారా తనిఖీలు నిర్వహించారు. తొలుత పంచాయితీలవారీగా జరిగిన పనులను సమీక్షించారు. అటుపై ఇందులోభాగంగా బుధవారం మండలస్థాయిలో ప్రజావేదిక నిర్వహించి మొత్తం 1157పనులకుగాను రూ.16,32,63,428లు వేతనాల రూపంలోనూ, రూ.3,22.90,538లు సామాగ్రికిగానూ, మొత్తం మీద రూ.19,55,53,967లు ఖర్చుచేసినట్టు అధికారులు నిర్ధారించి, ఇందులో రూ.8,12,345లు పనులు జరగనట్టు గుర్తించి రికవరీచేసి, రూ.5,000లు జరిమానా వేసినట్టు అధికారులు వివరించారు. అయితే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన జిల్లా దుమాపిడి శివయ్య విలేకరులపై ఒకదశలో విరుచుకుపడి అవమానపరిచారు. విలేకరులు అడిగిన కొన్ని శాఖాపరమైన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, ఆ ప్రశ్నలు మండలస్థాయి అధికారులను అడగాలని, తనను అడగడానికి విలేకరులు తన పైఅధికారులా? అంటూ అవమానానికి గురిచేసారు. దీనితో కొద్దిమంది విలేకరులు ప్రజావేదికను బహిష్కరించి బయటకు వెళ్లిపోవాల్సిన పరిస్తితి ఏర్పడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి బడుగు రమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ తదితరులు కలుగజేసుకుని విలేకరులకు సర్దిచెప్పే ప్రయత్నంచేసారు. కాగా ఈ ప్రజావేదిక కార్యక్రమంలో దుమాపిడి శివయ్యతోపాటు పలువురు జిల్లాస్థాయి ఎన్ఆర్ఇజిఎస్ అధికారులు, ఎంపిడిఒ లాలం సీతయ్య, ఎపిఒ రాజు,ఎస్ఆర్‌పి, పలువురు డిఆర్‌పిలు, విఆర్పీలు, ఉపాధికూలీలు పాల్గొన్నారు.

## 'ఆశ్రమ'పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవం

కొయ్యూరు, జనవరి24, ప్రభాతవార్త



బాలికల సంరక్షణకోసం రాజ్యాంగంలో కల్పించిన హక్కులు, చట్టాలకోసం బాలికలంతా విధిగా తెలుసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ విజయకుమారి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమపాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా బాలికలతో ర్యాలీనిర్వహించి, అటుపై ప్రతిజ్ఞ చేయిం చారు. వక్తలు మాట్లాడుతూ–సమాజంలో బాలికలకు తగిన గౌరవం ఇచ్చేలా ప్రతీఒక్కరూ నడుచుకోవాలన్నారు. బాలికలహక్కులకు ఎటువంటి భంగం కలిగించరాదన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పలువురు ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## 4వ అంబేద్కర్ భవన్‌లో రాజకీయ చైతన్యంపై బహిరంగ సభ

**జాతీయ ఉపాధ్యక్షులు బొడ్డు కళ్యాణరావు**

జగదాంబ, జనవరి 24,ప్రభాతవార్త

వచ్చేనెల 4వ తేదీన శాఖలో జరిగేఉత్తరాంధ్ర జిల్లాల రిపబ్లికన్‌పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) కార్యకర్తల సమావేశం జయప్రదం చేయాలని రిపబ్లిన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) జాతీయ ఉపాధ్యక్షులు బొడ్డు కళ్యాణరావు పేర్కొన్నారు. ఫిబ్రవరి 4వ తేదీ ఉదయం పది గంటలకురామాటాకీస్ సమీపంలోగల అంబేద్కర్‌భవన్‌లో జరిగే సదస్సులో జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు.దళిత బహుజనులు, మైనార్టీలను ఒక రాజకీ వేదికపై సమీకరించడానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నిర్మించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్‌ఇండియా (అంబేద్కర్) దేశవ్యాప్తంగా ఒక గట్టి ప్రయత్నం చేస్తుందని, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట చేసామని,అందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

మురళీనగర్ బ్రాంచ్ (13208), బ్యాంక్ స్ట్రీట్, మురళీ నగర్, విశాఖపట్నం - 530007. ఫోన్ : 9100646599, 8885567199

**బంగారు నగల వేలము ప్రకటన**

ఈ దిగువన ఉదహరించిన వ్యక్తులు బంగారు నగల హామీపై బ్యాంకు నందు అప్పు తీసుకుని బ్యాంకు నిబంధనల ప్రకారం అప్పు తీర్చనందున వారి బకాయి చెల్లించి వారి యొక్క నగలు విడిపించుకోవలసిందిగా కోరుచూ రిజిష్టర్ నోటీసు ద్వారా తెలియజేసినప్పటికినీ వారు ప్రతిస్పందించనందున వారు బ్యాంకునకు తాకట్టు పెట్టిన బంగారు నగలు **తేది.31-01-2024 అనగా బుధవారం సాయంత్రం గం.4-00 లకు** బ్యాంకు నందు బహిరంగ వేలము ద్వారా విక్రయించుటకు నిర్ణయించడమైనది.

వేలములో పాల్గొనదలచిన వారు **రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు)** ధరావత్తు సొమ్మును **"స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా", మురళీ నగర్ బ్రాంచి, విశాఖపట్నం** పేరున డిడి/బ్యాంకర్స్ చెక్ ద్వారా బ్యాంకు పనిచేయు వేళలలో జమచేసి వేలములో పాల్గొనవలెను. వేలములో వస్తువులు పాడుకొనిన వారు మిగతా సొమ్మును **అదే రోజు** బ్యాంకు నందు చెల్లించి వస్తువులను పొందవచ్చును. అట్లు చెల్లించని ఎడల పాటదారులు తమ యొక్క ధరావత్తు సొమ్మును కోల్పోవుదురు. ఆసక్తి కలిగిన వ్యక్తులు సదరు బహిరంగ వేలములో బంగారు నగలు కొనుగోలు చేయవచ్చును. వేలమునకు సంబంధించిన వివరములు ఇతర విషయములు బ్యాంకు పనిచేయు వేళల యందు బ్యాంకు యొక్క కార్యనిర్వహణాధికారి వారిని సంప్రదించగలరు.

ఎట్టి కారణములు చూపకుండా వేలము తేదీలలో మార్పులు చేయుటగాని, రద్దు చేయుటకు గాని, వేలం ఆఫర్ తిరస్కరించుటకు గాని బ్యాంకునకు సర్వహక్కులు కలిగియున్నవి.

| క్ర. సం | ఖాతా నెం. | ఋణగ్రస్తుని పేరు | ఆభరణముల వివరములు | గ్రాస్ బరువు గ్రా.లలో |
|---|---|---|---|---|
| 1 | 40998104529 | పాగోలు అరుణ కుమారి, కేరాఫ్ : పోతురాజు, 50-35-7, క్వార్టర్ నెం.పి/2, పిడబ్ల్యుడి క్వార్టర్స్, ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వెనుక, సీతమ్మధార, పి & టి కాలనీ, విశాఖపట్నం - 530013. | చెవి దిద్దులు-4 | 8.31 |

తేది: 24-01-2024, ప్రదేశం : విశాఖపట్నం — సం/- బ్రాంచ్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మురళీనగర్



# శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు



విశాఖపట్నం జనవరి 24, ప్రభాతవార్త

శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో 25రోజులకు డిసెంబర్ 30నుంచి ఈనెల 24 వరకు హుండీలో వచ్చిన నగదు బంగారం వెండి మొదలగు కానుకలు బుధవారం లెక్కించడమైనది హుండీలో వచ్చిన కానుకలు వివరాలు ఈ విధంగా వున్నాయి. నగదు హుండీ 54,06,435/- అన్నదానం హుండీ రూ. 1,00,253/- మొత్తం రూ. 55,06,688/- రూపాయలుగా బంగారం 76గ్రాముల 100మిల్లిగ్రాములు, వెండి 1కేజీ 410గ్రాములు వచ్చినట్లుగా వివరించారు. కరెన్సి యునైటెడ్ స్టేట్ ఆఫ్ అమెరికా 423డాలర్లలుగా, ఆస్ట్రేలియా 10డాలర్లు, సింగపూర్ 10డాలర్‌లు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ కువైట్ 1దీనార్ వచ్చినట్లుగా దేవాలయం ఉపకమీషనర్ కార్యనిర్వహానాధికారిణి కె శిరీష, సహాయ కార్యనిర్వహణాధికారి కె తిరుమలేశ్వరరావు, టి రాజాగోపాల్‌రెడ్డి, కార్యనిర్వహణాధికారి జగన్నాధస్వామి ఆలయం మెయిన్ రోడ్డు విశాఖ శ్రీహరిసేవ సంఘం సభ్యులు, మహేష్ మేనేజర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జి భాస్కరరావు గోల్డ్ స్మిత్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ రిపబ్లిక్ డే పరేడ్‌లో ఏపీ ప్రగతి రెపరెపలు



## ఎంపీ విజయిసాయిరెడ్డి

విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త

న్యూఢిల్లి లోని కర్తవ్య మార్గంలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్ లో వరుసగా మూడు ఏడాది ఆంధ్రప్రదేశ్ ప్రగతి శకటం ప్రదర్శించ బడుతుండడం రాష్ట్ర ప్రజలకు గర్వకారనమని రాజ్యసభ సభ్యులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియాలో బుధవారం పలు అంశాలు వెల్లడించారు. ప్రదర్శనలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పాఠశాల విద్యలో చేపట్టిన సంస్కరణలు చేసినసమూల మార్పులు తద్వారా ప్రపంచంతో పోటీ పడే విధంగా ఏపీ విద్యార్థులను తీర్చిదిద్దడం ఇతివృత్తంతో అందరి మిగతా 8లో

# వైసీపీ, టీడీపీ బీజేపీతో కుమ్మక్కై రాష్ట్రం నాశనం చేశారు

## వైస్ రాజశేఖరెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించారు -ఆయన కుమారుడు జగన్‌మోహన్‌రెడ్డి నాశనం చేసేశాడు -ప్రభుత్వ కంపెనీలను కూడా అమ్మే ఘనత జగన్‌దే -120 మంది వైసీపీ నుండి కాంగ్రెస్‌లోకి -ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల





8లో

# పట్టణాలకు ధీటుగా పల్లెసీమల అభివృద్ధి...

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు






8లో

# ముఖ్యమంత్రి సభకు ముమ్మర ఏర్పాట్లు

## భీమిలి నుంచి ఎన్నికల శంఖారావం -పాల్గొన్న మంత్రి గుడివాడ, మాజీమంత్రి ముత్తంశెట్టి -సభాస్థలిని పరిశీలించిన వైసీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి



8లో

# వార్డు సచివాలయాలను జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలుగా ఉత్తర్వులు




8లో

# కంటైనర్ సబ్ స్టేషన్ పనులను పరిశీలించిన కె కె రాజు



8లో

# గంటా రాజీనామా ఆమోదం.. వైసీపీలో భయం... అనుమానం ...



## మూడేళ్ల కిందట రాజీనామా చేస్తే ఇప్పుడు ఆమోదిస్తారా? గంటా ఆగ్రహం

విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి

టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు రాజీనామాను దాదాపు మూడేళ్ల తర్వాత ఆమోదించడం హాట్‌టాపిక్‌గా మారింది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గంటా రాజీనామా చేశారు. ఇప్పటివరకు పెండింగ్‌లో పెట్టిన స్పీకర్, ఇప్పుడు ఆమోదం ముద్ర వేశారు. దాదాపు మూడేళ్ల తర్వాత ఆమోదించారు. ఇంతకాలం గంటా రాజీనామా వ్యవహారాన్ని పక్కనబెట్టి స్పీకర్ తమ్మినేని సీతారాం ఆకస్మాత్తుగా మిగతా 8లో

# దేశ నిర్మాణంలో భారత నౌకాదళం పాత్ర

## అంతర్జాతీయ దౌత్యం ద్వారా - మిలన్ 2024



8లో

# అభివృద్ధి పనులకు స్థాయి సంఘం ఆమోదం

## నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి



8లో



పవన్ కళ్యాణ్‌తో మాజీ మంత్రి కొణతాతల రామకృష్ణ భేటీ అయ్యారు. జనసేన ఏ బాధ్యతలు అప్పగించినా పనిచేస్తా.. తన సర్వీసులు ఎలా ఉపయోగించుకోవాలన్నది జనసేన ఇష్టం నేను ఎక్కడి నుంచి పోటీ చేయాలన్నది కూడా పార్టీ నిర్ణయిస్తుందని ఉత్తరాంధ్ర అభివృద్ధి పై పవన్‌కళ్యాణ్‌తో చర్చించా.. వచ్చే నెల మొదటి వారంలో అనకాపల్లిలో భారీ సభ ఉంటుంది అని కోణతాల రామకృష్ణ వివరించారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

# రాళ్లగెడ్డలో 236 గిరిజనుల ఆధార్ కార్డులు ప్రత్యక్షం



8లో

## ఈ ఘటనపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశాలు -హుకుంపేట పోస్టు మాస్టార్‌కు షోకాజ్ నోటీసులు జారీ -కార్డులను ఆరబెట్టి గిరిజన లబ్ధిదారులకు అందజేత

# మందుకొట్టి బళ్లు నడిపినోళ్ళకు బెండు తీస్తున్నారు

## డ్రంక్ అండ్ డ్రైవర్లపై కొరడా -ఒకరికి 21 రోజులు, మరో ఇద్దరికి 7 రోజుల జైలు శిక్ష -83 మందికి రూ.3,18,600ల జరిమానా



9లో

## అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా

# బోగస్ ఓట్లను తొలగించకపోవడంలో ఆంతర్యమేంటి?

## మాజీ బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



8లో

## రాళ్లగెడ్డలో 236 గిరిజనుల ఆధార్ కార్డులు ప్రత్యక్షం:

**పాడేరు/ హుకుంపేట,జనవరి24,ప్రభాతవార్త:**

గిరిజనులకు సంబించిన ఆధార్ కార్డులు పోస్టల్ ద్వారా లబ్దిదారులకు అందించాల్సి ఉండగా హుకుంపేట తపాలా శాఖ పోస్టుమాస్టర్ విధుల పట్ల ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాటిని ఆధార్ కార్డులను పంపిణీ చేయకుండా సమీపంలో ఉన్న రాళ్లగెడ్డలో పారేసిన సంఘటనపై అల్లూరిసీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ విచారణకు ఆదేశించారు.అంతేకాకుండా విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించిన హుకుంపేట పోస్టుమాస్టర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ సంబందిత వ్యవహారంపై హుకుంపేట మండల తహశీల్దార్ రాజ్యలక్ష్మి విచారణ జరిపించామన్నారు. రాళ్లగెడ్డలో గిరిజనులకు సంబందించిన ఆధార్ కార్డులు పారేయడంపై విచారణ జరిపి ఈ నివేధికను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్,హుకుంపేట పోలీస్ స్టేషన్,తపాలాశాఖ ఉన్నతధికారులను ఫిర్యాదు చేసినట్టు మండల తహశీల్దార్ రాజ్యలక్ష్మి తెలిపారు.వివరాల్లోకి వెళితే హుకుంపేట మండలం దిగుడుపుట్టు,డి.చింతలవీధి,గత్తూం,దాలిగుమ్మడి,జీలుగుపుట్టు,శోభకోట,మర్రిపుట్టు,బారాపల్లి,బారామసి ,కుంతుర్ల గ్రామాలకు చెందిన 236 ఆధార్ కార్డులు హుకుంపేట పోస్టల్ బ్రాంచ్ పోస్టాఫీసుకు వచ్చాయి.అయితే వీటిని సంబందిత గిరిజనులకు పోస్టల్ సిబ్బంది దా ్వరా ఆయా గ్రామాలకు వెళ్లి డెలివరీ చేయాల్సి ఉంది.అయితే పోస్టు మాస్టర్ విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ గిరిజనులకు ఎంతగానో ఉపయోగపడే ఆధార్ కార్డులను కొన్నిరోజులు పోస్టాఫీసులో లబ్దిదారులకు పంపిణీ చేయకుండా ఎవరికీ తెలియకుండా హుకుంపేట రాళ్లగెడ్డలో వీటిని పారేయడంతో గెడ్డలో ప్రత్యక్షం అయ్యాయి. ఈ కార్డులు గెడ్డలో కొట్టుకుపోతాయనుకున్నారు.అయితే మరుసటి రోజు హుకుంపేటకు చెందిన వాలంటీర్ హరి బహిర్భూమికి వెళ్లగా గెడ్డలో కొన్ని కొట్టుకుపోతూ,నీటిలో పడి ఉన్న ఆధార్ కార్డులను గుర్తించి వాటిని కొంతమంది సహకారంతో నీళ్లలోనుంచి బయటకు ఏరి తీసారు.దీంతో ఆధార్ కార్డులను పరిశీలించగా మండలంలో ఉన్న పై గిరిజన గ్రామాలకు చెందిన 236 మంది గిరిజనుల పేర్లతో ఆధార్ కార్డులు ఉన్నాయి.ఈ విషయంపై సంబందిత అధికారులకు సమాచారం అందటంతో ఎంతో విలువైన ఆధార్‌కార్డులను లబ్దిదారులకు అందించకుండా గెడ్డలో పోస్టు మాస్టార్ పారేయడంతో ఉన్నతధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఈ ఘటనపై తీవ్ర స్థాయిలో స్పందించి విచారణకు ఆదేశించారు.రాళ్లగెడ్డలో పారేసిన ఆధార్ కార్డులను బయటకు తీసి ఈ కార్డులను ఆరబెట్టి సంబందిత గ్రామాలకు వెళ్లి ఆధార్ కార్డులను అందజేసారు.అయితే ఉద్దేశ్య పూర్వకంగానే పోస్టు మాస్టర్ రాళ్లగెడ్డలో ఆధార్ కార్డులను పారేసారని నిర్ధారణకు వచ్చినట్టు తెలిసింది.ఇదిలా ఉండగా ఆధార్ కార్డులను గెడ్డలో పడేసిన సంఘటనపై తపాలాశాఖ ఉన్నతధికారులు తీవ్రంగా పరిగణిస్తూ ఈ ఘటనపై బుధవారం హుకుంపేట వచ్చి విచారణ నిర్వహించి వెళ్లినట్టు తెలిసింది.హుకుంపేట పోస్టు మాస్టార్‌కు షోకాజ్ నోటీసులు ఇవ్వడమే కాకుండా ఆశాఖ ఉన్నతధికారులు శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోనున్నట్టు తెలుస్తోంది.ఆధార్ కార్డు అన్నింటికి ఆధారంగా ఉండటమే కాకుండా ప్రభుత్వ పధకాలు పొందటానికి ముఖ్యభూమిక పోషిస్తున్న ఈ కార్డులను పోస్టు మాస్టార్ ఈ విధంగా వ్యవహరించడం పట్ల పలువురు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## పట్టణాలకు ధీటుగా పల్లె సీమల అభివృద్ధి...

**విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త**

గ్రామాల్లో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అత్యున్నత సేవలతోపాటు పశువులకు మెరుగైన వైద్య సేవ అందిస్తున్నామని వైయస్సార్ హెల్త్ క్లినిక్ ద్వారా గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే సిబ్బంది ఆరోగ్య కేంద్రానికి వచ్చిన వ్యాధి గ్రాస్తులకు నిబద్ధతతో సేవలు అందించాలని ఆరోగ్య కేంద్రానికి పరిమితం కాకుండా గ్రామంలో పర్యటించి మెరుగైన ఆరోగ్య గ్రామాన్ని రూపుదిద్దేందుకు పాటు పడాలని వైద్యాధికారులకు మంత్రి సూచనచేశారు. అస్తవ్యస్తమైన రోడ్లను మంత్రి చొరవతో ప్రజలకు ప్రయోజనకరంగా రూపుదిద్దుకుందని గ్రామాల్లో అంతర్గత రోడ్ల ఏర్పాటు చేసినందుకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తైఉ్తా మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రీ సత్యం ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి మంల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు పాల్గొన్నారు. మారేపల్లి గ్రామంలో 23.94లక్షల రూపాయల నిధులలో నూతనంగా నిర్మించిన గ్రామ వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని, కలిగొట్ల గ్రామంలో దిబ్బగరువు నుంచి కొటకలసత్యం కల్లం వరకు 27.50లక్షల నిధులతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లను మంత్రి ప్రారంభించారు.

## ముఖ్యమంత్రి సభకు ముమ్మర ఏర్పాట్లు

**విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త**

వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అడుగుల ముందుకు వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ ఎన్నికలకు సంబందించిన ప్రచారాన్ని ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలకు సంబంధించి భీమిలి నియోజకవర్గంలోని ఆనందపురం మండలం సంగివలస వలస గ్రామం వద్ద నిర్వహించనున్న అతిపెద్ద భారీ బహిరంగ సభ నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. దీనికి సంబంధించిన వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశీల రఘురాం, రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కలిసి బహిరంగ సభా ప్రాంగణాన్ని పరిశీలించారు సుమారు రెండు లక్షల మందికి పైగా ప్రజలు ఈ సభకు హాజరవుతారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. సభాస్థలిని పరిశీలించిన అనంతరం సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ 27వ తేదీన జరిగే ఈసభ ఎన్నికల సభగా ప్రకటిస్తున్నామని ఇక్కడి నుంచి ఎన్నికల శంఖారావం పూరిస్తామని తెలిపారు. ఉత్తరాంధ్రలోని 34నియోజకవర్గాల నుంచి రెండు లక్షల మందికి పైగా ప్రజలు ఈ సభకు హాజరవుతారని చెప్పారు. ఈసభ ద్వారా గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు వివరిస్తారని చెప్పారు. ఈ ఉత్తరాంధ్ర పార్టీ క్యాడర్ మీటింగ్ కూడా జరుగుతుందని సుబ్బారెడ్డి తెలియజేశారు. 27వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఉన్నారే ఐదు గంటల వరకు సభ జరుగుతుందని ఆయన చెప్పారు.

## కంటైనర్ సబ్ స్టేషన్ పనులను పరిశీలించిన కె కె రాజు

**విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త**

విశాఖ ఉత్తర నియోజకవర్గం 26వ వార్డు అక్కయ్యపాలెం ఎన్‌జీజీఓస్ కాలనీ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న గ్రీన్ బెల్ట్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన కంటైనర్ సబ్ స్టేషన్ పనులను విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు బుధవారం పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎలక్ట్రికల్ జోన్-1 డిఈ సింహాచలం నాయుడు ఏడిఈ విద్యాసాగర్ ఏఈ రామరెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అల్లు శివశంకర్, జెసిఎస్ మండల కన్వీనర్ బలబుసు జగదీశ్, 26వ వార్డు నాయకులు బొడ్డేటి కిరణ్ రవిబాబు, పాండవ శ్రీను, రేవతిరావు, శీను, అమ్మాజీ శ్యామల, హరి విజయపాల్ ఫరూక్, రమాదేవి సుశీల, మోహనస్వామి రాము పద్మా లలితా గొన్న సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు మహిళలు సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గంటా రాజీనామా ఆమోదం.. వైసీపీలో భయం ...అనుమానం ...

7వ పేజీ తరువాయి..

ఆమోద ముద్రవేయడం చర్చగా మారింది. అయితే దీనికి వెనుక అధికార వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. గంటా రాజీనామా ఆమోదంతో ప్రతిపక్ష టీడీపీ అలర్ట్ అయింది. వచ్చే రాజ్యసభ ఎన్నికలనాటికి తమ సంఖ్యా బలం తగ్గించేలా వైసీపీ వ్యూహమే టీడీపీ అంటోంది. ఇదే సమయంలో, పార్టీ మారిన నలుగురు వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్ కుమార్, కరణం బలరాం, వల్లభనేని వంశీ, మద్దాలి గిరిపై వేటువేసే అవకాశం లేకపోలేదని టీడీపీ అంటోంది. ఇదీ ఇలా ఉండగా,తన రాజీనామా ఆమోదంపై గంటా ఘాటుగా స్పందించారు. మూడేళ్ల కిందట రాజీనామా చేస్తే, ఎన్నికలు మూడు నెలలు ఉండగా ఆమోదిస్తారా? అంటూ ప్రశ్నించారు. ఈ ఘటనలో సీఎం జగన్ ఎంత నైజం అర్థమవుతుందన్నారు. జగన్ దివాళాకోరు రాజకీయమని దుయ్యబట్టారు. నన్ను సంప్రదించకుండా రాజీనామాను ఆమోదించారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. తాను స్పీకరును కలిసినప్పుడు ఆమోదించనందని, ఇప్పుడు ఆమోదించడం ఏమిటీని ఆయన నిలదీశారు. రాజ్యసభ సీట్ల భయం కని ప్స్రోంచని ఆయన ఆరోపించారు. 50 మంది వైసీపీ ఎమ్మెల్యేలు జగన్‌కు వ్యతిరేకంగా ఓటేస్తారని ఆయనకు అనుమానం ఉన్నట్లుందన్నారు. రాజ్యసభ ఎన్నికల్లో జగన్‌కు వ్యతిరేకంగా ఓటువేయబోతున్నారు. కానీ, రాజీనామా ఆమోదంతో ఓటింగ్‌కు దూరం చేయాలని చేశారన్నారు. రాజ్యసభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేలా నాకున్న మార్గలేంటి అనే అంశంపై న్యాయ సలహా తీసుకుంటున్నా,తాను ఇప్పటికి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకమే అన్ని గంటా ప్రకటించారు.

## అభివృద్ధి పనులకు స్థాయి సంఘం ఆమోదం

**విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త**

నగరంలో పలు అభివృద్ధి పనులకు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని స్థాయి సంఘం చైర్‌పర్సన్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె జీవిఎంసీ ప్రధాన కార్యాలయంలో స్థాయి సంఘం సమావేశ మందిరంలో స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా స్థాయి సంఘం చైర్‌పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘంలో 33 అజెండాలతో పాటు 20టేబుల్ అజెండాలతో కలిపి మొత్తం 53అంశాలను పొందుపరిచామని వీటిని స్థాయి సంఘం సభ్యులు చర్చించి ఆమోదించారని తెలిపారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి లీజులు క్రమబద్దీకరణ, పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి భవన నిర్మాణ వ్యర్థాలు తొలగింపుకు రూ.9.96లోలు ప్రజా ఆరోగ్య విభాగానికి సంబంధించి పలు వార్డులలో తాత్కాలిక పద్ధతిపై అదనపు పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసేందుకు రూ. 36.52 లక్షలు, స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా 51, 41 వార్డులలో 24 కమ్యూనిటీ మరుగుదొడ్ల ఆధునీకరణకు సుమారు రూ. 33.83లక్షలు కాపులుప్పాడ డంపింగ్ యార్డ్‌కు వ్యర్థాల తరలింపుకు రూ. 9.09 లోలు పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్ ఇచ్చేందుకు రూ. 65.98లక్షలు అలాగే ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రూ. 11.35కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందన్నారు. ఈసమావేశంలో స్థాయి సంఘం సభ్యులతో పాటు కార్యదర్శి నల్లనయ్య, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, మల్లయ్య నాయుడు, కార్యనిర్వాహక ఇంజనీర్లు శాంతిరాజు, మత్స్యరాజు సంతోష్ కుమారి, రమణమూర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ రిపబ్లిక్ డే పరేడ్ లో ఏపీ ప్రగతి రెపరెపలు

7వ పేజీ తరువాయి..

దృష్టిఇని ఆకర్షిస్తుందని అన్నారు. ఇది ముఖ్యమైన చారిత్రాత్మక ప్రదర్శనగా గుర్తించబడుతుందని అన్నారు. ఏపీకి కాంగ్రెస్ చేసిన తీరని ద్రోహం క్షమించరానిది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని ఆ పార్టీని రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ క్షమించలేరని విజయసాయిరెడ్డి అన్నారు. అయితే రాష్ట్రాన్ని అడ్డగోలుగా విడగొట్టినప్పుడే రాష్ట్రంలో ఆ పార్టీ చనిపోయిందని ఇక్కడి ప్రజలు ఆ పార్టీని చరిత్రలో కలిపేశారని అన్నారు.

### మంగళగిరిలో సాధికార యాత్ర మహాసభ:

ఈనెల 31న మంగళగిరిలో నిర్వమించనున్న సమాజిక సాధికార యాత్ర మహాసభ పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని విజయిసాయిరెడ్డి పిలుపు నిచ్చారు. ఈ మేరకు సభకు ముందు మంగళగిరి మిద్దె సెంటర్లో నిర్వహించనున్న పాదయాత్రలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అభిమానించే ప్రతి ఒక్కరూ పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు.

### బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్ సేవలకు భారతరత్న

బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ వెనుకబడిన వర్గాల ప్రజలకు విశేష సేవలందించారని జాతీయ స్థాయిలో అమలు కాకముందే ఆ రాష్ట్రంలో ఉద్యోగాల్లో రిజర్వేషన్ ప్రయోజనాలకు బీసీలందరికీ సమానంగా అందించి వారి అభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. బీసీ కులాలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అందుకు గుర్తింపుగా ఆయనకు భారతరత్న పురస్కారం దేశానికే ఆదర్శమని అన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ వర్గాలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చేందేందుకు సీఎం జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని నవరత్నాలు పేరుతో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో లేని విధంగా ఆయా వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని సంక్షేమ పాలన సాగిస్తున్నారని విజయసాయిరెడ్డి అన్నారు.

## అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా

**జగదాంబ, జనవరి 24, ప్రభాతవార్త**

అధికారుకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా బోగస్‌ఓట్లను తొలగించకపోవడంలో ఆంతర్యమేంటని బిజెపి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్‌రాజు ప్రశ్నించారు. వైజాగ్ నార్త్ బూత్‌నె.182 వార్డునెం.14, బాలయ్యశాస్త్రి లేఅవుట్, సీతమ్మధార ఇండిపెండెంట్ బిల్డింగ్, డోర్‌ను.49.54.8, యజమాని పేరు శైలజనాయర్, ఇంట్లో ఇద్దరు వ్యక్తులు మాత్రమే ఉన్నారు. ముసాయదా ఓటరుజాబితా తేదీ మే 31 2023 ప్రకారం, ఆ ఇంట్లో 67 మంది బోగస్ ఓట్లు ఉనానరని మేము గమనించాము (ఓటరుజాబితా సంఖ్య 872 నుండి 939 వరక), ధృవీకరించబడింది. మరియు కేవలం ఇద్దరు మాత్రమే నివసిస్తున్నారని గుర్తించామన్నారు. పది సమీపంలోని ప్రజల ఓట్లు కూడా అధేవిధంగా ఉన్నాయ. 65 మంది ఓటర్లు బోగస్, ఆ ఇంటో ఉండరు. నేను జూలై 2023లో ఇఆర్‌ఒకు ఫిర్యాఉ చేసాను, అద సరిదిద్దబడుతుదని వారు చెపాపరు. 2023 అక్టోబర్ 27న ముసాయిదా ఓటర్ల జాబితాలో మరోసారిపరిశీలించినా ఒక్కబోగస్ ఓటు కూడా తొలగించబడలేదన్నారు. ఆపై 2023 నవంబర్ 16న డిటి కలెక్టర్ (డిఆర్‌ఒ)ని వ్యక్తిగతంగా కలిసారు. అదనపు 57 బోగస్ ఓట్లను తొలగిస్తామనిడిటి కలెక్టర్ కూడా మాకుతెలయచేసారు. 22 జనవరి 2024 జాబితలో బోగస్ ఓటర్లు తొలగించబడతారని ఇఆర్‌ఒ మరియు బిఎల్‌ఒ కూడా ధృవీకరించారు. నేను 14 డిసెంబర్ 2023 న్యూఢిల్లీలో సిఇసిని కలిశాను, ఒక వ్యక్తి ఇంట్లో ఈ 67 ఓట్ల గురించి ఫిర్యాదు చేసాను.సరిదిద్దేందుకు చర్యల తీసుకుంటామన సిఇసి తెలిపారు. కేవలం 5 బోగస్‌ఓట్లు మాత్రమే తొలగించారని, 52బోగస్ ఓట్లు ఒకే ఇంట్లో ఉనానయని గమనించడం ఆశ్చర్యానిక గురిచేసిందని, వరు బోగస్ ఓటర్లందరికి ప్రత్యేక డోర్‌నెంబర్ ఇఆర్1, ఇఆర్2, ఇఆర్3డి మొదలైన వాటిని ఇచ్చారు. యజమాని యొక్క డోర్‌నంబర్‌ను 49-54-8 నుడి 4954-8 ఇఆర్ 2ఇకి మార్చారు. సంబంధితఅధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. లేకుంటే బోగస్,తెలియని అధికరుల మద్దతుతో అధికార పార్టీకి 175/175 సీట్లు వస్తాయని విమర్శించారు. దేవుడే కాపాడాలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్నిఅని మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఆవేదన వ్యక్తం చేసారు.

## వైసీపీ,టీడీపీ బీజేపీతో కుమ్మక్కై రాష్ట్రం నాశనం చేశారు

**విశాఖసిటీ, జనవరి 24 ప్రభాతవార్త**

బీజేపీతో వైసీపీ కంటికి కనిపించని పొత్తు అని, టీడీపీ అందరికీ చెప్పుకుంటూ పెట్టుకున్న పొత్తు అని రెండు పార్టీల వారు బీజేపీ కి తొత్తులుగా మారి వారి భుజాలపై మోస్తూన్నారని ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. బుధవారం ఆమె ఒక హోటల్‌లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. ముందుగా కొంత మంది వైసీపీ నుండి ముఖ్యనాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరే వారికి కండువా కప్పి స్వాగతం పలికారు. కాంగ్రెస్ నగర అధ్యక్షడు గొంపా గోవింద్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకుడు కొయ్యా ప్రసాద్‌రెడ్డి తో పాటు సుమారు 120 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కుమ్మక్కు రాజకీయాలు జరుగుతున్నాయని వాటికి టీడీపీ , వైసీపీ బీజేపీ కుమ్మక్కు రాజకీయాలే నిదర్శనం అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్రం విడిపోయిన తరువాత పది సంత్సరాలు ప్రత్యేకహోదా కల్పిస్తామని చెప్పితే కాదు 15 సంత్సరాలు ప్రత్యేక హోదా కావాలని మాయ మాటలు చెప్పిన బిజేపీ అధికారంలోకి వచ్చిందని అప్పడు అధికారంలో ఉన్న టీడీపీ ప్రత్యేక హోదా కోసం మాట్లాడకుండా ఉండి పేకేజీ అని ప్రజల వద్దకు తీసుకుని చంద్రబాబు వచ్చారని తెలిపారు. అదే సమయంలో అధికారం కోసం వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబు ప్రత్యేక హోదా తీసుకొని రాలేరని తాను అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్రం మెడలు వంచి ప్రత్యేకహోదా తీసుకొని వస్తానని చెప్పి తనకు 25 మంది ఎంపీలు కావలని అడిగారని గుర్తు చేసారు. దీంతో ఆంధ్ర ప్రజలు జగన్‌కు ఎన్నుకోవడంతో అధికారంలోకి వచ్చినతరువాత ఒక్క సారైనా ప్రత్యేక హోదా కోసం గాని పేకేజీ కోసం గాని అడిగిన దాఖలాలు లేవని ఆమె విరుచుకుపడ్డారు. అధికారంలోకి రాకముందు జగన్‌మోహన్‌రెడ్డి ప్రతేక హోదా అని రైల్వే జోన్ అని ఎన్నో చెప్పి వాటికి కోసం పోరాటాలు చేసారని ఇప్పడు ఆ పోరాటాలు ఎక్కడ ఉన్నాయని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ హైయాంలో గంగవరం పోర్టు నిర్మాణం చేపట్టి కొంత వాటా ప్రభుత్వానికి ఉంచి గంగవరం పోర్టుకు అనుమతులు ఇచ్చిన మహానుభావుడు రాజశేఖర్‌రెడ్డి అని ఆమె చెప్పారు. అటువంటి ఆయన కడుపున పుట్టిన కుమారుడు జగన్‌మోహన్‌రెడ్డి ఆ గంగవరం పోర్టు ను సర్వనాశనం చేసి ఆరు వందల కోట్లు రూపాయలకు అమ్మకాలు చేసారని ఆదాని చేతుల్లో పెట్టారని దీంతో ప్రజలకు గంగవరం పోర్టు పూర్తిగా దూరం చేసారని ఆమె ఆవేదన వ్యక్తంచేసారు. ఇందిరాగాంధీ శంఖుస్థాపన చేసిన స్టీల్‌ప్లాంట్‌ను అడ్డగోలుగా అమ్మేస్తానని ప్రకటిస్తే వాటి కోసం మాట్లాడేది లేదని, పోలవరం రాష్ట్రానికి ఒక వరం అని అటువంటి పోలవరం సర్వనాశనం చేసారని, పేకేజీలు తీసుకొనిరాలేరని, ప్రత్యేకహోదా తేలేరని రైతులను ఆదుకోలేరని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. వైసీపీ, టీడీపీ పోవాలని తిరిగి కాంగ్రెస్ అధికాంలోకి వస్తుందని ఆమె ఆశా భావాన్ని వ్యక్తం చేసారు. అప్పట్లో స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి అన్ని కార్యక్రమాలు చేపట్టారంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రాజశేఖరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఆమె తెలియజేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత మన రాష్ట్రాన్ని తుంగలోకి తొక్కిందని అటువంటి పార్టీని బంగాళఖాతంలో కలిపేందుకు ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త నడుంబిగించి ఒక సైనికుడై పోరాటం చేయ్యాలని ఆమె పిలుపు నిచ్చారు. ప్రతీ కార్యకర్త కూడా రెండు నెలలపాటు కష్టపడాల్సిన సమయం ఆశన్నమైందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం, ఏపీ మాజీ మంత్రి రఘువీరా రెడ్డి,ఆంధ్రప్రదేశ్ పీసీసీ మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు. ఏపీసీసీ ఉపాధ్యక్షులు వేగి వెంకటేష్, సోడదాసు సుధాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ నిర్మాణంలో భారతనౌకాదళం పాత్ర

**అంతర్జాతీయ దౌత్యం ద్వారా - మిలన్ 2024**

**విశాఖసిటీ, జనవరి 24 ప్రభాతవార్త**



సముద్రపు డొమైన్, ఒక ముఖ్యమైన గ్లోబల కామన్‌యుగాల నుండి ఖండాలను వంతెన చేయడంలో సహాయపడింది. దీని ప్రపంచవ్యాప్తంగా ఉన్న నౌకాదళాలు సంబంధింత దేశ అంతర్జాతీయ దౌత్య ప్రయత్నాలకు ప్రకాశించే రాయబారులుగా ఉన్నాయి. భారత ఉపఖండం యొక్క వ్యూహాత్మక స్థానం వాణిజ్యం, అంతార్జాతీయ సంబంధాలకు కేంద్ర బిందువుగా మారింది. దీని ద్వారా సంస్కృతులు, వనరులు, ఆస్తులు,ఆలోచనలు స్థిరమైన మార్పిడి జరిగింది. ఇతర దేశాలతో సైనికంగా దౌత్యపరంగా అంతర్జాతీయ సంబంధాలను కొనసాగించడానికి భారత నావికాదళం భారతదేశం యొక్క టెథర్‌గా ఉద్భవించింది. హిందీలో మీటింగ్ (గేదరింగ్) అని అనువదించే మిలాన్ వ్యాయామం 1995 లో ద్వైవార్షిక బహుళజాతి కార్యక్రమంగా ప్రారంభించబడింది. ఇది అండమాన్ నికోబార్ కమాండ్ ఆధ్వర్యంలో 10వ ఎడిషన్ వరకు అభివృద్ధి చెందింది తరువాత 11 వ ఎడిషన్‌తో విశాఖపట్నంకు మారింది. మిలాన్ 24 ఈ వ్యాయామం యొక్క పన్నెండువ ఎడిషన్ ఇది విశాఖలో ఫిబ్రవరి 19 నుండి 27 వరకు నిర్వహించబడుతుంది. 50కి పైగా స్నేహపూర్వక విదేశీ నౌకాదళాలకు ఆహ్వానాలు అందజేయడంతో మిలాన్ 24 దాని అతిపెద్ద బాగస్వామ్యానికి సాక్ష్యమిచ్చే అవకాశం ఉంది. మిలాన్ 24 వ్యాయామం రెండు దశలను కలిగి ఉంటుంది. హార్బర్ దశ, సముద్రదశ, హార్బర్ దశ పాల్గొనే దేశాల మధ్య సాంస్కృతిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ఉద్దేశించబడింది. ఇంటర్నేషనల్ మారిటైమ్ సెమినార్ ఆర్‌బీచ్ లోసిటీ పరేడ్ , స్వావలంబనఎగ్జిబిషన్, సబ్జెక్ట్‌మేటర్ ఎక్స్‌పర్ట్ ఎక్స్చేంజ్. మిలాన్ ఆఫ్‌యంగ్ అధికారులు, వివిధ క్రీడా ఈవెంట్‌లు ఉంటాయి. సముద్రదశలో సముద్రపు గస్తీ విమానాలతో పాటు నౌకలు స్నేహపూర్వక విదేశీ దేశాల జలాంతర్గాములు భారత నావికాదళ విభాగాలతో పాటు పాల్గొంటాయి.ఇది భారీ బల విన్యాసాలు, ఆధునాతన వైమానిక రక్షణ కార్యకలాపాలు, జలంతర్గామి వ్యతిరేక యుద్ధం ఉపరిత వ్యతిరేక కార్యకలాపాలను కలిగి ఉంటుంది. ఇది ఆపరేటర్లు, నిర్వహణదారులు, ప్లానర్లు కార్యనిర్వాహకులుయొక్క పూర్తి స్థాయి నైపుణ్యం సెట్లు బాధ్యతలు కార్యనిర్వాహకుల నైనుణ్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఉంటాయి. ఒక యుద్ధనౌకలో అధికారం ఇది నావికాదళాలకు అత్యుత్తమ అభ్యాసాలు విధానాలను పొందుపరచడానికి నేర్పడానికి వృత్తి పరమైన పరస్పర చర్యల ద్వారా సముద్ర డొమైన్‌లో సిద్ధాంతపరమైన అభ్యాసాన్ని ప్రారంభించే అవకాశాన్ని కూడా ఇస్తుంది.

## వార్డు సచివాలయాలను జాయింట్ సబ్‌రిస్ట్రార్ కార్యాలయాలుగా ఉత్తర్వులు

**విశాఖసిటీ, జనవరి 24 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం కీలక నిర్ణయంతీసుకుంది. రాష్ట్రంలోని గ్రామ వార్డు సచివాలయాలను జాయింట్ సబ్‌రిస్ట్రార్ కార్యాలయాలుగా గుర్తిస్తూ ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేసింది. వీటిలో పంచాయితీ కార్యదర్శులు, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలను జాయింట్ సబ్ రిస్ట్రార్లుగా గుర్తించారు. ఎప్పటి నుండి సచివాలయంలో సేవలు అందుబాటులో ఉంటాయో తొరలోనే తెలియజేయనున్నారు.

## ఫిజిక్స్‌వల్లాతో భగస్వామ్యం చేసుకున్న శామ్‌సంగ్

**జగదాంబ, జనవరి 24, ప్రభాతవార్త**

శ్యామ్‌సంగ్, భారదేశంం అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, శామ్‌సంగ్ ఎడ్యుకేషన్ హబ్‌ను ప్రాంభించింది. ఇది ఫిజిక్స వల్లా సహకారంతో టివికోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఎడ్యుకేషన్ యాప్. ఈ యాప్ 32 అంగడుళాల నుండి 98 అంగుళాల స్క్రీన్ పరిమాణంలో ఉన్న అన్ని శమ్‌సంగ్ టివిలలలో అలాగేశామ్‌సంగ్ స్మార్ట్‌మానిటర్‌సలో అందుబాటులోఉంటుంది. ఎడ్యుకేషన్ హబ్‌యాప్‌శామ్‌సంగ్ టివిలు, స్మార్ట్‌మానిటర్‌లలో 2023 మోడల్‌ల నుండి 2020 మోడల్‌ల వరకు క్రమంగా విడుదల చేయబడుతుంది. అదనంగా ఇది అన్ని 2024శామ్‌సంగ్ టివిలు, స్మార్ట్ మానిటర్‌లలోప్రదరి శ్ంచబడుతుంది. ఆన్‌లైన్ ఎడ్‌టెక్ ప్లాట్‌ఫారం, ఫిజిక్స్ వల్లాతో ప్రత్యేక భాగస్వామ్యం ద్వారాపెద్ద స్క్రీన్‌పై ఆన్‌లైన్ తరగతులక హారయ్యేఅవకాశాన్ని అందించడం ద్వారా విద్యలోతోడ్పడేవిధంగాఇంటిలో టివి పాత్రను మెరుగుపరచడ ఈ చొరవ లక్ష్యం.ఏదైనా ప్రీమియం లైవ్ కోడ్సులను రెండు నెలల వరకు కాంప్లిమెంటరీ వ్యవధిలోచూసే అవకాశం ఉంటుంది.

## పాటి దిబ్బ మూల సంఘం ఆధ్వర్యంలో గౌరమ్మ మేడ ఊరేగింపు

**-ఘనంగా ప్రారంభించిన తెలుగుయువత ప్రధాన కార్యదర్శి కర్రి సాయికృష్ణ**

**మునగపాక, జనవరి 24, ప్రభాతవార్త**

గౌరవమ్మ మేడ ఊరేగింపును ప్రారంభిస్తున్న యలమంచిలి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్ రాష్ట్ర తెలుగుయువత ప్రధాన కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో ప్రతిఏటా సాంప్రదాయ బద్దంగా శ్రీ గౌరి పరమేశ్వరుల మహోత్సవానికి ముందు రైతులు పండించిన పంటను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించడానికి గౌరీ పరమేశ్వరుల మేడ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. దీనిలో భాగంగా బుధవారం సాయంత్రం పాటి దిబ్బ రైతు ఆధ్వర్యంలో గౌరమ్మ మేడను యలమంచిలి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, రాష్ట్ర తెలుగు యువత యువత ప్రధాన కార్యదర్శి కర్రీ సాయికృష్ణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈకార్యక్రమంలో పాటి దిబ్బ మూల రైతు పెంటకోట సూరిబాబు ఆడారి కన్నబాబు దాడి మహాలక్ష్మీ నాయుడు మల్ల అప్పారావు దాడీ వీర పాల్గొన్నారు.

## ధర్డ్ పేజీ టాప్‌లో వాడాలి అప్పన్న ప్రహ్లాద మండపం స్వాధీనం చేసుకోండి

**రాష్ట్ర దేవాదాయశాఖ ఇవోలకు ట్రస్టీ గంట్ల వినతి-అవసరమైన చర్యలు చేపట్టాం -ఇవో**

**విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త**



సింహాచలం దేవస్థానానికి చెందిన ప్రహ్లాద కళా ్యణమండపం సిఆర్పిఎఫ్ నుంచి తక్షణమే స్వాధీనం చేసుకునే దిశగా అవసరమైన మేరకు చర్యలు చేపట్టాలని అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు ఇవో సింగం శ్రీనివాసమూర్తిని కోరారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్‌తో పాటు ప్రభుత్వ పెద్దలకు దశల వారీగా వినతిపత్రాలు పంపించడం జరిగిందని ఇవో కు తెలిపారు. బుధవారం ఇవోను కలిసి ప్రహ్లాద కళ్యాణ మండపానికి సంబందించిన వివరాలను వినతిపత్రం రూపంలో శ్రీనుబాబు అందజేశారు నగరంలోని జగదాంబ జంక్షన్‌లో మహారాణిపేట సర్వేనెంబర్లు 170/2ఏ 176/2ఏ 183/1లో 5957.4 గజాల విస్తీర్ణంలో మండపం కలిగి ఉందని శ్రీనుబాబు తెలియజేశారు అన్ని సదుపాయాలతో కూడిన ఈ కళ్యాణ మండపంలో గతంలో ఎన్నో వివాహాలు శుభకారా ్యలు జరిగేవని చెప్పారు. నగర ప్రజలు ఈకళ్యాణ మండపంను సెంట్ మెంట్‌గా భావించి ఎక్కువ గా తమ శుభకార్యాలకు వినియోగించుకునేవారని పేర్కొన్నారు. తద్వారా దేవస్థానానికి పెద్ద మొత్తంలో ఆదాయం లభించేదని తెలిపారు. అయితే 2013ఏ ప్రిల్ 22న అప్పటి దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు మేరకు కేవలం ఆరు నెలల కాలానికి సంబంధించి ఈ కళా ్యణ మండపాన్ని తాత్కాలిక వసతి సదుపాయం కోసం సిఆర్‌పిఎఫ్‌కి కేటాయించడం జరిగిందని వినతిప్రతంలో పొందుపరిచారు. ఇందు కోసం ప్రతీరోజు 20 వేలు చొప్పున అద్దె చెల్లించాల్సి ఉండగా2013 నుంచి నేటి వరకు కూడడా వేర్వేరు కారణాలతో సిఆర్పిఎఫ్ ప్రహ్లాద్ మండపం ప్రాంగణం ఖాళీ చేయలేదని పేర్కొన్నారు. అంతేకాకుండా దేవస్థానానికి అప్పటి నుంచి ఇప్పటి వరకు అసలు రూ. 4,88,34,300 వడ్డీ రూ. 1,34,19,000 కలిపి మొత్తం రూ. 6.22కోట్లకు పైగా అద్దె బకాయిలు చెల్లించాల్సి ఉందని 2021 జూన్ 30నాటికి ఈ మొత్తం చెల్లించాల్సి ఉండగా తాజాగా నేటివకి మరింత బకాయిలు పెరిగి ఉన్నట్లు ఇవోకు చెప్పారు. మరో వైపు ఏళ్ల తరబడి ఈ కళ్యాణ మండపం ఖాళీ చేయకుండా కనీసం అద్దెలు చెల్లించకుండా సిఆర్పిఎఫ్ కొనసాగుతుండడం పట్ల దేవస్థానం వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయని వివరించారు. సిఆర్పిఎఫ్ వ్యవహరిస్తుందన్నారు. వారిఇ ప్రత్యామ్నాయం చూపించి తిరిగి దేవస్థానానికి ఈ కళ్యాణ మండపం అప్పగించే విధంగా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఇందుకు ఇవో శ్రీనివాసమూర్తి సానుకూలంగా స్పందించారు వీలైనంత త్వరలో ప్రహ్లాద కళ్యాణమండపం స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. స్థానాచార్యులు టిపిరాజగోపాల్ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు తదితరులు ఇవోతో దీంతో పాటు పలు అంశాలపై చర్చించారు.

## సమాజంలో అందరికీ సమాన అవకాశాలు



**గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్**

**విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త**

సమాజంలో అందరికీ సమాన అవకాశాలు లభించినప్పుడు దేశ ప్రజా స్వామ్యం మరింతగా బలోపేతం అవుతుందని గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో జరిగిన సంవాద్ ప్రారంభోత్సవంలో ఆయన భారతదేశంలో ప్రజాస్వామం మరియు రాజ్యాంగం అనే అంశంపై బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత రాజకీయ నాయకులపైన ఉందని ఆయన పేర్కొన్నారు. ఉన్నత ఆశయాలు గల వ్యక్తుల సమూహం రాజకీయ వ్యవస్థలో పెరగినప్పుడే సమాజంలో మార్పు ముఖ్యంగా రాజ్యాంగ బద్ధంగా దేశం పురోభివృద్ధి సాధిస్తుందని అభిప్రాయపడ్డారు. రాజకీయ నాయకులు ప్రజల విశ్వాషానిన చురగోనడంతో పాటు వారికి గల నమ్మకాన్ని సడలనీయ కూడదని పేర్కొన్నారు. సమాజంలో మార్పుని కోరుకునే వ్యక్తిగా తాను రాజకీయాలలోకి ప్రవేశించినట్లు శ్రీభరత్ వెల్లడించారు. ప్రజావాణిని చట్ట సభలలో వినిపించాలన్నది తన ఆకాంక్ష అని తెలిపారు. కార్య క్రమానికి గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిట్సీ అండ్ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ బండి కామయ్య అధ్యక్షత వహించారు డైరెక్టర్ ప్రొఫెసర్ చిన్నయ్య సూరి భారతదేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఉన్నతిని కాలానుగుణంగా వస్తున్న మార్పులను వివరించారు అలాగూ సంవాద్ ఉద్దేశ్యాన్ని తెలియజేశారు.

## కాంగ్రెస గూటికి జాతీయ క్రికెటర్ కమలాకర్

**విశాఖసిటీ, జనవరి 24 ప్రభాతవార్త**



జాతీయ క్రికెటర్ జై సమక్యంధ్ర పార్టీ తరుపున ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేసినటువంటి జీవివిఎస్ కమలాకర్ బుధవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. షర్మిల కమలాకర్‌కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ తాను గత 15 ఏళ్లగా రాజకీయంలో ప్రత్యక్షంగా ఉన్నానని ఉత్తర నియోజవర్గంలో చాలా వరకు అభివృద్ధి పనులు చేశానని తన చారిటబుల్ ట్రస్ట్ నుండి ఎంతోమంది పేదలకు అన్నదానం పేద క్రిడాకారులకుతన వంతు సాయం చేశాని తెలిపారు.

## ప్రతి ఇంటికి ఇంటెర్నెట్ సౌఖర్యం అందించడమే ఏపీ ఫైబర్‌నెట్ లక్ష్యం

**ఏపి ఫైబర్ నెట్ జిల్లా మేనేజర్ గంట మోహనరావు**

**విశాఖసిటీ, జనవరి 24 ప్రభాతవార్త**



నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ అవసరమైన ఈ రోజుల్లో ఇంటింటికి ఇంటర్నేట్ అను బృహత్తర ప్రభుత్వ కార్యక్రమంలో కేబుల్ ఆపరేటర్లు అందరు భాగస్వాములు కావాలని ఏపి ఫైబర్‌నెట్ జిల్లా మేనేజర్ గంట మోహనరావు పేర్కొన్నారు. ఏపీ ఫైబర్ నెట్ 190 లకే వినియోగదారులకు ఇంటర్నేట్ ప్యాకేజీ అందిస్తుంది. అని అంతే కాకుండా ప్రతి గ్రామ పంచాయితీ ఆఫీస్‌నంది ఓఎల్‌టీ ఏర్పాటు చేయ్యడం జరిగిందని అన్నారు.,

## పండుని పరామర్శించిన టీడీపీ నాయకులు కీలారి బాచి నేని



ఎటపాక, జనవరి 24, ప్రభాతవార్త

అనారోగ్యం కారణంగా హాస్పిటల్‌లో చికిత్స పొంది అనంతరం తన స్వగృహ నికి అయిన ఇందుకూరు 1 మంటూరు ఆర్ అండ్ ఆర్ కాలనిలో తమ నివాసంలో పరామర్శించిన మాజీ మండల అధ్యక్షులు ముంగ్రు మధుసూధన్‌రావు జిల్లా నాయకులు కిలారి వెంకటేశ్వరరావు ప్రముఖ వ్యాపారవేత్త, బాచినేని రామకృష్ణ ముప్పాళ్ళ జగదీశ్వర్ రావు తెలుగు రైతు నాయకులు, ఇరేటి బ్రాహ్మజీ అడబాల వీర భద్రం రాంబాబు రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చవలం శివరామకృష్ణ, మాజీ ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు మొదలగు వారు ఉన్నారు. ఆరోగ్య రీత్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించడం సూచించారు.

## ఏఎల్ పురం హైస్కూల్లో ట్యాబ్‌లు పంపిణీ



గొలుగొండ, జనవరి 24, ప్రభాతవార్త

ఏఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.నాగభూషణం అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించే ట్యాబ్‌లను గ్రామ సర్పంచ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత, ఎంపీపీ గజ్జలపు మాణికుమారి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ముందస్తు ఆలోచనతో ఆధునిక విద్యను ప్రభుత్వ పాఠశాలలకు చేరువ చేసేందుకే ఈ కార్యక్రమంకు శ్రీకారం చుట్టారన్నారు. విద్యార్థులల్లో పోటీ చేసుకుంటా పెరగాలి ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో అనేక విప్లవత్మాకమైన మార్పులు తీసుకొని వచ్చారాని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని కోరారు. అనంతరం గ్రామ సర్పంచ్ లోచల సుజాత స్వయంగా మధ్యహన భోజనం రుచి చూసి నిర్వాహకులకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి బుల్లి ప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్లు, రుణ యాప్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఏసైబర్ నేరాలపై రెండో రోజు సదస్సులో సీబీఐ ఎస్పీ మురళీ రంభ

విశాఖపట్టణం, జనవరి 24, ప్రభాతవార్త



సైబర్ నేరగాళ్లు, రుణ యాప్ పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని, పొరపాట్లు చేసి సైబర్ ఉచ్చులో పడొద్దని సీబీఐ విశాఖపట్టణం విభాగం ఎస్పీ మురళీ రంభ సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించే నిమిత్తం సీబీఐ విశాఖపట్టణం ఆర్బో ఆధ్వర్యంలో ఏయూలోని వైవీ ఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన రెండు రోజుల సదస్సులో భాగంగా బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనేక రూపాల్లో సైబర్ నేరాలు చోటు చేసుకుంటున్నాయని అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ మనల్ని మనమే కాపాడుకోవాలని హితవు పలికారు. ఆధునిక సాంకేతిక పరికరాలను వినియోగించే క్రమంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వ్యక్తిగత సమాచారాన్ని, ఓటీపీలను ఇతరులతో పంచుకోవదానికి సూచించారు. అనుకోకుండా సైబర్ వలలో పడి చాలా మంది అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా రుణ యాప్ ఉచ్చులో పడి ఆర్థికంగా నలిగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది భోగస్ కంపెనీల పేరుతో ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కొన్ని బ్యాంకుల్లో, కార్యాలయాల్లో కింది స్థాయి సిబ్బందికి అధికారిక పాస్ వర్డులు చెప్పటం వల్ల కూడా ఆర్థిక మోసాలు జరుగుతున్నాయని ఎన్నో కేసుల విచారణలో ఇలాంటి విషయాలు వెలుగులోకి వచ్చాయని ఆయన గుర్తు చేశారు. రెండో రోజు సదస్సులో ఎస్బీఐ డీజీఎం పంకజ్ కుమార్, ఆంధ్ర విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ స్టీఫెన్, ఇన్కమ్ టాక్స్ కమిషనర్ మూర్తి నాయక్ విశిష్ట అతిథులుగా పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా సదస్సు ఉద్దేశాలను, ప్రయోజనాలను సీబీఐ విశాఖపట్టణం ఆర్బో అదనపు ఎస్పీ రవి వర్మ వివరించారు. కార్యక్రమంలో పోలీస్, వివిధ బ్యాంకుల అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## మందుకొట్టి బళ్లు నడిపినోళ్ళకు బెండు తీస్తున్నారు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో డ్రంక్ అండ్ డ్రైవర్లపై పోలీసులు కొరడా ఝుళిపించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వి‌చారిని పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరిచారు. ఈ మేరకు తాజాగా పోలీసులకు చిక్కిన వారిలో ముగ్గురికి జైలు శిక్ష మరికొంత మందికి అపరాధ రుసుము విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. నగర పోలీసు కమిషనర్ ఏ.రవిశంకర్ ఆదేశాలతో నగరంలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ త్రాగి మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిపై క్రమం తప్పకుండా కేసులు నమోదు చేస్తున్న విషయం విధితమే. ఈ మేరకు బుధవారం గోపాలపట్నం, పెందుర్తి, మల్కాపురం, ఎమ్మార్ పేట, వన్ టౌన్, టూ టౌన్, గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలలో నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన వారిని కోర్టు వారి ఎదుట హాజరుపరచగా సంబంధిత మేజిస్ట్రేట్ వారు 83 మందికి రూ.3,18,500ల జరిమానా, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకరికి 21 రోజులు, ఇద్దరికీ 7 రోజులు జైలు శిక్ష విధించారు. కావునా త్రాగి డ్రైవ్ చేయడం వలన ప్రాణాలే పణంగా పెట్టాలని, కుటుంబసభ్యులకు ఇది తీరని శోకాలను మిగులుస్తుందని, వాహనదారులు, వాహనముల నడుపుతున్నప్పుడు మద్యం మత్తుకి దూరంగా ఉంటూ, అప్రమత్తంగా ఉండాలని తద్వారా వాహనదారులు తమ, పాదచారుల భద్రత కాపాడాలని, మద్యం సేవించి వాహనం నడుపుతూ జైలు శిక్షల ద్వారా వారి భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని నగర పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం పెద్ద దొంగ

### విశాఖ ఉక్కు -ఆంధ్రుల హక్కు -విశాఖ ఉక్కు నిరసన దీక్షకు సంఘీభావం -విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలో కొనసాగేలా కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చేరుస్తాం : ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

గాజువాక, జనవరి 24,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఒక పెద్ద దొంగ అని, విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అని,విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలో కొనసాగేలా కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చేరుస్తామని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి ఉక్కు కార్మికులకు హామీ ఇచ్చారు. రాష్ట్ర పీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి తొలిసారి విశాఖ విచ్చేసిన ఆమె బుధవారం కుర్మన్నపాలెం వద్ద ఉక్కు కార్మికులు చేస్తున్న విశాఖ ఉక్కు నిరసన దీక్షను సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా షర్మిల రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఉన్నంత వరకు విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటుపరం కాదు,కాంగ్రెస్ పార్టీ ఒప్పుకోదు అని అన్నారు. నేను రాహుల్ గాంధీని కలిశాను, రాహుల్ గాంధీతో మాట కూడా ఇప్పిస్తా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో కూడా ఈ అంశాన్ని చేర్చ బోతోంది. ప్రైవేటీకరణపై పోరాటాన్ని కాంగ్రెస్ పార్టీ తరుపున ఉధృతం చేస్తాం అని అన్నారు. 30వేల కుటుంబాలు పక్షాన పోట్లాడుతాం, ఈ ప్రాజెక్ట్ నిలబడటానికి ఐరన్ ఓర్ ఇప్పించేందుకు కృషి చేస్తాం అని అన్నారు. ఉద్యోగాలు రాక 8 వేల మంది నిర్వాసితులకు ఉద్యోగాలు ఇప్పించేలా పోరాటం చేస్తామని అన్నారు. సపోర్ట్ సిస్టంగా కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని అన్నారు. కేంద్రం, రాష్ట్రం విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని అనుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విశాఖ స్టీల్ లాభాల్లో ఉంది. 3 మిలియన్ టన్నులు ఉన్న ఉత్పత్తిని 7 మిలియన్ టన్నుల ఉత్పత్తికి పెంచారని అన్నారు. ఐరన్ ఓవర్ ఇవ్వకుండా విశాఖ స్టీల్ ఫ్యాక్టరీకి కాళ్ళు చేతులు విరిచేశారు. నష్టాల పేరు చెప్పి ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారు. ఇక్కడ ఉన్న ప్రభుత్వాలకి చెప్పుకుంటారు. ఇక్కడ ఉన్న జింక్ ఫ్యాక్టరీని వేదాంతకి ఇచ్చారు.జింక్ ఫ్యాక్టరీ కాస్త రియల్ ఎస్టేట్ అయిందని ఘాటు వ్యాఖ్యలు చేసారు. అనంతరం ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉక్కు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి జేడీ శీలం, మాజీమంత్రి రఘువీరారెడ్డి, మాజీ పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, నాయకులు కొయ్య ప్రసాద్ రెడ్డి, పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, కన్వీనర్ కేఎస్ఎన్ రావు, కో కన్వీనర్లు అయోధ్య రాం, నీరుకొండ రామచంద్రరావు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల జోలికొస్తే కార్మిక సత్తా చూపిస్తాం

### ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్



గాజువాక, జనవరి 24, ప్రభాతవార్త

కార్మికులను ఇబ్బందులకు గురిచేసేందుకు యాజమాన్యం కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందని, ఇది మంచి పద్ధతి కాదని, కార్మికుల జోలికొస్తే కార్మిక సత్తా చూపుతామని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. ఎల్ఎంఎంఎం పార్కులో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్ఐఎన్ కార్మికులకు వేతన సవరణ జరగలేదని, ఇందుకు గత, ప్రస్తుత గుర్తింపు సంఘాల అలసత్వమన్నారు. చేతకాకపోతే కార్మికులకు క్షమాపణ చెప్పి ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన ఎన్ జెసిఎస్ గుర్తింపు యూనియన్ యాజమాన్యంపై ఒత్తిడి తేలేకపోయిందని, దీంతో కార్మికులకు నూతన వేతనాలు కలగానే మిగిలిపోయిందని యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని ఆరోపించారు. కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే రానున్న కాలంలో ఆందోళన చేస్తామని, ఇందుకు కార్మికులు సిద్ధంగా ఉండాలని ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేవరకు ఉద్యమాలు చేస్తామని, కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, నాయకులు కారుకూరు, బీఎన్.రాజు, ఎస్ఎస్.నాయుడు, బీఎంకె.నాయక్, పీవీ. నగేష్, పోతారెడ్డి, కొమ్ము ప్రసాద్, మంత్రి గోపీనారాయణ, వరహాలబాబు, జీవీ.సుబ్బయ్య, గంటా కామ రాజు, పీవీ.రమణమూర్తి, కోరాడ వెంకటరావు, జెర్రిపోతుల మోహనకుమార్, సిరసపల్లి నర్సింగరావు, వైవి.సుబ్బారావు, ధర్మిరెడ్డి మధు, గంగవరం గోపి, ఉమామహేశ్వరరావు, ముకుందరావు, రామిరెడ్డి పాల్గొన్నారు.

## చంద్రబాబు ఇచ్చేవి హామీలు అమలు సాధ్యమయ్యేవేనా?

### పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి





పాడేరు,జనవరి24, ప్రభాతవార్త

18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తానన్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు హామీ అమలు సాధ్యమయ్యేనా అని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. 18 నుంచి 59 ఏళ్ల వరకు ఉన్న మహిళలందరికీ 1500 చొప్పున ఇచ్చుకుంటూ పోతే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమవుతుందని ఆమె నిలదీశారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు అంటే అంత మందికీ అమ్మ ఒడి ఇవ్వడం ఏ రకంగా సాధ్యమో చెప్పాలని చంద్రబాబునాయుడు నిలదీశారు. అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసగించడం చంద్రబాబుకు పరిపాటిగా మారిందని తెలిపారు. అమలు కాని హామీలు అమలు చేయగలిగే హామీలు ఎవరిస్తున్నారన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. పాడేరులోని వైఎస్సార్ ఆసరా విజయోత్సవ సభ ను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాడేరు మండలానికి సంబంధించి వైఎస్సార్ ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా పక్షాన నిలబడ్డ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పాడేరు మండలానికి వైయస్సార్ ఆసరా కింద 213 సంఘాలకు గానూ 2,217 మంది సభ్యులకు మూడు కోట్ల 39 లక్షలు వరకు అందించడం జరిగిందన్నారు. నాలుగో విడత కింద రూ.90లక్షలు వచ్చినట్లుగా తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అక్కచెల్లెళ్లకు రూ.25,500 కోట్లు మాఫీ చేసే అక్కాచెల్లెళ్లకు అండగా నిలబడ్డారన్నారు. మనకు మంచి చేసే నాయకుడిని మాత్రమే మనకున్నటువంటి ఏకైక ఆయుధం ఓటు హక్కు ద్వారా మనం ఎన్నుకునే అవకాశం ఉందని అందువల్ల వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. డ్వాక్రా అక్క చెల్లెమ్మల తరఫున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన దానికి కట్టుబడి ఈరోజు నాలుగు దఫాల్లో మాఫీ చేశారని చెప్పారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు డ్వాక్రా రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని బూటకపు హామీ ఇచ్చి వాళ్ల ఓట్లను పొంది అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆ రోజుల్లో అది అమలు సాధ్యం కాదని చెప్పిన 2019 ఎన్నికల్లో మాత్రం దాన్ని ఏ విధంగా పరిష్కరించాలన్న కోణంలో ఆలోచన చేసి దఫదఫాలుగా రుణాలు మాఫీ చేసేందుకు హామీ ఇచ్చి ఈరోజు నాలుగు దఫాల్లో పూర్తిగా మాఫీ చేసినటువంటి వ్యక్తిజగన్ అన్నారు. ఫిబ్రవరి 5వ తేదీన వైఎస్సార్ చేయూత నాలుగవ విడత డబ్బుల్ని కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. 40 నుంచి 60 సంవత్సరాల లోపల ఉన్న ప్రతి మహిళకు రూ.18,750 అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడి మురళి, వైసిపి పాడేరు సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వర రాజు, ఎంపీపీ సోనారి రత్నకుమారి, డిఎబి చైర్మన్ మినుముల సరస్వతి, ఎఎంసి కూతంగి సూరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు సిదరి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిదరి మంగళన్న దొర, జిల్లా కార్యవర్గ సభ్యులు సిరగం దశమూర్తి, జిల్లా పంచాయితీరాజ్ విభాగ సభ్యులు గబ్బాడ చిట్టిబాబు, సర్పంచుల పోరం అధ్యక్షులు వనుగు బసవన్న దొర, సర్పంచులు వంతల రాంబాబు, గొల్లోరి నీలకంఠం, కుర్రబోయిన సన్ని బాబు, వంతల బొంజుబాబు, వంతల సీతమ్మ, మాదల రమణమ్మ, ఎంపిటిసిలు కుంతూరు నరసింహ మూర్తి, గిడ్డి విజయలక్ష్మి, లకే రామకృష్ణ, తూపూరు ఎర్రయమ్మ, మండల ఉపాధ్యక్షులు పసుపుల సత్యనారాయణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలే భావితరాలకు మార్గదర్శకులుగా నిలవాలి

హుకుంపేట,జనవరి 24, ప్రభాతవార్త



బాలికలే భావితరాలకు మార్గదర్శకులుగా నిలవాలని ఐ.టి.డి.ఎ. ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో గల జిటిడబ్ల్యుఏ (గర్ల్స్) పాఠశాలలో అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలికల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు విద్యార్థి దశనుంచి ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత పదవులు అలంకరించి భావితరాలకు మార్గదర్శకులుగా నిలవాలన్నారు. నేటి సమాజంలో బాలికలకు చిన్నతనంలో తల్లితండ్రులు వివాహంచేయడం వలన అనేక గర్భశోక సమస్యలు ఉత్పన్నమవుతుందన్నారు. చిన్నతనంలో వివాహం చేయడానికి ప్రయత్నించినట్లయితే మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషను సమాచారం అందించలన్నారు. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలకు చిన్న చూపు చూడడం తగదన్నారు. నేడు అన్ని రంగాలలో పురుషులకు దీటుగా స్త్రీలు అనేక సేవలందిస్తున్నారన్నారనీ తెలిపారు. రాబోయే రోజుల్లో వారి యొక్క హక్కులు,స్వేచ్ఛ ఎలా కోల్పోతున్నారో తెలుసుకోవాలని అలాగే సామాజికంగా ఎలా వెనుకబడుతున్నారో తెలుసుకుంటే చదువు ద్వారా వాటిన అధిగమించవచ్చని పేర్కొన్నారు. గ్రామాలలో తల్లిదండ్రుల నిరక్షరాసులు కావడం వలన చిన్నతనంలోనే వివాహాలు చేస్తున్నారని మీరు మంచి చదువులు చదివి గ్రామాల్లో అవగాహన కార్యక్రమం ద్వారా వాటి అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ సురేష్, ప్రోగ్రాం క్లస్టర్ కో-ఆర్డినేటర్ వినోద్ పావని ధనలక్ష్మి, హెచ్ఎం మీనా తదితరులు పాల్గొన్నారు.

## 25న జనసేన పార్టీ ఆధ్వర్యంలో బీసీ సదస్సు

### జనసేన తెదాపా ప్రభుత్వంలో బీసీలను పూర్తి స్థాయిలో ఆదుకుంటాము



చోడవరం, జనవరి 24, ప్రభాతవార్త

చోడవరం నియోజవర్గంలో ఉన్న వెనుకబడిన తరగతుల కులాలకు సంబంధించిన ప్రజలకు ప్రస్తుత వైసిపి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అన్యాయం జరిగింది. వారికి సంబంధించిన పథకాలను పూర్తిగా ఆపివేసి వారిని మరింత ఇబ్బందుల్లోకి నెట్టేసింది. దీనిని ఖండిస్తూ వచ్చే జనసేన తెలుగుదేశం ప్రభుత్వంలో వెనుకబడిన కులాల ప్రజలకు పూర్తిస్థాయిలో అభివృద్ధిని చేసి చూపిస్తామని భరోసా ఇవ్వడానికి దానికి సంబంధించిన కార్యాచరణ రూపొం దించడానికి నియోజకవర్గ బీసీ సదస్సును అంభేరుపురం గ్రామంలో ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమానికి బీసీ సోదర సోదరీమణులందరూ రావాలని జనసేన పార్టీ ఇంచార్జ్ పీవీఎస్ ఎన్.రాజు కోరారు.



## డిఎఫ్ఓగా బాధ్యతలు చేపట్టిన జగన్నాథ సింగ్

నర్సీపట్నం, జనవరి 24, ప్రభాతవార్త

నర్సీపట్నం డిఎఫ్ఓ జగన్నాథ్ సింగ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన డీఎస్ఓ రాజారావు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడి సస్పెండ్ అయ్యారు. ఏపీఎఫిసి డిఎంగా పనిచేస్తున్న జగన్నాథ్ సింగ్ను డీఎఫ్ఎగా నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వులు జారీ చేసిన నెల రోజుల అనంతరం జగన్నాథ్ సింగ్ బాధ్యతలు స్వీకరించారు.

## నాసిరకం రోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

హుకుంపేట, జనవరి 24, ప్రభాతవార్త



డోంకిన వలస జంక్షన్ నుంచీ గేదెల పాడు గ్రామం వరకు 5 కిలోమీటర్లు మేర తారు రోడ్డుని నాసిరకంగా నిర్మించిన కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ గిరిజన మోర్చా మేధావుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కురుస పార్వతమ్మ డిమాండ్ చేశారు. బుధవారం హుకుంపేట మండలంలోని జర్రకొండ పంచాయతీ గేదెల పాడు గ్రామాన్ని స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాసిరకంగా నిర్మించిన తారు రోడ్డుని పరిశీలిం చాలని గ్రామస్తుల పిర్యాదు మేరకు గేదెల పాడు గ్రామంలో నిర్మించిన తారు రోడ్డు నీ పరిశీలించి నట్లు తెలిపారు. ఎన్‌ఆర్ఈజిఎస్ కేంద్ర ప్రభుత్వ నిధులు సుమారు రూ.2 కోట్లతో నిర్మించిన తారు రోడ్డు మున్నాళ్ళ ముచ్చటగా మిగిలిందన్నారు. రోడ్డు నిర్మించి 10 రోజుల్లోనే రోడ్డు మధ్యలో గడ్డి మొక్కలు మొలిచాయని, కాళీతో గట్టిగ కెలికితే ముక్కలు ముక్కలుగా రోడ్డు ఊడి వస్తుందన్నారు. 75 సంవత్సరాల తరువాత గ్రామానికి రోడ్డు మంజూరు ఐతే ఈ విధంగా గుత్తేదారు నిర్లక్ష్యంతో నాసిరకంగా రోడ్డు నిర్మించడం శోచనీయం అన్నారు. సంబంధిత జిల్లా ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే ఈ విధంగా రోడ్డు నిర్మాణం జరిగిందనీ ఆరోపించారు. ఇంత జరిగిన స్థానిక గ్రామాల గిరిజన ప్రజలు ఆందోళనలు చేస్తున్నారు తప్ప, వీరి ఓట్ల తో గెలిచినా స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ సమస్య పై మాట్లాడక పోవటంపై పలు అనుమానాలకు దారి తీస్తుందన్నారు. నాసిరకంగా రోడ్డు నిర్మించి 2 కోట్ల ప్రజాధనం వృధా చేసిన కాంటాక్టర్‌పై జిల్లా కలెక్టర్‌కి బీజేపీ తరుపున పిర్యాదు చేస్తామని తెలిపారు, మిగతా గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న పథకాలైన నాణ్యతతో నిర్మించేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు, మఠం సర్పంచ్ శాంతకుమారి, బీజేపీ మండల నాయకులు సింహాచలం, సింహాద్రి, గేదెల పాడు గ్రామ ప్రజలు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాటి దిబ్బ మూల సంఘం ఆధ్వర్యంలో గౌరమ్మ మేడ

### గౌరమ్మ మేడ ఊరేగింపు ప్రారంభిస్తున్న రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్రి సాయి కృష్ణ, యలమంచిలి నియోజకవర్గం అధ్యక్షులు పెంటకోట విజయ్

మునగపాక, జనవరి 24 ప్రభాతవార్త



ప్రతి ఏట సాంప్రదాయ బద్దంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల మహెూత్సవానికి ముందు రైతులు పండించిన పంటను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించడానికి గౌరీ పరమేశ్వరుల మేడ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. దీనిలో భాగంగా బుధవారం సాయంత్రం పాటి దిబ్బరైతు ఆధ్వర్యంలో గౌరమ్మ మేడను రాష్ట్ర తెలుగు యువత యువత ప్రధాన కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ,యలమంచిలి నియోజకవర్గం అధ్యక్షులు పెంటకోట విజయ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాటి దిబ్బ మూల రైతులు పెంటకోట సూరిబాబు, ఆడారి కన్నబాబు, దాడి మహాలక్ష్మి నాయుడు, మళ్ల అప్పారావు, దాడి వీర పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఆసరా కొంతమందికేనా - పథకం కేంద్ర ప్రభుత్వాన్నిది కాదా?



### టిడిపి అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి సివేరి దొన్నుదొర

అరకులోయ, జనవరి 24, ప్రభాతవార్త

డ్వాక్రా సంఘాలకు ఏదో మేలు చేసినట్టు ఊరూరా సంబరాలు చేస్తున్న జగన్మోహన్ రెడ్డి వాళ్ళని నిలువునా మోసం చేశారని టిడిపి అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి సివేరి దొన్నుదొర తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ చంద్రన్న హయాంలో పొదుపు మహిళలకు సున్నా వడ్డీ ఐదు లక్షలకు వర్తింపజేశారని, అయితే జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే దాన్ని 10 లక్షలకు పెంచుతాను నమ్మించి మహిళల ఓట్లు పొందాడని, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని 3 లక్షలకే కుదించి మోసం చేశారన్నారు. వైఎస్సార్ ఆసరా కింద డ్వాక్రా అక్కా చెల్లెమ్మలకు ఇస్తున్న సున్నా వడ్డీ కేంద్రమే భరిస్తుంది తప్ప జగన్మోహన్ రెడ్డి రూపాయి కూడా ఇవ్వలేదని అటువంటప్పుడు సంబరాలు దేనికోసం అన్నారు. రాష్ట్రంలో కోటి 14 లక్షల మంది డ్వాక్రా మహిళలు ఉంటే 79లక్షల మందికి మాత్రమే వైఎస్సార్ ఆసరా ఇవ్వడం వెనుక మోసం ఉందా? లేదా? అని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. వృద్ధాప్యంలో ఆదుకుంటాయని డ్వాక్రా మహిళలు దాచుకున్న 2018 కోట్ల అభయహస్తం నిధులను తన మేనిఫెస్టో అమలు కోసం మళ్ళించడం దుర్మార్గం కాదా? ఇది డ్వాక్రా అక్కమా చెల్లెమ్మలను మోసం చేయడం కాదా? అని ప్రశ్నించారు. 45 ఏళ్లకే పెన్షన్ ఇస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి గెలిచిన తర్వాత మడం తిప్పిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. నిత్యావసర ధరలు భారీ ఎత్తున పెరిగిపోయాయని ఏది కొని తినాలన్న భయపడే పరిస్థితులు జగన్మోహన్ రెడ్డి సృష్టించారన్నారు. టిడిపి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీని పక్కగా అమలు చేసినా డ్వాక్రా సంఘాలను తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు మోసం చేశారని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. డ్వాక్రా సంఘాల్లో ఉన్న ప్రతి సభ్యులకి సమ న్యాయం చేయాలన్న లక్ష్యంతో పసుపు, కుంకుమ పేరుతో 2018-19 నాటికి 10 వేల కోట్లు చెల్లించారని, వడ్డీ రాయితీ కింద 2 వేల 514 కోట్లు తెలుగుదేశం ప్రభుత్వం చెల్లించిన విషయం నిజమా కాదా అని ఆయన ప్రశ్నించారు. అయినా టిడిపి రుణమాఫీ చేయలేదంటూ జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఈ విషయాన్ని ప్రజలంతా గమనించాలని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మహిళలు సాగిస్తున్న ప్రగతి పథానికి తెలుగుదేశం ప్రభుత్వం వేసిన పునాదులే కారణమని, మహిళలకు ఆస్తి హక్కు, రాజకీయంగా 9శాతం రిజర్వేషన్లు, స్త్రీ అభ్యున్నతికి పద్మావతి మహిళల యూనివర్సిటీ ఏర్పాటు, స్థానిక సంస్థలు, కళాశాలల ఉద్యోగాల్లో 33శాతం రిజర్వేషన్లు అమలు చేసింది తెలుగుదేశమేనన్నారు. దేశంలోనే తొలిసారిగా దళిత మహిళలకు స్పీకర్ పదవి ఇచ్చింది చంద్రబాబునాయుడన్నారు. మహిళా కండక్టర్ నియామకం, దీపం పథకం కింద 65 లక్ష గ్యాస్ కనెక్షన్‌లు వంటి మరెన్నో పథకాలు విజయవంతంగా తెలుగుదేశం మాత్రమే అమలు చేసిందన్నారు. గతంలో టిడిపి హయంలో సంక్షేమ పథకాలు అమలు అయితే నేడు వైసిపి అనేక పథకాలను రద్దు చేసిందని చెప్పారు. ముఖ్యంగా ఏపీలో వైసిపి పాలనలో నేరాలు-ఘోరాలు కూడా పెరిగాయని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి పాలపై ప్రజలు విసుగు చెంది ఉన్నారని, రాబోయేది టిడిపి ప్రభుత్వమని దొన్ను దొర ఆశా భావాన్ని వ్యక్తం చేశారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



పీఎం పాలెం, జనవరి 24, ప్రభాతవార్త

డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి ఆదేశానుసారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో సీతమ్మధార ప్రాంతం పి అండ్ టి కోలనీలో గల ఎన్ఎంహెచ్‌సి స్కూల్ నందు పిసి అండ్ పిఎన్‌డిటి యాక్ట్ (లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం)పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ చట్టం గురించి తెలియచేస్తూ స్త్రీ, పురుషులు సమానమని కాని ఈ నిష్పత్తి రాష్ట్రంలో 936 ఉండగా మన విశాఖపట్నం జిల్లాలో 940గా ఉన్నదని, జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవం జరుపుకోవడం జరిగిందని తెలియచేస్తూ, బేటి బచావో -బేటి పఢావో అను నినాదంతో అందరూ పనిచేయాలని, స్కూల్‌లో ఉన్న పిల్లలతో లింగ బేధం ఉండకూడదని తెలియచేయాలని, బాలికలు చదువుకోవడం వలన తను ఉన్నత స్థితిలోకి రావడమే కాకుండా కుటుంబాన్ని అంతా అభివృద్ధి పదంలో పయనించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ పిసి అండ్ పిఎన్‌డిటి చట్టం లక్ష్యం, దానివలన ఉండే లాభాలు జిల్లాలో జరుగు జిల్లా స్థాయి సమావేశంలు అందరూ తెలుసుకోవాలని తెలిపారు. ప్రోగ్రాం అధికారులు, డా.సమత, డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్, ఆర్.బి.ఎస్.కె. ప్రాధమిక ఆరోగ్య కేంద్రవైద్యులు, ఆరోగ్యసిబ్బంది, స్కూల్ ఉపాధ్యాయులు, స్కూల్ పిల్లలు, పాల్గొన్నారు.

## సీనియర్ కార్యకర్తలతో మమేకమవుత్తున్న వైవి సుబ్బారెడ్డి

### నేతలు కాదు నాయకుడే ముఖ్యం -కార్యకర్తలే పార్టీకి వెన్నుముక్క -సీనియర్ కార్యకర్తలను కలుపుకుంటూ పోవాలి : వైవి సుబ్బారెడ్డిని కలిసిన రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ నంబాళ్ల రాజేష్ కుమార్

మాధవధార, జనవరి 24, ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలతో విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, అల్లూరి సీతారామ రాజు జిల్లాల ఇన్‌చార్జ్ డా. వైవీ సుబ్బారెడ్డిని ఆయన నివాసంలో మమేకమవత్తు పార్టీ సీనియర్ కార్యకర్తలకు అండగా ఉంటుందని, కార్యకర్తలే పార్టీకి వెన్నుముక్క అని అన్నారు. ఇందులో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ నంబాళ్ల రాజేష్ కుమార్ బుధవారం మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాతో సత్కరించి డిజిటల్ హనుమాన్ చాలీసా అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి వెన్నుముక్క అని సీనియర్ కార్యకర్తలను కలుపుకుంటూ పోవాలని ఇప్పటికే సూచనలు ఇవ్వడం జరిగిందని, పార్టీ సీనియర్ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా నంబాళ్ల రాజేష్ కుమార్ మాట్లాడుతూ పార్టీ ప్రారంభం నుంచి పార్టీ గెలుపునకు అన్ని విధాలుగా కృషి చేయడం జరిగిందని, రానున్న రోజులలో కూడ పార్టీ గెలుపునకు కృషి చేస్తామని అన్నారు. ధ్వనిరూపంలో, దృశ్య శ్రవణ రూపంలో డిజిటల్ యానిమేషన్ రూపంలో రూపొందించిన హనుమాన్ చాలీసాను సుబ్బారెడ్డికి అందజేశారు. ఇందులో భాగంగా నేరుగా ఆయన పరిశీలించి అధునాతన రీతిలో ఇటువంటి హనుమాన్ చాలీసా చాలా ఉపయోగకరంగా ఉంటుందని రాజేష్‌ను కొనియాడారు.

## ఎంతో కృషి చేసి విధులు నిర్వహించిన పోలీసులకు గుర్తింపు

### ఘనంగా బెస్ట్ పెర్ఫార్మెన్స్-2023 అవార్డ్స్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలో ఎంతో కృషి చేసి విధులు నిర్వహించిన పోలీసులకు తగిన గుర్తింపు లభించింది. విశాఖ నగర పోలీస్ కమిషనర్ ఏ.రవి శంకర్ ఆధ్వర్యంలో బీచ్ రోడ్, ఏయూ కన్వకేషన్ సెంటర్‌లో బుధవారం బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డ్-2023 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ పివిజీడి ప్రసాద్‌రెడ్డి, ఎవిఎస్ఎం, విఎస్ఎం, ఇండియన్ నేవీ వైస్ అడ్మిరల్ జి.శ్రీనివాసన్ హాజరయ్యారు. సీపీ రవిశంకర్ మాట్లాడుతూ నిత్యం పోలీసు కంట్రోల్ రూమ్‌నకు అనేక అంశాలపై ఫిర్యాదులు అందుతాయని, ముఖ్యముగా నగరంలో ట్రాఫిక్, సైబర్‌క్రైమ్, మహిళపై జరుగు నేరాలు అరికట్టడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న అధికారులు, సిబ్బందికి తగు గుర్తింపు అందించడం కోసమే బెస్ట్ పెర్ఫామెన్స్ ఆఫ్ ఇయర్ అవార్డులు కార్యక్రమం ప్రవేశపెట్టడానికి ముఖ్యకారణమన్నారు. ఒక కమిటీ ఏర్పాటు చేసి, కమిటీ పోలీసులు విధులలో నిర్వర్తించిన ప్రతిభ సంబంధిత అన్ని లెక్కలను పరిగణలోనికి తీసుకొని ఈ అవార్డులు అందించడం జరుగుతుందన్నారు. నగర పోలీసుశాఖలో అందరూ ఉత్తమముగా విధులు నిర్వర్తిస్తున్నారని చెప్పారు. మంచిని మరింత ప్రోత్సహిస్తూ, చెడును పూర్తిగా ఖండిస్తూ ఈ కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకుంటూ విధులలో మరింత ప్రతిభ కనబరుస్తూ ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాక్షించారు. ప్రత్యేక అతిథిగా హాజరైన ఇండియన్ నేవీ వైస్ అడ్మిరల్, ఎవిఎస్ఎం, విఎస్ఎం జి.శ్రీనివాసన్ మాట్లాడుతూ పోలీసులు ఇతర యూనిఫారం సర్వీస్ వారికి వారి సర్వీస్ నందు ఉత్తమము రాణించడానికి సీసీసీ (కవరేజ్, కంపాక్షన్, కంప్టెన్స్) ఉండాలని తెలిపారు. బెస్ట్ పెర్ఫామెన్స్ ఆఫ్ ఇయర్ అవార్డులు ఇవ్వడం ద్వారా నగర పోలీసు శాఖ ప్రమాణాలు మరింత ఉన్నతముగా ఉంటాయని తెలుపుతూ ఈ కార్యక్రమం ప్రవేశపెట్టిన నగర సీపీ ఏ.రవిశంకర్‌కి తమ అభినందనలు తెలిపారు. ఏయూ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ పివిజీడి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న సమాజంతో పాటూ సాంకేతికతను అందిపుచ్చుకుంటూ పోలీసులు నిత్యం శాంతి భద్రతలను అదుపులో ఉంచడం అంత సులువైన విషయం కాదని, నిత్యం ఎంతో కృషి చేస్తూ విధులు నిర్వహిస్తున్న పోలీసులకు తగిన గుర్తింపు అందించడం ఎంతో అవసరమన్నారు. సీపీ రవిశంకర్ ఎంతో ముందుచూపుతో ఈ అవార్డులు కార్యక్రమం ప్రవేశపెట్టారని, ఇది పోలీసు శాఖలో పనిచేస్తున్న అందరిలో ప్రతిభను వెలికి తీయడానికి ఉపయోగపడుతుందన్నారు. నగర పోలీస్ కమిషనర్ ఈ బెస్ట్ పెర్ఫామెన్స్ ఆఫ్ ఇయర్ అవార్డులు కార్యక్రమం అన్ని ప్రభత్వ శాఖలకు వర్తింపజేస్తే ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తగిన గుర్తింపు వస్తుందని ఆకాంక్షిస్తూ, ఇంతటి అద్భుతమైన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన సీపీ రవిశంకర్ ఎందరికో ప్రేరణగా నిలుస్తారనారు.

**బెస్ట్ పెర్ఫామెన్స్ ఆఫ్ ఇయర్ అవార్డులు-2023.. బెస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్**

ప్రథమ స్థానం-పెందుర్తి పోలీస్ స్టేషన్ జి.రమేశ్, సబ్ ఇన్‌స్పెక్టర్, ద్వితీయ స్థానం - గాజువాక పోలీస్ స్టేషన్ ఆర్.వి.సత్యనారాయణ రెడ్డి, ఇన్‌స్పెక్టర్, బెస్ట్ ట్రాఫిక్ మేనేజ్మెంట్‌లో ప్రథమ స్థానం- కేవిన్వీఎస్. ప్రసాద్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ద్వారకా ట్రాఫిక్ సర్కిల్, ద్వితీయ స్థానం- కే.లక్ష్మి సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టూటౌన్ ట్రాఫిక,బెస్ట్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ప్రథమ స్థానం- ఏసీపీ సిహెచ్ వివేకానంద, ద్వితీయ స్థానం- ఇన్‌స్పెక్టర్ ఇమ్మాన్యల్ రాజు, బెస్ట్ సపోర్టింగ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ప్రథమ స్థానం- డి.కిషోర్‌బాబు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్, ఎంవిపి క్రైమ్ పోలీస్‌స్టేషన్, ద్వితీయ స్థానం టి.శ్యాం సుందరరావు హెచ్.సి దిశ పోలీస్ స్టేషన్, బెస్ట్ మహిళా పోలీస్ ప్రథమ స్థానం రాజన్న భవాని, ద్వితీయ స్థానం కందల సత్యవేణి, బెస్ట్ ఇన్ కోర్ట్ క్రాఫ్ట్ అండ్ ప్రోసెక్షన్‌లో ప్రథమ స్థానం టి వాణి పి ద్వితీయ స్థానం ఎం.ఆదినారాయణ ఎంపిపి, బెస్ట్ ఇన్ కలెక్షన్ అఫ్ ఇంటలిజెన్స్‌లో ప్రథమ స్థానం బివి ప్రభాకర్, ఏఎస్సై, ద్వితీయ స్థానం బి.ప్రసాదరావు, హెచ్సి, బెస్ట్ క్రైమ్ పోలీస్ స్టేషన్ 2023లో ప్రథమ స్థానం ఎంవీపీ క్రైమ్ పోలీస్ స్టేషన్ కె.సురేష్‌కుమార్, క్రైమ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ద్వితీయ స్థానం భీమునిపట్నం క్రైమ్ పోలీస్ స్టేషన్,ఎస్ సూర్య ప్రకాశంరావు, క్రైమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ బెస్ట్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ ప్రథమ స్థానం-పీఎం పాలెం పోలీస్ స్టేషన్ వై.రామకృష్ణ ఇన్‌స్పెక్టర్ ద్వితీయ స్థానం కంచరపాలెం పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బెస్ట్ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్‌లో ప్రథమస్థానం పి.షణ్ముఖరావు ఏఆర్.హెచ్సి, ద్వితీయ స్థానం ఎస్.శ్రీనివాసరావు బీడీ టీమ్, బెస్ట్ హెూమ్ గార్డ్ ప్రథమ స్థానం- కుమారి రేసపు సరస్వతి, మహారాణి పేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ద్వితీయ స్థానం-అలమండ దామోదర రావు, హెూమ్ గార్డ్ ( క్రైమ్) భీమిలి పోలీస్ స్టేషన్

# ఆయన ఒకే నిరుపేదలకు అరాధ్య వైద్యుడు

శృంగవరపుకోట, జనవరి 24 ప్రభాతవార్త



ఆయన ఒక నిరుపేదలకు ఆరాధ్య వైద్యుడు సేవకుడు ఉచిత వైద్యం, ఉచితంగా మందులు పంపణీ అవసరమైతే ఆపరేషన్లు వసతి, భోజనం సదుపాయం ఇలా నిరుపేదలకు అండగా ఉంటూ ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. ఎస్.కోట పట్టణంలో ఉన్న అమ్మ సహాయం చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు పి.శ్రీనివాసరావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత ఏడాది ఎస్.కోట నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో అనిల్ నీరుకొండ, ఎస్ఆర్ఐ ఆసుపత్రికి చెందిన వైద్యులు పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. అలాగే ప్రతి ఆదివారం ఎస్.కోటని చారిటబుల్‌ట్రసు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మ ఆసుపత్రిలో విశాఖకు చెందిన వివిధ వ్యాధులకు సంబంధించి పలువురు ప్రముఖ వైద్యులు వచ్చి నిరుపేద రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. మొత్తం మీద అమ్మ సహాయం చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు పి.శ్రీనివాసరావు ఎస్.కోట ప్రాంతంలో నిరుపేదలకు అరాధ్య వైద్యుడుగా, సేవకుడుగా సేవలు అందిస్తున్నారు.

# భూసార పరీక్షల నిమిత్తం 1178 మట్టినమూనాలు

బలిజిపేట, జనవరి 24 ప్రభాతవార్త



మండలంలోని మొత్తం భూసార పరీక్షల నిమిత్తం 1178 మట్టి నమూనాలు టార్గెట్‌గా ఇవ్వడం జరిగిందని వ్యవసాయశాఖ ఏఒ శ్రావన్ అన్నారు. పల్లం ఐదు ఎకరాలకు ఒక నమూనా చొప్పున తీయాలన్నారు. మెట్టు 25 ఎకరాలకు ఒక నమూనా తీయాలన్నారు. రైతుల వివరాలు నమోదులో చేయడం జరుగుతుందన్నారు. భూసార పరీక్ష సరిగ్గా రావాలంటే శాస్త్రీయ పద్ధతులలో చేయాలన్నారు. నేలలో లభ్యమయ్యే పోషక పదార్థాల లభ్యతను తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గలవెల్లి ఆర్బిక, రైతులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలకు చదువుతో పాటు భద్రత ముఖ్యం

**రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు**



విజయనగరం అర్బన్, జనవరి 24 ప్రభాతవార్త

ఆడపిల్లలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానస్పదంగా వ్యవహరించే వారి కోసం తల్లిదండ్రులకు తెలియజేయాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు. చదువుతో పాటు వారి భద్రత కూడా ముఖ్యమన్నారు. కలెక్టరేట్ ఆడటోరియంలో బుధవారం జాతీయ బాలికల దినోత్సవం కార యక్రమం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని, దానిని సాధించేందుకు కృషి చేయాలన్నారు. విద్యతో పాటు నైతిక విలువలను పాటించాలని తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలన్నారు. వ్యసనాలకు దూరంగా ఉండాలని, చదువుకునే వయసులో సెల్‌ఫోన్ వినియోగం అవసరం లేదన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలల స్థాయిలో అన్ని వసతులను కల్పిస్తోందని ఈ అవకాశాలను బాలికలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని జాగ్రత్తగా ఉండేందుకు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. మహిళల బాలల కమిటీ చైర్మన్ డాక్టర హిమబిందు మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. ఆడపిల్లలకు నియంత్రణ లేనినాడు ఎన్ని చట్టాలు తెచ్చిన ఫలితం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బాలిలక సంక్షేమం కోసం జాతీయ బాలికల పోస్టర్‌ను ఆవిష్కరించారు. డిసిడిఒ, డిప్యూటీ డీఈఓ, ఐసిడిఎస్ పిడి శాంతకమారి, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లాకు 9 పతకాలు కైవసం

విజయనగరం అర్బన్, జనవరి 24 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి తైక్వాండో సబ్‌జూనియర్ కేల్ ఇండియా క్యారెట్ ఎంపికలో జిల్లాకు చెందిన క్రీడాకారులు 9 పతకాలను కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. బుధవారం గెలుపొందిన క్రీడాకారులను ఆయన తమ స్వగృహంలో అభినందించారు. ఈ నెల 21వ తేదీన కర్నూల్ జిల్లా నంద్యాలలో జరిగిన 37వ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ పోటీలు కేల్ ఇండియా క్యారెట్ జూనియర్ సివిల్ విభాగాలకు రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో గెలుపొందిన క్రీడాకారులు ఫిబ్రవరి 2 నుంచి రాయపూర్‌లో జరగనున్న జాతీయస్థాయిలో పాల్గొనున్నారన్నారు. కేల్ ఉమెన్స్ విభాగంలో గెలుపొందిన క్రీడాకారులు ఏడో తేదీ నుంచి పాండిచ్చేరిలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికయ్యారన్నారు. గెలుపొందిన క్రీడాకారులను కోలగట్ల అభినందిస్తూ అవసరమైన సహాయసహకారాలు అందించేదుకు ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో జిల్లా స్థాయి అధ్యక్షుడు చారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభించిన మేయర్ విజయలక్ష్మి

విజయనగరం అర్బన్, జనవరి 24 ప్రభాతవార్త

నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలను నగరమేయర్ విజయలక్ష్మి, మండలపరిషత్ అధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు సంయుక్తంగా ప్రారంభించారు. బుధవారం రాజీవ్ క్రీడా మైదానంలో ఐదు క్రీడాంశాల పోటీలను నిర్వహించారు. క్రికెట్, బాడ్మంటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో వంటి క్రీడలను నిర్వహించారు. ఆయా క్రీడాంశాల పోటీల ప్రారంభానికి ముందు టాస్ వేసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి, మామిడి అప్పలనాయుడు మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రతీ ఒక్కరూ ఆసక్తిని పెంపొందించే దిశగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోన్‌రెడ్డి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. కిందస్థాయి నుంచి క్రీడాకారులకు ప్రోత్సహిం అందించే దిశగా గ్రామ, వార్డు, నియోజకవర్గం స్థాయి నుంచి జిల్లాస్తాయి పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. బుధవారం 28 జట్లు క్రీడాపోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అలాగే క్రీడా పట్ల సీఎంకు అంకిత భావం ఉందన్నారు. మట్టి మాణిక్యాలను వెలికి తీసి క్రీడా ప్రతిభ కనబరిచిన వారికి మంచి తర్ఫీదు ఇచ్చే విధంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం దోహదపడగలదని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ప్రసాదరావు, పట్టణ మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గస్థాయి పోటీలు

గజపతినగరం, జనవరి 24 ప్రభాతవార్త



గజపతినగరం నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలు ఈ నెల 25 నుంచి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు ఎంపిడివో కె.కిశోర్‌కుమార్ మంగళవారం విలేకర్లకు తెలిపారు. ఈ పోటీలను స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య గురువారం ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ మేరకు గజపతి నగరం, బొండపల్లి, గంట్యాడ, దత్తిరాజేరు మండలాల మధ్య జరగనున్న క్రికెట్ షిటల్ బాడ్మంటన్ కబడ్డీ, ఖోఖో వాలీబాల్, పోటీలకు సంబందించి డ్రా వ్యాయామ ఉపాధ్యాయుల సమోంలో తీసినట్లు పేర్కొన్నారు. సూపరింటెండెంట్ పప్పు సుదర్శనం, వ్యాయామ ఉపాధ్యాయుల నియోజకవర్గ ఇన్‌చార్జి చింత సత్యనారాయణ, గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, గంట్యాడ మండల ఇన్‌చార్జిలు లంక సునీత, గెద్ద గురునాయడు, ఓ పార్వతి, బైరెడ్డి శ్రీనివాసరావు, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు రవాణా చేస్తే చర్యలు తప్పవు : ఎస్.ఐ

పాచిపెంట, జనవరి 24 ప్రభాతవార్త

మత్తు పదార్థాలైన సారాయి బ్రాందీ ఖైనీ, గుట్కా గంజాయి మొదలగు పదార్థాలు క్రయ విక్రయాలతో పాటు అక్రమ రవాణాకు పాల్పడితే అంతటి వారినైనా సహించేది లేదని వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్.ఐ పి.నారాయణరావు హెచ్చరించారు. మండలంలో బుధవారం జాతీయ రహదారిలో పి.కోనవలస చెక్‌పోస్టు సమీపంలో దుర్గాదేవి ఆలయంలో దగ్గరలో ఒడిశా రాష్ట్రం లావుడి గ్రామం నుంచి నాటు సారా వెయ్యి ప్యాకెట్లతో ఇద్దరు మహిళలు అక్రమ రవాణా చేస్తున్న నాటు సారా ప్యాకెట్లను స్వాదీన పరుచుకుని వీరిద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్.ఐ తెలిపారు.

# నిరుత్సాహంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం

సాలూరు. జనవరి 24 ప్రభాతవార్త



సాలూరు పట్టణ డిగ్రీ కళాశాలలో మున్సిపల్ కమిషనర్ టి.జయరాం, ఎంపిడిఒ జి.పార్వతి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నియోజకవర్గస్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడల కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ హాజరయ్యారు. అందులో భాగంగా ఆమె చేతుల మీదుగా క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఈశ్వరమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు ఎంతో దోహదపడతాయని అలాగే యువకులకు క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయన్నారు. అంతేకాకుండా ఎక్కడా లేని విధంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర వంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల యువతలో క్రీడా నైపుణ్యం వెలుగులోకి వస్తుందని స్పష్టం చేశారు.

### కొస మెరుపు

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి వైఎస్సార్ పార్టీకి చెందిన పుర అధ్యక్షురాలు ఈశ్వరమ్మ తప్ప పార్టీ మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ రాకపోవడంతో నిరుత్సాహంగా కార్యక్రమం కొనసాగింది.

# కల్లబొల్లి మాటలు చెబుతారు... వాటిని నమ్మొద్దు

కురుపాం, జనవరి 24 ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో తెలుగుదేశంపార్టీ నాయకులు మీ ముందుకు వచ్చి కల్లబొల్లి కబుర్లు చెబుతారని వాటిని నమ్మొద్దని ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి అన్నారు. బుధవారం కురుపాం మండల నాల్గవ విడత జగనన్న ఆసరా, సున్న వడ్డీ చెక్కులను గ్రామైక్య సంఘాలకు కురుపాంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టకాలాల్లో కనిపించని మహిళలు చంద్రబాబు నాయుడుకు ఎన్నికలు వస్తే కనిపిస్తారని ఆ సమయంలో ఎన్నో కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేస్తారని అవి నమ్మవద్దన్నారు. చంద్రబాబు పాలనలో అతను మహిళలకు ఇచ్చిన హామీలు ఒక్కటైన నెరవేర్చారా అని ఆమె ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలను మహిళా సంఘాలకు ఇబ్బందులు లేకుండా నెరవేర్చారని అతను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసిపి అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షరాజు, ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, జిల్లా కోఆప్షన్ సభ్యులు నిషార్, కళింగ వైవ్య డైరెక్టర్ సురేష్‌కుమార్, సర్పంచ్ సుజాత, వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుటుంబ వైద్య శిబిరానికి అనుహ్య స్పందన

పాచిపెంట, జనవరి 24 ప్రభాతవార్త

కుటుంబ వైద్య శిబిరానికి పాచిపెంట సచివాలయం రెండులో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రవిచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో అనుహ్య స్పందన లభించింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కుటుంబ వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుంటున్నారని వైద్యాధికారి రవిచంద్ర అన్నారు. శిబిరంలో 93 మంది రోగులకు తనిఖీలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందజేశామని తెలిపారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సాదాసీదాగా గరివిడి మండల సమావేశం

గరివిడి, జనవరి 24 ప్రభాతవార్త

గరివిడి మండల సర్వసభ్య సమావేశం బుధవారం సాదాసీదాగా సాగింది. ఎంపిపి మీసాల విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో సభ్యులు సమస్యలు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో మరుగుదొడ్లుపైన సమస్యలు త్వరితగతిన పూర్తి చేయాలని సభ్యులు విన్నవించారు. సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని ఎంపిపి పేర్కొన్నారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాస్, వైస్ ఎంపిపిలు గుడివాడ వెంకట శ్రీరాములునాయుడు, రఘురామరాజు, ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు పాల్గొన్నారు. తాటిగూడ సొసైటీ అధ్యక్షుడు యడ్ల అప్పారావు, కాపుశంబాం సొసైటీ అధ్యక్షుడు లెంక శ్రీరాములునాయుడు, పొన్నాడ కుమార్, పలు సమస్యలు ప్రస్తావించారు. కాగా ఎంపిపి ప్రతినిధి మీసాల విశ్వేశ్వరరావు తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలమాంబ అంపకోత్సవం

మక్కువ, జనవరి 24 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవత శంబర పోలమాంబ అమ్మవారి అనుపోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. సావిడివీధి నుంచి అమ్మవారి ఘటానికి పూజలు చేపట్టి ఉదయం ఉయ్యాల కంబాల కార్యక్రమం చేపట్టారు. స్థానిక గోముకి నది దాటిన వెంటనే అమ్మవారి వనం గుడికి పరుగులు తీశారు. అమ్మవారి వెంట భక్తులు గుడికి చేరుకుని గుడిలో అమ్మవారి ఘటాలను ఉంచారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ కార్యనిర్వాహక అధికారి వి.వి.ఎస్.నారాయణ గ్రామ పెద్దలు భక్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అమ్మవారి మారు జాతర ఈ నెల 30 నిర్వహిస్తున్నట్లు దేవదాయశాఖ ఏఈ వివిఎస్ నారాయణ తెలిపారు. అమ్మవారి మొదటి జాతర ఆదాయం హుండీలు కాకుండా 21 లక్షల పదకొండు వేల 811 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆయన వివరించారు. భక్తులు హుండీలో వేసిన ఆదాయాన్ని లెక్కించాలిస ఉందని తెలిపారు.

# బిసిల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చింది టిడిపి ప్రభుత్వమే

**టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు**



నెల్లిమర్ల, జనవరి 24 ప్రభాతవార్త

బిసిల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వమే పెద్ద పీట వేసిందని టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. పూసపాటిరేగ మండలం చల్లవానితోట లో టిడిపి ఆధ్వర్యంలో బుధవారం జయహో బిసి సదస్సు జరిగింది. టిడిపి మండల కమిటి అధ్యక్షుడు మహంతి శంకరరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో బంగార్రాజు మాట్లాడుతూ బిసిలకు అన్ని రంగాల్లోనూ పెద్ద పీట వేసిన ఘనత చంద్రబాబునాయుడుదేనని అన్నారు. పదవుల్లో బిసిలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. వైసిపి హయాంలో బిసిల సంక్షేమం కనుమరుగయిందని ఆరోపించారు. బిసిలను 56 వర్గాలుగా విభజించి కార్పొరేషన్‌లను ఏర్పాటుచేసి పైసా నిధులు కూడా విదిల్చలేదని అన్నారు. కార్పొరేషన్ చైర్మన్‌లు, డైరెక్టర్లు పదవులు కూడా దిష్టిబొమ్మల్లా మిగిలాయని, ఈ విషయాన్ని ఆ పార్టీ నాయకులే బహిరంగంగా చెబుతున్నారని అన్నారు. నిధులు లేని కార్పొరేషన్‌లు ఎందుకని ఆయన ప్రశ్నించారు. బిసిల పట్ల వైసిపి పాలనా వివక్షను ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని బంగార్రాజుసూచించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు, రాష్ట్ర కార్యదర్శి పతివాడ తమ్మినాయుడు,మాడుగుల నియోజకవర్గ పరిశీలకుడు కర్రోతు వెంకట నరసింగరావు,రాష్ట్ర కొప్పల వెలమ సాధికార కమిటి కన్వీనర్ అల్లు విజయ్‌కుమార్,బిసి అధ్యక్షుడు వెన్ని సన్యాసినాయుడు, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శిదంగా భూలోకం, మండల ప్రధాన కార యదర్శి పిన్నింటి సన్యాసినాయుడు, లీగల్ సెల్ మాజీ అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, రెల్లివలస నాయకుడు ఇజ్జురోతు ఈశ్వరరావు, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రౌతు సోమునాయుడు, ఎంపీటీసి మైలపల్లి తాత, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# గణిత అభ్యసనకు పిఎఎల్ ల్యాబ్ దోహదం

నెల్లిమర్ల, జనవరి 24 ప్రభాతవార్త




గణిత అభ్యసనకు పిఎఎల్ ల్యాబ్ దోహదపడుతుందని ఎంఇఓలు ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ఈపు విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రభుత్వం మంజూరుచేసిన పిఎఎల్ ల్యాబ్‌ను వారు బుధవారం సందర్శించి పరిశీలించారు. ఉపాధ్యాయులతోనూ, విద్యార్థులతో నూ మాట్లాడారు. ఈ ల్యాబ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఆనందమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

పార్వతీపురం, జనవరి 24 ప్రభాతవార్త

అన్ని రంగాల్లో ఆడపిల్లల ప్రాధాన్యత చాలా అవశ్యకమని డిఎంహెచ్ఒ డాక్టర్ టి.జగన్మోహనరావు బుధవారం జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో వైద్యారోగ్యశాఖ వారు నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ టి. జగన్మోహనరావు పాల్గొని ప్రసంగించారు. సామాజిక పురోగతికి, అభివృద్ధికి అన్ని రంగాల్లో ఆడపిల్లల ప్రాధాన్యత చాలా అవశ్యకమని ముఖ్యంగా వారి సంరక్షణ, ఆరోగ్యం విద్య, హక్కులు, సామాజిక పెరుగు ప్రధానమైనవని వాటి సాధికారిత కోసం ప్రతీ ఒక్కరూ తోడ్పడాలన్నార. ఆడ, మగ లింగ నిష్పత్తి అన్ని ప్రాంతాల్లో సమానంగా ఉండాల్సిన అశ్యకత ఉందని ఇందుకు గర్భస్థ పిండి లింగ నిర్ధారణ నిషిద్ధ చట్టంను 1994లో ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిందని, ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసే దిశగా తదితర శాఖల సమన్వయంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు పి.వెంకటేశ్వప్రసాద్, ఆరగ్యోశాఖ డోమోలు వి.సన్యాసిరావు, వై.యోగీశ్వరరెడ్డి, సూపర్ వైజర్ పుష్ప, వైద్య సిబ్బంది ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పార్వతీపురం మన్యం విజయనగరం వార్త** 25 Glorious years

# రాష్ట్ర స్థాయిలో నెల్లిమర్ల క్రీడాకారులు సత్తా చాటాలి

**వైసిపి నేత చిక్కాల సాంబశివరావు**

నెల్లిమర్ల, జనవరి 24 ప్రభాతవార్త



ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీల్లో నెల్లిమర్ల క్రీడాకారులు సత్తా చాటాలని నగర పంచాయితీ వైసిపి కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు అన్నారు. స్థానిక తామస్‌పేట ఫుట్‌బాల్ మైదానంలో జరుగుతున్న పోటీలను చైర్‌పర్సన్ బంగారు సరోజినితో కలిసి ఆయన బుధవారం పరిశీలించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా చిక్కాల సాంబశివరావు మాట్లాడుతూ క్రీడలకు నెల్లిమర్ల ప్రాంతం పుట్టినిల్లు వంటిదని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ పోటీల విజేతలు నెల్లిమర్లలో ఉన్నారని అన్నారు. ఈ పోటీల్లో కూడా ఆ కీర్తి రెపరెపలాడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు, రాష్ట్ర ఆర్‌అండ్‌బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, నగర పంచాయతీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్, మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, ఆర్ఐ రాజ్యలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్లు, వార్డు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు రవాణా చేస్తే చర్యలు తప్పవు : ఎస్.ఐ

పాచిపెంట, జనవరి 24 ప్రభాతవార్త

మత్తు పదార్థాలైన సారాయి బ్రాందీ ఖైనీ, గుట్కా గంజాయి మొదలగు పదార్థాలు క్రయ విక్రయాలతో పాటు అక్రమ రవాణాకు పాల్పడితే అంతటి వారినైనా సహించేది లేదని వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్.ఐ పి.నారాయణరావు హెచ్చరించారు. మండలంలో బుధవారం జాతీయ రహదారిలో పి.కోనవలస చెక్‌పోస్టు సమీపంలో దుర్గాదేవి ఆలయంలో దగ్గరలో ఒడిశా రాష్ట్రం లావుడి గ్రామం నుంచి నాటు సారా వెయ్యి ప్యాకెట్లతో ఇద్దరు మహిళలు అక్రమ రవాణా చేస్తున్న నాటు సారా ప్యాకెట్లను స్వాదీన పరుచుకుని వీరిద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్.ఐ తెలిపారు.



# విద్యకే పెద్దపీట

కోటబొమ్మాళి, జనవరి 24 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేశారని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని చిన్నబమ్మిడి పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. విద్యార్థులు ఈ ట్యాబ్‌లను వినియోగించుకోవాలని ఆయన కోరారు. నాడునేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలే మారిపోయి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఉన్నాయన్నారు. విద్యార్థులు ఆంగ్లంలో ప్రసంగించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, పేడాడ వెంకటరావు, వాన అసిరినాయుడు, జగన్నాధరావు, శాంతారావు, శివారెడ్డి, మండల విద్యాశాఖాధికారి 1 సంపతిరావు అప్పలరాజు, ప్రధానోపాధ్యాయులు భానుమూర్తి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# బాలికపై తాత పైశాచికత్వం

కోటబొమ్మాళి, జనవరి 24 ప్రభాతవార్త

మండలం కొత్తపేట గ్రామానికి చెందిన కోరాడ ప్రసాద్ తన కుమారుడైన సురేష్ కుమార్తెపై పైశాచికత్వం చేశాడని బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాధిత తల్లి కోరాడ వసంతి ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళితే కోరాడ సురేష్ గ్రామంలో కిరాణా వ్యాపారం చేస్తూ తండ్రి కొడుకులు ఇరువురు వేర్వేరు గృహాల్లో కాపురాలు ఉంటున్నారు. అప్పుడప్పుడు సురేష్ తన భార్య పిల్లలతో తన తండ్రి ప్రసాద్ ఇంటికి వెళ్లి వస్తుంటాడు. అదే క్రమంలో ఈ నెల 19న సురేష్ తన కుమార్తె (8) రెండవ తరగతి చదువుతుంది. తన తండ్రి ఇంటికి మధ్యాహ్నం 1గంటకు తెచ్చి ఇంటి వద్ద ఉంచి వెళ్లిపోయాడు. మరల సాయంకాలం వచ్చి కుమార్తెను తీసుకుని తన నివాసానికి వెళ్లిపోయాడు. 20వ తేదీ ఉదయం తల్లి పాపకు స్నానం చేయిద్దామని బట్టలు తీసేసరికి చెడ్డీలో రక్తపు మరకలు కనిపించగా తల్లి పాపకు ఏమైందని అడగ్గా తన తాత కోరాడ ప్రసాద్ పడక గదిలో మనవరాలుకు మాయమాటలు చెప్పి చిన్నారిపై ఆఘాయిత్యం చేశాడని పక్కనున్న నానమ్మ ఏడ్చావంటే చురకలు పెడతానని పాపను బెదిరించగా పాప భయంతో ఏడుస్తుండగా ఆమె నోరు తాత మూసేసి మళ్లీ అఘాయిత్యం చేశాడని పాప తల్లితో చెప్పింది. విషయం ఆ విషయం పాప తల్లి తన భర్త సురేష్‌తో చెప్పగా విషయం బయటకు తెలిస్తే ఇంటి పరువు పోతుందని భార్యకు చెప్పాడు. దాంతో ఎవరికి చెప్పకుండా మందుల షాపులో మందులు తీసుకుని పాపకు వేశారు. మంగళవారం ఉదయం పాఠశాలకు పంపించగా పాపకు కడుపులో తీవ్రమైన నొప్పి రావడంతో ఉపాధ్యాయులు తనకు ఫోన్ చేసి చెప్పారని తన భర్త సురేష్ పాపకు తెచ్చి మరల మందుల షాపులో మందులు తెచ్చి వేశామని బుధవారం మరల పాపకు కడుపునొప్పి ఎక్కువగా ఉండడంతో ఏడవడం మొదలుపెట్టిందని పాపకు టెక్కలి జిల్లా ఆసుపత్రికి తల్లిదండ్రులు తీసుకువెళ్లి చేర్పించారు. ఈ మేరకు ఎస్సై ఎస్.కె.మహమ్మద్ ఆలీ కేసు నమోదు చేసి టెక్కలి డిఎస్‌పి బాలచంద్రారెడ్డి, టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి సంఘటనా స్థలాన్ని పరిశీలించి నిందితుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బ్రెడ్స్, కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో జాతీయ బాలికా దినోత్సవం

కొత్తూరు, జనవరి 24 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలో వసప గ్రామంలో కెజిబివి పాఠశాలలో బ్రెడ్స్ సేవా సంస్థ కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ప్రిన్సిపాల్ రాధిక అధ్యక్షతన జాతీయ బాలిక దినోత్సవం జరిగింది. ఈ మేరకు మండల కోఆర్డినేటర్ జి.జగన్నాథం మాట్లాడుతూ బాలలు అంటే 18 సంవత్సరాలు నిండని వారన్న సంగతిని తెలుసుకోవాలన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులలో 57 హక్కులు బాలల కోసమే కేటాయించబడిందన్నారు. ముఖ్యంగా నాలుగు హక్కులు పొందగలిగితే మిగిలిన హక్కులు పొందినట్లేనని ఆయన అన్నారు. అందులో జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, భాగస్వామ్య హక్కు, అభివృద్ధి చెందే హక్కు ఉన్నాయన్నారు. ఈ హక్కులకు ఎటువంటి పరిస్థితిలోనైన భంగం కలిగించకూడదు. ఒకవేళ భంగం కలిగిన యెడల అలాంటి వారిపై చట్టపరమైన నేరం ప్రభుత్వమే విధిస్తుందన్నారు. కార్యక్రమంలో కెజిబివి సిబ్బంది రమణమ్మ, జ్యోతి, కళావతమ్మ, సంధ్యారాణి, సరస్వతి రామలక్ష్మి, భానుప్రియ పాల్గొన్నారు.

# జగనన్న సురక్షలో 461 మందికి వైద్య పరీక్షలు

ఇచ్ఛాపురం, జనవరి 24 ప్రభాతవార్త



స్థానిక పంజావీధి మున్సిపల్ పాఠశాలలో కార్జివీధి సచివాలయం పరిధి జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం నిర్వహించారు. 461 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. కమిషనర్ ఎన్.రమేష్ కౌన్సిలర్ బచ్చు జగన్‌లుపరిశీలించారు. వైద్యులు డాక్టర్ అఖిల్ మనోహర్, శ్రీకన్య, ప్రమీల, సాయిమనోజ్, శ్రీనులు వైద్య సేవలందించారు.

# స్వర్ణభారతి విద్యార్థినికి యోగా డిప్లొమా

ఇచ్ఛాపురం, జనవరి 24 ప్రభాతవార్త



స్థానిక స్వర్ణభారతి విద్యార్థిని కర్రి స్వర్ణలత హరిద్వార్ పతాంజలి విశ్వ విద్యాలయం నేత్రోపతి ఆయుర్వేదిక్ విభాగంలో యోగా డిప్లొమా సాధించారు. ప్రముఖ యోగా గురువు కర్రి సంజీవ్‌రెడ్డి కుమార్తె కావడంతో విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీ దాస్‌రెడ్డి, టౌన్ ఎస్సై గోవిందరావు, మున్సిపల్ కమిషనర్ రమేష్‌లు అభినందించారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## సామాజిక కార్యక్రమాలతో ఆనందం

ఆమదాలవలస, జనవరి 24 ప్రభాతవార్త



సామాజిక కార్యక్రమాలతో ఆనందం కలుగుతుందని కృత్విక్ ఫౌండేషన్ ఫౌండర్ చిగురుపల్లి చిన్ను అన్నారు. కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథలకు, వృద్ధులకు, వికలాంగులకు భోజనం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ముందు మరెన్నో విస్తృత కార్యక్రమాలు చేపట్టేటట్లు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిగురుపల్లి కృష్ణ, పాతిన అన్నంనాయుడు, రామ్మూర్తి, హరీష్, దుర్గ, హేమంత్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

వీరఘట్టం, జనవరి 24 ప్రభాతవార్త



జాతీయ బాలికల దినోత్సవాన్ని బుధవారం మండల కేంద్రం వీరఘట్టంలో ఘనంగా నిర్వహించారు. పాలకొండ మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం స్థానిక బాలికల హైస్కూల్‌లో జరిగింది. జాతీయ బాలిక దినోత్సవం ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రాజెక్టు అధికారిణి బి.సిమ్మాలమ్మ మాట్లాడుతూ బాలల హక్కులు, చట్టాల ప్రాముఖ్యతను వివరించారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతల గురించి అవగాహన కల్పించడానికి, ఆడపిల్లల హక్కులు మరియు స్త్రీవిద్య, ఆరోగ్యం, పోషకాహారం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి జాతీయ బాలికల దినోత్సవం జరపడం జరుగుతుందని అన్నారు. బేటీ బచావో బేటీ పడావో, ఆడపిల్లను రక్షించు వంటి భారత ప్రభుత్వ వివిధ ప్రచారాలు, కార్యక్రమాలకు అనుగుణంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. లింగ అసమానత అనేది ప్రధాన సమస్యలలో ఒకటని అన్నారు. బాలికల చట్టపరమైన హక్కులు, విద్య, వైద్య సంరక్షణ, వివాహం మొదలైన వాటిపై అవగాహన అవసరమన్నారు. భ్రూణహత్యలు మరొక ప్రధాన సమస్య అని అన్నారు. పోషకాహార లోపం, అధిక నిరక్షరాస్యత, పేదరికం, శిశు మరణాలపై పోరాడేందుకు గర్భిణీ స్త్రీలందరికీ ప్రసవానంతర సంరక్షణ అవసరమని, బాలికలకు సమాన హక్కులు మరియు అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం అనేక నియమాలను రూపొందించి భవిష్యత్తును మెరుగుపరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కేపీ నాగమణి, సూపర్‌వైజర్లు ఎం.రాజేశ్వరి, జంపు జ్యోనమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కదిలిన రెవెన్యూ, మత్స్యశాఖ అధికారులు

### ఆ చెరువుకు అనుమతులు లేవు -అక్రమంగా నిర్వహిస్తే కఠిన చర్యలు

### -204 సర్వే నెంబర్‌లో జిరాయితీయా... డీపట్టా తేల్చాల్సి ఉంది

వార్త ప్రభావం

రేగిడి, జనవరి 24 ప్రభాతవార్త



మండలంలోకి వెంకంపేట గ్రామ సమీప చేపల చెరువులకు అనుమతులు, వాటి నిర్వహణపై బుధవారం రెవెన్యూ, మత్స్యశాఖ అధికారుల్లో కదలిక వచ్చింది. దీంతో తహశీల్దార్ బి.సుదర్శనరావు, మత్స్యశాఖ మండల అసిస్టెంట్ కిరణ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వెంకంపేట మాజీ సర్పంచ్ బుగత రాజు అనుమతులు లేని అక్రమ చేపల చెరువు నిర్వహణ చేపట్టడం జరిగిందని గుర్తించారు. చేపల చెరువులకు అనుమతులు లేవు... చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న మత్స్యశాఖ అనే కథనం ప్రభాతవార్తలో ప్రచురితం కావడంతో రెవెన్యూ, మత్స్యశాఖ అధికారులు స్పందించి పరుగులు తీశారు. అడంగల్ ప్రాప్తికి సచివాలయ ఉద్యోగులు, సర్వేయర్, ఆర్ఐ ఎం.రేవతి బృందంతో మ్యాప్ ఆధారంగా జిరాయితీ, ప్రభుత్వ భూమి కనుగొన్నారు. గత ఏడేళ్ల నుంచి చేపల చెరువులకు అనుమతులు లేవని గుర్తించారు. చేపల చెరువు నిర్వాహణకు మత్స్యశాఖ అధికారులను సంప్రదించి అన్ని దస్త్రాలతో అనుమతులు తీసుకుంటే విచారణ చేపడతామన్నారు. అంత వరకు చేపల చెరువు నిర్వహణ చేయవద్దని, ధిక్కరిస్తే చర్యలు తప్పవన్నారు. ఇదిలా ఉండగా అనుమతులు లేని చేపల చెరువు సమీపంలో ఉన్న సర్వే నెంబరు 204లో 7.86 ఎకరాలకు సంబంధించి క్రయవిక్రయాలు జరగగా కొనుగోలుదారుడును రెవెన్యూ అధికారులు పిలిపించి భూముల విషయం ఆరా తీశారు. 7.86 ఎకరాల్లో సుమారు ఐదు ఎకరాలు ప్రభుత్వ భూమిలో ఉందని అతనికి మన భూమి ఆన్‌లైన్ ప్రాప్తికి వివరించారు. అయితే కొనుగోలుదారుడు 1బి ప్రాప్తికి కొనుగోలు చేసుకున్న భూమి అప్పజెప్పండని కోరారు. నాలా కట్టి భూసర్వే చేసుకోవాలని తహశీల్దార్ వివరణ ఇచ్చారు.

## కంటి రోగులకు 1900 కళ్లజోళ్లు పంపిణీ

రేగిడి, జనవరి 24 ప్రభాతవార్త



మండలం మజ్జిరాముడుపేట, లక్ష్మీపురం, సంకిలి, దేవుదల గ్రామాల్లో ఈఐడి ప్యారి ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరంలో 2100 మందికి ఆప్తాలమిక్ వైద్యులు ఎస్.రామమూర్తి, అనిల్ బృందం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఉచిత మందులతో పాటు1900 మందికి కళ్లజోళ్లు ఉచితంగా ప్యారి సుగర్స్ ఎ.వి.పి పట్టాభిరామిరెడ్డి, హెచ్.ఆర్ హెడ్ మురళీకృష్ణ, లక్ష్మీపురం సర్పంచ్ తేజ వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంకిలి ప్యారి షుగర్ చుట్టుప్రక్కల గ్రామ ప్రజలకు ఈ పరికరాలు పంపిణీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ విధానంల సేవలందిస్తున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేయడం పట్ల ప్యారిస్ యాజమాన్యాన్ని చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మజ్జిరాయుడుపేట సర్పంచ్ కరణం శ్రీనివాసరావు, లక్ష్మీపురం, ఎంపిటిసి ఎర్నేన అప్పలనాయుడు, షుగర్స్ సిబ్బంది స్వామి, మెడికల్ సిబ్బంది సేవలందించారు.

## ప్రజాసంక్షేమ సముల్యానికే గడపగడపకు మన ప్రభుత్వం : స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, జనవరి 24 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆలోచనలు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రజాసంక్షేమ విస్తరణలో సమతుల్యం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపడుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. బుధవారం పొందూరుమండలం తాడివలస సచివాలయం పరిధిలోని లచ్చయ్యపేట గంర్రేడు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్పీకర్ తమ్మినేని సీతారాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ధృడ సంకల్పంతో రాష్ట్రాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాదరణ పొందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాల సంక్షేమ ఫలాలు ఏ స్థాయిలో ఏ వర్గాలకు అందుతున్నాయో ఏ మాత్రం అందుతున్నాయో అన్న అంశంపై స్పీకర్ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలైన నవరత్నాలు తదితర అంశాలు ప్రజాదరణ పొందుతూ ప్రజల్లో జగన్‌పై నమ్మకం పెంపొందింపజేసుకుంటూ అభివృద్ధి దిశగా పయనిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం నాడు నేడు కార్యక్రమంతో పాటు అనేక రకాలైన హామీలను నెరవేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఎంపీపీ కిల్లి నాగేశ్వరరావు, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, పిఏసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, వైస్ ఎంపీపీ ప్రతినిధి వండాన సూరపునాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ బాడాన సునీల్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లాన సూర్యారావు, నాయకులు తమ్మినేని వాసుదేవరావు, గురుగుపల్లి లక్ష్మణరావు, పైడి పోలయ్య, తమ్మినేని ప్రసాద్, తమ్మినేని కృష్ణకుమారి తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు, అధికారులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి : ఇన్‌చార్జ్ జయక్రిష్ణ

సీతంపేట,జనవరి 24 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పాలకొండ తెదేపా నియోజకవర్గ బాధ్యులు నిమ్మక జయక్రిష్ణ అన్నారు. బుధవారం మండలంలోని పెదరామ పంచాయతీ పరిధిలోని కోపువలస గ్రామంలో బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని తెదేపా బాధ్యులు నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా తెదేపా విడుదల చేసిన సూపర్‌సిక్స్ మేనెఫెస్టోపై వివరించారు. నేటి పరిస్థితుల్లో రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టాలంటే అది ఒక్క నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ అన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికలే వైకాపా ప్రభుత్వానికి చివరి ఎన్నికలని అన్నారు.ప్రజలు అందరూ వైకాపా ప్రభుత్వ పాలనపై విసిగివేసారి పోయారన్నారు. రాష్ట్రానికి చంద్రబాబునాయుడు వంటి విజనరీ లీడర్ అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ గేదెల కాంతారావు,సవర సుందరావు,బిడ్డిక భీమయ్య, మల్లయ్య, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక సదుపాయల కల్పనకు వినతి

కంచిలి, జనవరి 24 ప్రభాతవార్త



కంచిలి మండలం కెబి నౌగాం పంచాయతీ భువనపురం గ్రామ సమీపంలో ఉన్న భువనగిరి కొండపై వెలసియున్న శ్రీవరహాలక్ష్మినరసింహా స్వామి దేవస్థానంను పలు గిరిజన గ్రామాల ప్రజలు దర్శించుకుంటున్న సందర్భంలో నడక దారిలో భక్తుల సౌకర్యార్థం సిమెంట్ మెట్లు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయకు ఎంపీపీ పైల దేవదాసురెడ్డి వినతిపత్రం ద్వారా తెలియజేశారు. చైర్‌పర్సన్ జిల్లా అటవీ అధికారికి వినతిపత్రం పంపగా తక్షణం స్పందించి రేంజ్ ఆఫీసర్ కె.మురళికృష్ణనాయుడు, రాము, భాను, సురేష్ స్థలాన్ని సందర్శించి భక్తుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.

## ట్యాబ్‌లు పంపిణీ

కంచిలి, జనవరి 24 ప్రభాతవార్త



మండలం మకరాంపురం జెడ్పీహెచ్ స్కూల్‌లో జగనన్న ఇచ్చిన ట్యాబ్‌లను ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, లడ్డుకేశవపాత్రో, ఎంపీటీసీ ఎలుసూరి అప్పారావు, ఎంఈఓ చిట్టిబాబు, హెచ్ఎం బాబూరావు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పంపిణీ చేశారు.

## వంశధార నది జలాలు ఇచ్ఛాపురం వరకు అందించాలి

### జల వనరుల శాఖ మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ శర్మ

కంచిలి, జనవరి 24 ప్రభాతవార్త



హిరమండలం వద్ద వంశధార నదీ జలాలు ఇచ్ఛాపురం వరకు అందజేస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలమం అవుతుందని కేంద్ర విద్యుత్ మరియు ఆర్థిక మంత్రిత్వ శాఖల పూర్వ కార్యదర్శి, ఉమ్మడి ఏపీ మరియు జలవనరుల శాఖ పూర్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఏఈఎస్ శర్మ అన్నారు. బుధవారం కంచిలి మండలం మకరాంపురం గ్రామం వద్ద వైష్ణవి దాబా ఎదురుగా ఇచ్ఛాపురం నియోజకవర్గం రైతు కూలీ సంఘం అధ్యక్షులు దేశెట్టి దాలిబందు ఆధ్వర్యంలో జరిగిన భారీ బహిరంగ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఇప్పిలి కృష్ణారావులు మాట్లాడుతూ ఇచ్ఛాపురంలో పంటలు పండాలంటే వర్షాధారమే ముఖ్యమని పలువురు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ప్రతి ఏటా వర్షాలు కురవకపోవడంతో రైతులు అన్ని విధాలుగా నష్టపోతున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో నీరు నిల్వ చేసేందుకు సాగరాలు ఎప్పటికీ అభివృద్ధి లేక పూర్తిగా నష్టం జరిగి ఉన్నాయని అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఈ ప్రాంతం అభివృద్ధికి ఏ పార్టీ కూడా ముందుకు రాలేకపోవడంతో ఈ ప్రాంత రైతులతో పాటు ప్రజలు కూడా అన్ని విధాలుగా ఎన్నో నష్టాలు చూస్తున్నారు. ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలంటే వంశధార జలాలను ఇచ్ఛాపురం వరకు గల నదులకు అనుసంధానం చేస్తే ఈ ప్రాంతమంతా పంట పొలాలతో కళకళలాడుతుందని అన్నారు. వరి పొలాలతో పాటు ముఖ్యంగా జీడి, కొబ్బరి, మామిడి కూడా అధిక సంఖ్యలో తోటలు ఉన్నాయని నీరు లేకపోవడంతో పొలాలు, తోటలు రియల్ ఎస్టేట్‌లుగా మారుతున్నాయని అన్నారు. అయితే సన్న, చిన్నకారు రైతులు పంటలు లేక ప్రతి ఏటా వలసపాట్లు పడుతున్నారని దీంతో ఈ ప్రాంతమంతా చాలా వెనుకబడిపోయిందని అన్నారు. ప్రతి పార్టీ ఎన్నికల సమయంలో వంశధార, మహేంద్రతనయ, బహుదానదుల అనుసంధానం చేస్తామని చెప్పి అధికారం చేపట్టిన తర్వాత మర్చిపోతున్నారని అన్నారు. కార్యక్రమంలో నర్తు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ద్రవ జీవామృతం తయారీ విధానంపై గిరిజన రైతులకు అవగాహన

కొత్తూరు, జనవరి 24 ప్రభాతవార్త



కొత్తూరు మండలం లబ్బ యూనిట్ పరిధిలోని సోమరాజపురంలో జెసిఆర్‌పి వాన శ్రీనివాసరావు సొంత క్షేత్రంలో బుధవారం ద్రవజీవామృతం తయారు చేయడం జరిగింది. ద్రవ జీవామృతం తయారీ విధానంపై పలువురు గిరిజన రైతులకు ఎల్2 గోవిందరావు అవగాహన కల్పించారు.

## భీమిలి సభకు నియోజకవర్గం నుంచి ప్రతి కార్యకర్త తరలి రావాలి

### ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, జనవరి 24 ప్రభాతవార్త



విభజిత ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లోనూ ప్రగతిబాట పట్టించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విజయం సాధించారని, సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకం మదిలో చిరస్థాయిగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. రానున్న ఎన్నికలు విజయమో, వీరస్వర్గమో అనేలా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల నిర్వహణకు సమయం సమీపించడంతో బూత్ స్థాయిలో క్యాడర్ సమిష్టిగా పని చేయాలని ఆయన కోరారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సమర శంఖారావం పూరించేందుకు పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో విశాఖపట్నం జిల్లా భీమిలిలో భారీ బహిరంగ సభ జరగనుందన్నారు. శనివారం భీమిలిలో జరగబోయే సభకు ఆముదాలవలస పరిధిలో ముఖ్య నేతలు కార్యక్రమం విజయవంతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీ పిలుపు మేరకు గ్రామస్థాయిలో చేపట్టే ప్రతి కార్యక్రమానికి ముఖ్యనేతలు భాగస్వాములు కావాలని కోరారు. భీమిలి కార్యక్రమం విజయవంతం చేసేందుకు మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల జెసిఎస్ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, బీసీ కార్పోరేషన్ డైరెక్టర్లు, క్యాడర్‌ను సమన్వయం చేయడంలో ముందుండాలని సభాపతి పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిశీలకులు ఎంఎల్‌సి రఘురాజు మాట్లాడుతూ వ్యవసాయం, వైద్యం, విద్య తదితర రంగాలలో వైసీపీ సర్కార్ హయాంలో జరిగిన అభివృద్ధిని కులంకుషంగా వివరించాలని, ప్రజలకు చైతన్యవంతులు చేయాల్సిన బాధ్యత ముఖ్యనేతలపై ఉందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భీమిలిలో నిర్వహిస్తున్న ఎన్నికల శంఖారావానికి ప్రతి కార్యకర్త హాజరవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలు మరియు మున్సిపాలిటీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి : పీవో కల్పనకుమారి

సీతంపేట,జనవరి 24 ప్రభాతవార్త



బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని ఐటిడిఎ పీవో కల్పనకుమారి అన్నారు. బుధవారం ప్రపంచ బాలికల దినోత్సవం సందర్భంగా స్థానిక సామాజిక భవణం నుండి దోనుబాయి కూడలి వరకు బాలికలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో పీవో కల్పనకుమారి పాల్గొని మాట్లాడారు.బాలికలు శారీరకంగా,మానసికంగా ధృడంగా ఉన్నారన్నారు.అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా బాలికలు పోటీపడాలని సూచించారు.ఈ ర్యాలీలో పీవోతో పాటు ఏపీవో వై రోస్‌రెడ్డి,డిడి అన్నదొర,డిప్యూటి డిఇఒ లిల్లీరాణి,ఏఎంవో కోటిబాబు,జీసిడివో రాములమ్మ ,సిఎంవో చిరంజీవులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పర్యాటక పనులు పూర్తిచేయండి: కలెక్టర్ నిశాంత్‌కుమార్



సీతంపేట,జనవరి 24 ప్రభాతవార్త

సీతంపేట ఐటిడిఎ పరిధిలో జరుగుతున్న పర్యాటక అభివృద్ధి పనులు సకాలంలో పూర్తిచేయాలని పార్వతీపురం మన్యంజిల్లా కలక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశించారు.బుధవారం సీతంపేట ఏజెన్సీ ప్రాంతంలో కలక్టర్ సుడిగాలి పర్యటన చేపట్టారు.పిఎంఆర్‌సి కేంద్రంలో జరుగుతున్న గిరిజన మ్యూజియం పనులను పరిశీలించారు.మ్యూజియంలో ప్రధానభాగమైన ఆభరణాల ప్రదర్శన,గిరిజన సంస్కృతిని తెలిపే కొన్ని భాగాలను తొలుత పూర్తిచేసి పర్యాటకుల సందర్శనకు వీలుగా అందుబాటులో ఉంచాలన్నారు. మ్యూజియంలో భాగంగా చేపడుతున్న రెస్టారెంట్,షాపింగ్ కాంప్లెక్స్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని టూరిజం,ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అక్కడి నుండి ఆడలి గ్రామంలోని వ్యూపాయింట్ నిర్మాణ పనులను పరిశీలించారు.పనులు ఇంకా వేగవంతం కావాలన్నారు.వ్యూపాయింట్ వద్ద చేపడుతున్న టాయిలెట్స్,రెస్టారెంట్ పనులను కూడ పరిశీలించారు.పనులో నాణ్యత లోపించకూడదని అన్నారు.ఆడలి గ్రామం నుండి వ్యూపాయింట్ వరకు ఉపాధిహామి నిధులతో రహదారి సౌకర్యం కల్పిస్తామని కలక్టర్ నిశాంత్‌కుమార్ గ్రామస్థులకు వివరించారు.గిరిగ్రామ్ కార్యక్రమం క్రింద ఒక గిరిజన గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామాన్ని అన్ని విధాలుగగా అభివృద్ధి చేసి పర్యాటకుల సందర్శనకు సిద్ధం చేస్తామన్నారు.ట్రెక్కింగ్ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలిస్తామన్నారు.దీనికి ముందు స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో సీతంపేట మన్యంలో జరుగుతున్న పర్యాటక ప్రాజెక్ట్‌ల పై పవరపాయింట్ ప్రజెంటెషన్ ద్వారా పీవో కల్పనకుమారి కలక్టర్‌కు వివరించారు.ఈ పర్యటనలో కలక్టర్‌తో పాటు ఐటిడిఎ పీవో కల్పనకుమారి,టూరిజన రీజనల్ డైరెక్టర్ పి శ్రీనివాసరావు,టూరిజం జాయింట్ మేనేజర్ హారేరాం,జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు,టిడబ్ల్యు ఇఇ సింహాచలం,డిఇ క్రిష్ణకుమార్,ఏఇ మోహన్‌గోపాల్ తదితర అధికారులు ఉన్నారు.

## చక్కగా చదువుకోవాలి: ఎంపిడివో గీతాంజలి

సీతంపేట,జనవరి 24 ప్రభాతవార్త



పదవతరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థినిలు చక్కగా చదువుకోవాలని ఎంపిడివో గీతాంజలి సూచించారు.జాతీయ బాలికల దినోత్సవం,మై స్కూల్,మై ఫ్రైడ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం హడ్డుబంగి గిరిజనసంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థినిలకు పలు సూచనలు చేసారు. విద్యార్థినిలు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఏవిధంగా చదువుకోవాలనే దానిపై సూచనలు చేసామన్నారు.పరీక్షలు విజయవంతంగా రాసి మంచి ఫలితాలు సాధించాలని ఎంపిడివో సూచించారు. ఎంపిడివోతో పాటు పాఠశాల హెచ్ఎం జి ఉమావాణి ఉన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ విజేత ఆర్ బెలగాం

కవిటి,జనవరి24ప్రభాతవార్త



జిల్లాస్థాయి క్రికెట్ విజేత ఆర్ బెలగాంగా కైవసం చేసుకుంది.ఈమేరకు గత 20రోజులుగా జరుగుతున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో ప్రథమ,ద్విదీయ పోటీల విజేతలుగా నిలిచిన ఆర్ బెలగాం,డి గొనపపుట్టుగలు కైవసం చేసుకోగా ఈ బహుమతులను మాజీ ఎంపిపి ప్రస్థుత సర్పంచ్ బెందాళం కిరణ్‌కుమారి చేతుల మీదుగా అందించే కార్యక్రమము చేపట్టారు.ఈ బహుమతులను బెందాళం కిరణ్‌కుమారి,అలానే ద్వితీయ బహుమతులను రెయ్యి కోదండ క్రిష్ణలు అందించారు.అలానే ట్రోఫీలను ఎంపిటిసి పూర్ణచంద్రుడు,కరగాన లోకనాథంలు అందించారు.ఈ కార్యక్రమములో అలానే ఇతర బహుమతులను కరగాన లక్ష్మినారాయణ,గొనప చిరంజీవి,కరగాన సూర్యప్రకాష్,కరగాన చంద్రయ్య,గొనప సుదాకర్‌లు అందించారు.ఈ కార్యక్రమములో పలువురు గ్రామపెద్దలు,దాతలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా సంతోషాలు జగనన్న ధ్యేయం : జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు



కవిటి,జనవరి24ప్రభాతవార్త

ప్రతి ఇంటా సంతోషాలు ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయం అంటూ జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజులు అన్నారు.ఈమేరకు బుధవారంనాడు మండలం కరాపాడు పంచాయితీ గ్రామాల్లో గడపగడపకు కార్యక్రమము నిర్వహించారు.ఈ సందర్భముగా జెడ్‌పి చైర్మన్ ప్రతి ఇంటింటా తిరుగుతూ అర్హులైన ప్రతి పేదవాడికి రాజకీయాల కతీతంగా సంక్షేమ పథకాలు అందించే ఘనత ముఖ్యమంత్రి జగనన్నదని ఘంటాపథం తెలియజేసారు.ప్రతి ఇంటా సంతోషాలు విరజిల్లాలంటూ అదే జగనన్న ధ్యేయం అంటూ తెలిపారు.ఈ కార్యక్రమములో ఎంపిపి కడియాల పద్మప్రకాష్,ఎఎంసి ఉపాధ్యక్షులు ఎలమంచి నీలయ్య,సర్పంచ్ మురపాల లచ్చయ్య,మండలకోఫ్షన్ పాండవ చంద్రశేఖర్‌లతోపాటు పలువురు ఎంపిటిసిలు,గ్రామపెద్దలు,మహిళాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన అంగన్వాడీలు

కోటబొమ్మాళి, జనవరి 24 ప్రభాతవార్త



సుమారు 43 రోజుల పాటు వివిధ రూపాల్లో నిరసనలు వ్యక్తం చేసి చివరకు మంగళవారం నుంచి తమ తమ విధుల్లో చేరడం జరిగిందని అంగన్వాడీలు, సహాయకుల సంఘం జిల్లా కార్యదర్శి దుంపల సుదర్శనం తెలిపారు. బుధవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద విజయోత్సవ సభను నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సమ్మె కాలం నాటి వేతనాలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని వేతనాల పెంపుదల విషయమై రెండు మూడు రోజుల్లో ప్రభుత్వం నుంచి జీఓ జారీ అవు తుందని ఆమె అన్నారు. అంగన్వాడీలు సుదర్శనంకు పూలదండలతో అభినందించారు. అలాగే విశ్రాంత ఉపాధ్యాయులు జి.వి.రమణకు యుటిఎఫ్ నాయకులు సామ సంజీవరావుకు, సీఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావులకు దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీలు, సహాయకులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
సోంపేట మెయిన్ బ్రాంచ్
మెయిన్ రోడ్డు, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, ఆంప్ర-532284
సవరణ
తేది. 22.12.2023 న స్వాధీనత ప్రకటన వార్త శ్రీకాకుళం జిల్లా దినపత్రికలో ప్రచురించబడిన ఋణగ్రహీత పేరు : మెస్సర్స్ శ్రీ జై సంతోషి క్యాష్యూ ఇండస్ట్రీ, అకౌంట్ నెం.31476358533 అని తప్పుగా ప్రచురించబడినది. దీనికి బదులుగా అకౌంట్ నెం.34794506939 గా చదువుకోగలరు. మిగిలిన వివరములలో ఎటువంటి మార్పులేదు.
తేది : 24.01.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : సోంపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## ఖోఖో పోటీల విజేత మర్రిపాడు జట్టు

సంతబొమ్మాళి, జనవరి 24 ప్రభాతవార్త



ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గస్థాయి ఖోఖో పోటీలలో సంతబొమ్మాళి మండలం మర్రిపాడు గ్రామ పంచాయతీ ఖోఖో జట్టు ప్రతమస్థానంలో నిలిచింది. బుధవారం టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలలో ఖోఖో విభాగంలో సంతబొమ్మాళి మండలం మర్రిపాడు గ్రామ పంచాయతీకి చెందిన ఖోఖో టీం నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో నందిగాం జట్టు, తృతీయస్థానంలో టెక్కలి జట్టు నిలిచాయి. నియోజకవర్గస్థాయిలో గెలుపొందిన ఈ జట్టులు జిల్లాస్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ప్రథమస్థానంలో నిలిచిన మర్రిపాడు ఖోఖో టీంకు మర్రిపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ అట్టాడ కల్పన, సంతబొమ్మాళి మండల మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి చింత శ్రీనివాసరావు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME
★ I, undersigned majji Ramana (Old Name) S/O Venkata appadu (Father's Name) born on 01/01/1966 door no 45,koyyam, echcharla, srikakulam, 532408 have changed my name to majji Ramana rao (New Name) shall hence forth i am being called as majji Ramana rao for all purposes
(Ro.No. 46334)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# ఆస్ట్రేలియా ఓపెన్‌లో చైనా స్టార్ రికార్డుల జోరు!

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో చైనా యువతి కిన్వెన్‌జెంగ్ చెలరేగింది. టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో 12వ సీడ్‌గా ఉన్న 21 ఏండ్ల జెంగ్ మెల్‌బోర్న్‌లోని రాడ్ లీవర్ ఎరీనా వేదికగా బుధవారం ముగిసిన మహిళల సింగిల్స్ రెండో క్వార్టర్స్‌లో నెగ్గి సెమీఫైనల్స్‌కు అర్హత



పొందింది. క్వార్టర్స్‌లో చైనాయువతి 6-7, 6-3,6-1 తేడాతో ఆన్‌సీడెడ్ రష్యా క్రీడాకారిణి అన్నా కలిన్స్కయాను ఓడించింది. ఈ విజయంతో జెంగ్ తొలిసారి గ్రాండ్ స్లామ్ సెమీస్‌కు అర్హత సాధించింది. గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో ఆమె అత్యుత్తమ ప్రదర్శన యుఎస్ ఓపెన్‌లో క్వార్టర్స్‌కు చేరడమే. క్వార్టర్స్‌లో నెగ్గడంతోజెంగ్ పలు రికార్డులు బ్రేక్‌చేసింది. గ్రాండ్ స్లామ్ చరిత్రలో సెమీస్‌చేరిన నాలుగో చైనాటెన్నిస్‌క్రీడాకారిణిగా నిలిచింది. అంతకు ముందు జెంగ్‌జీ, లినా, పెంగ్‌షుయ్‌లు మాత్రమే ఈరికార్డుసాధించారు. అత్యంత పిన్నవయస్కురాలిగా మరో రికార్డుసాధించింది. కిన్వెన్ సెమీస్‌చేరడంతో ఆసియానుంచి పురుషులు,మహిళల గ్రాండ్‌స్లామ్ టోర్నీలో 22 ఏళ్లకంటేముందే సెటమీస్‌చేరిన నాలుగోటెన్నిస్ ప్లేయర్‌గా నిలిచింది. అంతకుముందు కజుకో సవమత్సు(జపాన్), దక్షిణకొరియాకు చెందిన చుంగ్ హీయోన్, జపాన్‌కు చెందిన నవోమి ఒసాకాల తర్వాత కిన్వెన్ నిలిచింది. క్వార్టర్స్‌లో గెలిచిన జంగ్ సెమీస్‌లో ఉక్రెయిన్ ప్లేయర్ దయానా యెస్త్రెమ్‌స్కతో తలపడుతుంది. మరో సెమీస్‌లో నాలుగో సీడ్ కోకోగాఫ్ రెండోసీడ్ డిఫెండింగ్ ఛాంపియన్ అరీనా సబలెంకతో ఢీకొడుతుంది.

# ఇంగ్లండ్‌తో తొలిటెస్ట్‌కు టీమిండియా రెడీ!

## నేడు ఉప్పల్‌లో భారత్ వర్సెస్ ఇంగ్లండ్

ఆట



**హైదరాబాద్:** సఫారీ గడ్డపై దక్షిణాఫ్రికా సిరీస్ సమంచేసి ఆఫ్ఘన్‌ను 3-0తో చిత్తుచేసిన రోహిత్‌సేన మరో పోరుకు రెడీ అయింది. ఇంగ్లండ్‌తో స్వదేశంలో ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా నేటినుంచి తొలిటెస్టుప్రారంభం అవుతుంది. అయితే భారత్‌లో భారత్‌ను ఓడించాలంటే ఏజట్టు కయినాకష్టమే. పుష్కరాలనుంచి టీమిం డియాకు తిరుగు లేదు. చివరిగా మన జట్టు ఓడింది ఇంగ్లండ్‌చేతిలోనే. ఇంగ్లండ్ బాజ్‌బాల్ విధానం భారత్‌లోని స్పిన్ పిచ్‌లపై ఎలా పనిచేస్తుందని క్రికెట్ ప్రపంచమంతా ఉత్కంఠగా ఎదురు చూస్తోంది. ఇంగ్లండ్ ఈసారి వ్యూహాత్మ కంగా బరిలోకి దిగుతోంది. తొలిటెస్టు ప్రారంభంకు ఒకరోజు ముందే తుదిజట్టు ప్రకటించింది. ఒకే ఒక్క పేసర్‌తోముగ్గురు స్పిన్నర్లతో ఆడుతుంది. 1962 తర్వాత ఒకపేసర్‌తో బరిలతోకి దిగడం ఇదేప్రథమం. వ్యక్తిగత కారణాలపై కోహ్లీ తొలి రెండు టెస్టులకు దూరం కావడంతోభారత జట్టు కూర్పుగురించే అందరి ఆలోచన. గతంలోలాగా కెప్టెన్ రోహిత్‌శర్మ, యశస్వి జైస్వాల్‌లు ఓపెనర్లుగా వస్తున్నారు. గిల్ మూడోస్థానంలో వస్తాడు. కోహ్లీప్లేస్‌లో శ్రేయస్ అయ్యర్ బరిలోకి దిగొచ్చు. స్పిన్‌లో సమర్థవంతంగా బ్యాటింగ్‌చేస్తాడు. దీనితోశ్రేయస్ నాలుగో స్థానం సుమారు ఖరారయినట్లే. కెఎల్‌రాహుల్ ఐదోప్లేస్, కీపర్‌గా కెస్‌భరత్ తుదిజట్టులో ఉండొచ్చని అంచనా. ధ్రువ్‌జురేల్‌కూడా కీపర్‌గా అందుబాటులోఉంటాడు. ఆరోస్థానంలో భరత్, ఏడెనిమిదిస్థానాల్లో రవీంద్రజడేజా, రవిచంద్రన్ అశ్విన్ బరిలోకి వస్తారు. మూడో స్పిన్నర్‌గా జట్టులో చోటుకోసం అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్‌లమధ్య పోటీ ఉంది. ఇద్దరు పేసర్లుగా బుమ్రా, సిరాజ్‌లు బరిలోకి వస్తున్నారు. తుదిజట్టుగా రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్,కెఎల్‌రాహుల్, కెస్‌భరత్, రవీంద్రజడేజా, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్‌లుంటారు. ఇంగ్లండ్ తుదిజట్టులో జాక్‌నరకాలే, బెన్‌డకెట్, ఒల్లీపోప్, జోరూట్, జానీ బెయిర్‌స్టో, బెన్‌స్టోక్స్, బెన్‌ఫోక్స్, రెహ్మాన్ అహ్మద్,మార్క్‌వుడ్, టామ్ హార్ట్లీ, జాక్‌లీచ్‌లుంటారు.



# ఒకే ఒక్క పేసర్‌తో ఇంగ్లండ్ జట్టు తొలిటెస్ట్‌కు రెడీ

**హైదరాబాద్:** ఒకే ఒక్క పేసర్‌తో ఇంగ్లండ్‌జట్టు భారత్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో తొలిటెస్టుమ్యాచ్‌కు సిద్ధం అవుతోంది. ఉప్పల్ స్టేడియంలోజరిగే తొలిటెస్టుకు పిచ్‌స్పిన్‌కు అనుకూలించే ఛాన్స్ ఉందని ముగ్గురు స్పిన్నర్లకు ఫైనల్ ఎలెవన్‌లో చోటుఇచ్చింది. ఇంగ్లండ్ వెటరన్ పేసర్‌జేమ్స్ ఆండర్సన్ తోపాటు రాబిన్సన్‌కూడా బెంచ్‌కే పరిమితం కానున్నారు. బెన్‌స్టోక్స్ సేన తరపున ఒక్కడే స్పెషలిస్టుపేసర్‌ను ఎంచుకోడం అందుకు మార్క్‌వుడ్‌ను ఎంపికచేయడం గమనార్హం. స్పిన్‌కు అనుకూలం అంచనాలతో బెన్‌స్టోక్స్, రిహాన్ అహ్మద్, టామ్ హార్ట్లీ, జాక్‌లీచ్‌ను తుదిజట్టులో ఉంచాడు. జాక్‌లీచ్‌కు భారత్‌పిచ్‌లపై ఆడిన అనుభవం ఉంది. అహ్మద్ రెండేళ్లక్రితమే టెస్టుల్లో ఎంట్రీ ఇచ్చాడు. 24 ఏళ్ల టామ్ హార్ట్లీ నేటి టెస్టుతోనే అరంగేట్రంచేస్తున్నాడు. జట్టులో జోరూట్‌కూడా పార్ట్‌టైమ్ స్పినర్‌గా వచ్చేఛాన్స్ ఉంది. ఇక స్పెషలిస్టు బానయటర్లుక్రాలే, డకెట్, పోప్, రూట్, బెయిర్‌స్టోలు ఉన్నారు. ఆల్‌రౌండర్‌గా బెన్‌స్టోక్స్, వికెట్‌కీపర్‌బ్యాటర్ బెన్‌ఫోక్స్, ముగ్గురు స్పిన్నర్లు ఒకనకపేసర్‌తో ఉప్పల్‌లో బజ్‌బాల్‌మోగించనుంది. తొలిటెస్టుకోసం మ్యాచ్‌ముందు రోజుమాత్రమే ఇసిబి జట్టుప్రకటించింది. జాక్‌నరకాలే, బెన్‌డకెట్, ఓలీపోప్, జోరూట్, జానీ బెయిర్‌స్టో,బెన్‌స్టోక్స్, బెన్‌ఫోక్స్, రిహాన్ అహ్మద్, టామ్ హార్ట్లీ, మార్క్‌వుడ్, జాక్‌లీచ్‌లుంటారు.

# పిసిబి తాత్కాలిక ఛైర్మన్‌గా షాఖవార్



**కరాచి:** పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు తాత్కాలిక ఛైర్మన్‌గా సుప్రీం కోర్టు న్యాయవాది షాఖవార్ నియమితులయానయరు. షాఖవార్ పీసీబీ ఎన్నికల కమిషనర్‌గా కూడా పనిచేస్తున్నారు. ఈనెల 20వతేదీ పీసీబీ ఛైర్మన్ పదవికి జకా ఆష్రఫ్ రాజీనామాచేసారు. పదవి చేపట్టి ఏడాది కాకముందే పీసీబీ మేనేజ్‌మెంట్‌కమిటీనుంచి ఆష్రఫ్ వైదొలిగారు. ఆతడి స్థానాన్ని షాఖవార్ భర్తీచేయనున్నారు. పాక్ తాత్కాలిక ప్రధానమంత్రి అన్వరుల్ హక్ కాకర్ ఆదేశాలు జారీచేసారు. వచ్చేనెలలో జరగనున్న పీసీబీ ఎన్నికలవరకూ షాఖవార్ ఈ పదవిలో కొనసాగనున్నారు. పీసీబీ కొత్త అధ్యక్షుడి రేసులో పంజాబ్‌ప్రావిన్స్ తాత్కాలిక ముఖ్యమంత్రి మొహ్సి న్ నఖ్వీముందంజలో ఉన్నారు. ఇక పాకిస్థాన్‌క్రికెట్ జట్టు విషయానికి వస్తే గత కొన్నిరోజులుగా దారుణప్రదర్శన కనబరుస్తోంది. వన్డే వరల్‌నడకప్ 2023నుంచి పాకిస్థాన్ చెప్పుకోదగ్గప్రదర్శన చేయలేదు. ప్రపంచ కప్ తర్వాత ఆస్ట్రేలియా, విండీస్ పర్యటనల్లోను ఘోర ఓటమిలను చవిచూసింది.



# టెన్నిస్ స్టార్ బోపన్నకు అరుదైన రికార్డు

**మెల్‌బోర్న్:** భారత టెన్నిస్‌స్టార్ రోహన్ బోపన్న రికార్డు సాధించాడు. పురుషుల డబుల్స్ టెన్నిస్ చరిత్రలో ప్రపంచ నంబర్‌వన్‌గా నిలిచిన అతిపెద్ద వయస్కుడిగా రికార్డు పొందాడు. 43 ఏళ్ల బోపన్న ఆస్ట్రేలియా ఓపెన్‌లో సెమీఫైనల్స్‌కు అర్హత సాధించి ఈ ఘనత అందుకున్నాడు. అయితే ఆస్ట్రేలియా ఓపెన్‌ముగిసిన అనంతరం తాజా ర్యాంక్‌లను అధికారికంగా ప్రకటిస్తారు. ఆసీస్ ఓపెన్‌లో మెన్స్ డబుల్స్‌లో మాథ్యూ ఎబ్డెన్‌తోకలిసి రోహన్ బోపన్న బరిలోకిదిగాడు. తన కెరీర్‌లో ఉత్తమ ర్యాంక్ అయిన మూడో స్థానంతో ఈగ్రాండ్‌స్లామ్‌లోకి వచ్చాడు. తన భాగస్వామితో వరుస విజయాలతో దూసుకుపోతున్నాడు. క్వార్టర్‌ఫైనల్‌లోనూ ఈ జోడీ అదరగొట్టింది. అర్జెంటీనా జంట మాక్సిమో గొంజాలెజ్, ఆంద్రూ మోల్టెనిపై బోపన్నజోడి 6-4, 7-6 వరుస సెట్లతో ఆధిపత్యం చెలాయించారు. 46 నిమిషాలపాటు సాగిన ఈపోరులో ప్రత్యర్థికి బోపన్నజోడీ ఛాన్స్ ఇవ్వకుండా సెమీఫైనల్స్‌కు వెళ్లారు. ఈ క్రమంలో బోపన్న ప్రపంచ నంబర్‌వన్ ర్యాంకును అందుకున్నాడు. అయితే డబుల్స్‌లో వరల్డ్‌నంబర్‌వన్ ర్యాంక్‌ను సాధించిననాలుగో భారతక్రీడాకారుడిగా రోహన్ బోపన్న రికార్డుసాధించాడు. అంతకుముందు భారత్‌తరపున లియాండర్‌పేస్ మహేశ్‌భూపతి, సానియా మీర్జాలు ఈ ఘనత సాధించారు. సెమీస్‌కు చేరడంతో మాథ్యూ ఎబ్డెన్‌కూడా తన ర్యాంకు మెరుగుపరుచుకున్నాడు. రెండో ర్యాంక్‌కు చేరాడు.

# బంగ్లాబౌలర్ మరుఫ్‌మ్రిదాకు ఐసిసి ఝలక్



**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాలో జరుగుతున్న అండర్19 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ బౌలర్ మరుఫ్ మ్రిదాపై ఐసిసి క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. జనవరి 20న మాంగాంగ్ ఓవల్‌లో ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో మరుఫ్ ఐసిసి నిబంధనలోని 2.5 అధికరణాన్ని ఉల్లంఘించాడు. ఈప్రకారం బ్యాటర్‌ను ఔట్‌చేసినపుడు వారిని అవమానించేలా ప్రవర్తించినా దూకుడుగా స్పందించినా అసభ్యకరమైన భాష వాడినా చర్యలు తీసుకుంటారు. భారత ఇన్నింగ్స్‌లోని 44వ ఓవర్‌లో వికెట్‌కీపర్ అరవెల్లి అవినాశ్‌ను ఔట్‌చేసిన తర్వాత మరుఫ్‌మ్రిదా వాడిన అసభ్య పదజాలంపై అంపైర్లు ఐసిసికి ఫిర్యాదుచేయగా ఆతడు తప్పును అంగీకరించడంతో విచారణలేకుండానే చర్యలు తీసుకుంది. గడచిన 24 నెలల్లో ఇది మొదటి ఉల్లంఘన కావడంతో ఒక డీమెరిట్‌పాయింట్‌ను ఆతనికి జోడించినట్లు ఐసిసి ప్రకటించింది. ఈమ్యాచ్‌లో మరుఫ్ మ్రిదా ఐదు వికెట్లు తీసినా ఇండియా ఏడు వికెట్లనష్టానికి 251 పరుగులుచేసింది. ఛేదనలో బంగ్లా టీమ్ 167 పరుగులకే కుప్పకూలింది.

# వాణిజ్యం

# డిహెచ్‌ఎఫ్‌ఎల్ బ్యాంకు లోన్ స్కామ్..

**న్యూఢిల్లీ, జనవరి 24:** దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (డిహెచ్‌ఎఫ్‌ఎల్), దాని మాజీ ప్రమోటర్లు కపిల్ వాధ్వాన్, దీరజ్ వాధ్వాన్‌పై సిబిఐ కేసు నమోదు చేసిన విషయం విదితమే. యూనియన్ బ్యాంకు నేతృత్వంలోని కన్సార్టియాన్ని రూ.34,615 కోట్ల మేర డిహెచ్‌ఎఫ్‌ఎల్ మోసగించిందన్న అభియోగాలపై సిబిఐ గతంలో కేసు నమోదు చేసింది. ఈ కేసుకు సంబంధించి కపిల్, ధీరజ్‌లకు ఢిల్లీ హైకోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను సుప్రీంకోర్టు బుధవారం రద్దు చేసింది. జస్టిస్ బేల ఎం త్రివేదితో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. నిందితులకు బెయిల్ మంజూరు చేయడంలో హైకోర్టు, ట్రయల్ కోర్టు ఇంకాస్త మెరుగ్గా స్పందించాల్సిందని సుప్రీంకోర్టు తెలిపింది. డిహెచ్ ఎఫ్ఎల్ లోన్ స్కామ్‌కు సంబంధించి సమగ్ర దర్యాప్తు జరిపిన సిబిఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. సిఆర్‌పిసి ప్రకారం 90 రోజుల దర్యాప్తు గడువు లోపు క్రిమినల్ కేసులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయడంలో విఫలమైతే నిందితులకు బెయిల్ మంజూరు చేసే

## నిందితులకు బెయిల్ రద్దు చేసిన సుప్రీం

అవకాశం ఉంది. అయితే ఈ కేసులో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన 88వ రోజు సిబిఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేయగా, ట్రయల్ కోర్టు నిందితులకు కోర్టు డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేసింది. దాన్ని సవాలు చేస్తూ అధికారులు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఈ తీర్పు వెలువడినట్లు తెలిసింది.



అసలేం జరిగిందంటే, డిహెచ్‌ఎఫ్‌ఎల్ మోసాలు 2019 జనవరి నుంచి వెలుగులోకి రావడం మొదలైంది. ఈ సంస్థ నిధులు మళ్లిస్తోందంటూ ప్రసార మాధ్యమాల్లో వార్తలు వచ్చాయి. డిహెచ్‌ఎఫ్‌ఎల్‌పై 'ప్రత్యేక ఆడిట్' నిర్వహించాలంటూ కెపిఎమ్‌జి సంస్థను 2019 ఫిబ్రవరి 1న బ్యాంకులు నియమించాయి. 2015 ఏప్రిల్ 1-2018 డిసెంబరు మధ్యకాలానికి, ఆ సంస్థ ఖాతా పుస్తకాలపై సమీక్ష నిర్వహించాలని కెపిఎమ్‌జిని అప్పట్లో కోరారు. కపిల్, ధీరజ్ వాధ్వాన్‌లు దేశం విడిచిపెట్టకుండా ఉండేందుకు 2019 అక్టోబరు 18న ' లుక్‌అవుట్ సర్క్యులర్' లను బ్యాంకులు జారీచేశాయి. కెపిఎమ్‌జి నిర్వహించిన ఆడిట్‌లో రుణాలు, అడ్వాన్సులు పొందిన తర్వాత డిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెందిన సంస్థలు, వ్యక్తులు, డైరెక్టర్ల ఖాతాలకు నిధుల మళ్లింపు జరిగిందని తేలినట్లు యూనియన్ బ్యాంకు పేర్కొంది.

# ఉద్యోగుల పై మితిమీరిన నిఘా..

## అమెజాన్‌కు భారీ జరిమానా

**పారిస్, జనవరి 24:** ఇ-కామర్స్ సంస్థ అమెజాన్‌కి ఫ్రాన్స్ డేటా ప్రొటెక్షన్ ఏజెన్సీ సిఎన్ఐఎల్ భారీ జరిమానా విధించింది. ఉద్యోగుల పనితీరుపై మితిమీరిన నిఘా ఉంచినందున 32మిలియన్ యూరోలు అంటే దాదాపు రూ.280కోట్లు చెల్లించాలని ఆదేశించింది. యూరోపియన్ యూనియన్ జనరల్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్ (జిడిపిఆర్) ప్రకారం ఉద్యోగుల వ్యక్తిగత డేటా సేకరణ, వినియోగంపై వారి అనుమతి తప్పనిసరి. నిబంధనలకు విరుద్ధంగా అమెజాన్ డేటాను సేకరించినట్లు సిఎన్ఐఎల్ ఆరోపించింది. దీనిపై ఉద్యోగుల నుంచి అందిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపి జరిమానా విధించినట్లు తెలిపింది. వినియోగదారులు ఆర్డర్ చేసే ఉత్పత్తుల వివరాలను నమోదు చేసే స్కానింగ్ యంత్రాల ద్వారా నిఘా ఉంచినట్లు తెలిపింది. పది నిమిషాల కంటే ఎక్కువ సమయం అవి పనిచేయకుంటే యాజమాన్యానికి అలర్ట్ మెసేజ్ పంపుతాయని, వాటి ఆధారంగా ఉద్యోగి పనితీరుని విశ్లేషిస్తున్నట్లు వెల్లడించింది. దాంతోపాటు పని ప్రదేశంలో ఉద్యోగులు ఎంతసేపు ఉంటున్నారనే సమాచారం సేకరిస్తున్నట్లు తెలిపింది. ఈ తరహా నిఘా వల్ల సిబ్బంది తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని వెల్లడించింది. కాగా దీనిపై అమెజాన్ తనచర్యలను సమర్థించుకుంది. వినియోగదారులకు మెరుగైన సర్వీసులను అందించేందుకు, డెలివరీలో నిఘా వ్యవస్థ తప్పనిసరిగా ఉండాలని సంస్థ అధికార ప్రతినిధి తెలిపారు. ఉద్యోగులపై నిఘా కోసం ఈ డేటా ఉపయోగిస్తున్నారనే ఆరోపణలను తోసిపుచ్చారు.

## టెక్ మహీంద్రా లాభం 510.4 కోట్లు

**ముంబయి, జనవరి 24:** కార్పొరేట్ ఐటి సేవల సంస్థ టెక్ మహీంద్రా నికరలాభాల్లో క్షీణత నమోదయింది. నికరలాభం 510.4 కోట్లుగా ఉంది. డిసెంబరు త్రైమాసికంలో కంపెనీ పనితీరు ఎంతమాత్రం ఆశాజనకంగా లేదు. మహీంద్రాగ్రూప్ కంపెనీ అయిన టెక్ మహీంద్రా నికరలాభం 1296.6 కోట్లుగా గత ఏడాది ఉంది. అలాగే గత త్రైమాసికంలో 493.9 కోట్లుగా నమోదయింది. మొత్తం కార్యకలాపాలనుంచి రాబడులు 4.6శాతం క్షీణించి 13,101 కోట్లుగా ఉంది. గత ఏడాది ఇదే కాలంలో 13,734 కోట్లుగా ఉన్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. నిర్వహణ లాభంలో కూడా భారీ క్షీణత ఉంది. మార్జిన్ గత ఏడాది 12శాతం నుంచి 5.4శాతానికి దిగజారింది. కంపెనీ షేర్లు 3.09శాతం పెరిగి 1407.05 చొప్పున బిఎస్ఇలో ట్రేడ్ అయ్యాయి.

## జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ వాటాల కొనుగోలుకు కాంపిటీషన్ కమిషన్ ఓకే!

**ముంబై, జనవరి 24:** చాలా కాలంగా జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఆటోమోటివ్ రంగంలోకి ప్రవేశించాలని చూస్తున్నట్లు కొన్ని కథనాలు వస్తున్నాయి. అయితే తాజాగా ఇందుకు సంబంధించిన చట్టపరమైన అనుమతులు లభించాయి. జెఎస్‌డబ్ల్యూ వెంచర్స్ సింగపూర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎంజీ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వాటాల కొనుగోలుకు కాంపిటీషన్ కమిషన్‌ఆఫ్ ఇండియా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ సుమారు 38 శాతం వాటా మూలధనాన్ని కొనుగోలు చేసేందుకు ఆమోదం లభించింది. జెఎస్‌డబ్ల్యూ వెంచర్స్ అనేది జెఎస్‌డబ్ల్యూ ఇంటర్నేషనల్ ట్రేడ్‌కార్ప్ ప్రైవేట్ లిమిటెడ్ పూర్తి-యాజమాన్య అనుబంధ సంస్థ. భారతదేశంలో విలీనం చేయబడిన ఎంజి మోటార్ ఇండియా ప్రాథమికంగా 'ఎంజి' బ్రాండ్ కింద ప్యాసింజర్ కార్లు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, విక్రయాల్లో నిమగ్నమై ఉంది. గత యేడాది నవంబర్‌లో చైనాకు చెందిన సయిక్ మోటార్, జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఒక వ్యూహాత్మక జాయింట్ వెంచర్ ను ప్రకటించాయి. జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఎంటి మోటార్ ఇండియాలో 35శాతం వాటాను దక్కించుకుంది. ఇండియాలో ఎంజి మోటార్ వృద్ధి, పరివర్తనపై దృష్టిసారించడం, ఆటోమొబైల్స్‌లో వనరులను, కొత్త సాంకేతికతను ఒకచోట చేర్చడం అనే లక్ష్యంతో జాయింట్ వెంచర్ సంతకం చేయబడింది. స్థానికంగా సోర్సింగ్, ఛార్జింగ్ మౌలిక సదుపాయాల మెరుగుదల, ఉత్పత్తి సామర్థ్యం విస్తరణ, గ్రీన్ మొబిలిటీకి ప్రాధాన్యతనిస్తూ విస్తృత శ్రేణి వాహనాలను ప్రవేశపెట్టడంపై దృష్టిసారించాలని నిర్ణయించారు.



## బీమా రంగంలో మరిన్ని విలీనాలు, కొనుగోళ్లు

**న్యూఢిల్లీ, జనవరి 24:** బీమా రంగం నుంచి రానున్న కాలంలో మరికొన్ని కంపెనీలు స్టాక్ ఎక్ఛేంజీలలో లిస్ట్ కావొచ్చని, విలీనాలు, కొనుగోళ్ల లావాదేవీలు చోటు చేసుకుంటాయని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ అంచనా వేసింది. 2022-23లో బీమా రంగంలో రూ.1,930 కోట్ల లావాదేవీలు నమోదైనట్లు తెలిపింది. ఈ మేరకు ఒక నివేదికను విడుదల చేసింది. భారత్ మెరుగైన వృద్ధి అవకాశాలు బీమా



చెందింది. ఇదే తరహాలో మరిన్ని విలీనాలు, కొనుగోళ్లు, ఐపిఒలు వస్తాయని అంచనా వేస్తున్నట్లు, దీంతో భారత బీమా రంగం కేపిటల్ అడెక్వెసీ, ఆర్థిక సౌలభ్యత మెరుగుపడుతుందని తెలిపింది. విదేశీ బీమా సంస్థలు భారత భీమా మార్కెట్లో తమ పెట్టుబడులను కొనసాగిస్తాయని, ఇప్పటికే భారత కంపెనీలతో ఉన్న జాయింట్ వెంచర్లలో వాటా పెంచుకునేందుకు ఆసక్తి చూపిస్తాయని అంచనా వేసింది.

కంపెనీల నిధుల సమీకరణకు మద్దతునిస్తోందని, దీంతో బలహీన అండర్ రైటింగ్ లాభదాయకతను అవి అధిమించగలుతున్నాయని తెలిపింది. 2022-23లో బీమా రంగం చెల్లించిన మూలధనం రూ.75,300 కోట్లకు పెరిగిందని, 2021-22 నాటికి ఇది రూ.73,400 కోట్లుగా ఉన్నట్లు పేర్కొంది. 2.6 శాతం వృద్ధి


## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. సూచీల్లో అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లలో అమ్మకాల ఒత్తిడితో మంగళవారం భారీగా నష్టపోయిన సూచీలు, ఆయా షేర్లలో కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో తిరిగి బుధవారం కోలుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 689.76 పాయింట్లు పెరిగి 71,060.31 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 215.15 పాయింట్లు పెరిగి 21,453.95 పాయింట్ల పెరిగింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.12గా ఉంది. టాటా స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా వంటి షేర్లు లాభపడ్డాయి. ఐసిఐసిఐ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. యూరప్ మార్కెట్లు కూడా లాభాల్లోనే ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.88 డాలర్ల వద్ద, బంగారం ధర 2033 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. సోనీతో డీల్ రద్దవ్వడంతో మంగళవారం నష్టాపోయిన జీ ఎంటర్‌టైన్ మెంట్ షేర్లు ఇవాళ కాస్త కోలుకున్నాయి. ఎన్ఎస్ఇలో జీ షేర్లు 6.28 శాతం పెరిగి 165.75 వద్ద ముగిసాయి.



## అంచనాలను అధిగమించిన బజాజ్ ఆటో

**ముంబై, జనవరి 24:** బజాజ్ ఆటో నికరలాభాలు 37శాతం పెరిగాయి. మార్కెట్ అంచనాలను సైతం అధిగమించాయి. దేశీయ మార్కెట్‌లో జరిగిన టూ వీలర్ అమ్మకాలు ఎగుమతులు తగ్గినా కొంత మద్దతునిచ్చాయి. కంపెనీ నికరలాభం 37శాతం పెరిగి 2042 కోట్లుగా ఉంది. మార్కెట్ సర్వే ప్రకారంచూస్తే 1932 కోట్లు వస్తుందన్న అంచనాలను అధిగమించింది. రాబడులు 30శాతం పెరిగి 12,113.5 కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంలో 11,777 కోట్లుగా ఉంది. నిర్వహణ లాభం కూడా 37 శాతం పెరిగి 2430 కోట్లకుచేరింది. గతంలో ఈ లాభం 2285కోట్లుగా మాత్రమే ఉంది. నిర్వహణ మార్జిన్ కూడా 19.07శాతం నుంచి 20.05శాతానికి పెరిగింది. దేశీయ మార్కెట్లలో టూవీలర్ సేల్స్ భారీగా పెరిగాయి. బజాజ్ ఆటో టూవీలర్ అమ్మకాలు 22శాతం పెరిగి 10.4 లక్షల యూనిట్లు ఈ త్రైమాసికంలో అమ్మకాలు జరిగాయి. దేశీయంగా అమ్మకాలు 44 శాతం పెరిగితే ఎగుమతులు 3శాతం దిగజారాయి. త్రీవీలర్ బిజినెస్‌లో కూడా దేశీయ డిమాండ్ భారీగానే ఉంది. మొత్తం త్రీవీలర్ అమ్మకాలు 22శాతం పెరిగి 1.61 లక్షల యూనిట్లకు చేరాయి. ఈ త్రైమాసికంలోనే 38శాతం పెరిగాయి. ఎగుమతులు మాత్రం 12శాతం క్షీణించాయి. ఇపుడు విద్యుత్ త్రీవీలర్లకు డిమాండ్ పెరగడంతో ఆ రంగంవైపు బజాజ్ ఆటో ఫోకస్ పెంచింది. త్రైమాసిక ఫలితాలు ఆశించినస్థాయిలో ఉండటంతో బజాజ్ ఆటో 1.55శాతం షేర్లు పెరిగి 7205.75 చొప్పున ట్రేడ్ అయ్యాయి. బెంచ్‌మార్క్ నిఫ్టీ ఒకటిశాతం పెరిగితే బజాజ్ 1.55 శాతం పెరిగింది.



## వేడుక్కుతున్న డిస్నీ-రిలయన్స్ డీల్..

**ముంబై, జనవరి 24:** జీ ఎంటర్‌టైన్‌మెంట్ సోనీ గ్రూపుల భారతీయ వ్యాపార విలీన ఒప్పందం రద్దు అయిన తర్వాత ఇప్పుడు డిస్నీ స్టార్ రిలయన్స్ ఇండస్ట్రీస్ డీల్‌పై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇది డిస్నీ విలువపై ప్రభావం చూపుతుందని భయపడుతున్నట్లు తెలుస్తోంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ కోసం జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా 1.5 బిలియన్ డాలర్ల సబ్-లైసెన్సింగ్ ఒప్పందంపై వివాదం రిలయన్స్ డిస్నీ స్టార్‌ను డౌన్ గ్రేడ్ చేయడంపై ఆందోళన రేకెత్తించింది. డిస్నీ స్టార్‌తో జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఐసిసి ఒప్పందం సందిగ్ధంలో ఉంది. డిస్నీ స్టార్ 2024 నుంచి 2027 వరకు భారతదేశం కోసం ఐసిసి టివి, డిజిటల్ హక్కులను 3 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసిన విషయం విదితమే. సబ్-లైసెన్స్‌కు బదులుగా డిస్నీకి అవసరమైన బ్యాంకు గ్యారెంటీని జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వలేదని ఇటీవల నివేదించబడింది. సోనీ-జెడ్ విలీన వివాదాన్ని ఐసిసి టివి డీల్‌కు సంబంధించిన డిస్నీ స్టార్ వాల్యుయేషన్‌పై ప్రత్యక్ష ప్రభావం చూపే దృష్ట్యా రిలయన్స్ ఇండస్ట్రీస్ నిశితంగా పరిశీలిస్తోందని సోర్సెస్ తెలిపింది. డిస్నీ స్టార్ కోసం రిలయన్స్ రెండు వాల్యుయేషన్ అవుట్‌లుక్‌లను సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. దీనిపై రెండు కంపెనీలు కామెంట్ చేసేందుకునిరాకరించాయి. ఇటీవల రిలయన్స్-డిస్నీ భారతీయ వ్యాపార విలీనానికి గ్లోబల్ ఎంటర్‌లైన్‌మెంట్ కంపెనీ వాల్ట్ డిస్నీతో నాన్-బైండింగ్ ఒప్పందంపై సంతకం చేసింది. ఈ ఒప్పందంలో 51శాతం నగదు చెల్లింపు రూపంలో మిగిలిన 49శాతం వాటా బదిలీ ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.